ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**బుధవారం, మార్చి 05, 2008**
**నాలుగవ సమావేశము, సంపుటము 3 నంబరు 6**
**సర్వజిత్ నామ సంవత్సర మాఘ బ. 13.**

**WEDNESDAY, THE 05th MARCH, 2008**

**FOURTH SESSION, VOLUME 3, NO.6**

**15 PHALGUN, 1929 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

# అధికార నివేదిక

## బుధ వారం, మార్చి 05, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః
విషయం: i) ప్రచారం నిమిత్తం ఎక్కువ ఖర్చు పెట్టడం గురించి.
ii) "బడ్జెట్ ఇన్ బ్రీఫ్" పంపకం గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. కమిటీ నివేదిక సమర్పణ ః
విషయం: మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ సమితి నివేదిక.

4. సభా కార్యక్రమము ః
విషయం: బడ్జెటు పుస్తకముల పంపిణీ గురించి.

5. ప్రకటన ః
విషయం: భారత క్రికెటు టీమును అభినందించడం గురించి.

6. వివరణ ః
విషయం: పామోలిన్ నూనె, కందిపప్పు పంపిణీ గురించి.

7. అర్జీల సమర్పణ ః

8. పోలవరం, ఎస్. ఆర్. బి. సి., తెలుగుగంగ ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులకు పునరావాసం పై చర్చ ః

* * * * *

ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్తు

**బుధవారం, తేది 05 మార్చి, 2008**

**నాలుగవ సమావేశపు 18 వ రోజు**

.......

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).**

* * *

సభాకార్యక్రమము

**విషయం: i) ప్రచారం నిమిత్తం ఎక్కువ ఖర్చు పెట్టడం గురించి**

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్, టీమ్ ఇండియాను హౌస్ ద్వారా అభినందిద్దాం సార్.

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చన్ అవర్ తరువాత,

శ్రీ దాడి వీరభద్రారావు : సార్, దినపత్రికల్లో ఏ రోజు చూసిన మొదటి పేజిలో, అసలు టైటిల్ పేజీలో కూడా మొత్తం అడ్వర్‌టైజ్‌మెంటులే వస్తున్నాయి.

శ్రీ కె.రోశయ్య : వీరభద్రారావుగారు, ఒక్క నిమిషం . సార్, టీమ్ ఇండియా క్రికెట్ గెలుపు గురించి, మొత్తం భారత దేశం అంత సంతోషపడుతుంది. మనం, గవర్నమెంటు కూడా ఒక తీర్మానం ప్రపోజ్ చేస్తాము, మీ అనుమతితో. క్వశ్చన్ అవర్ తర్వాతనైనా పరవా లేదు.

శ్రీ దాడి వీరభద్రారావు : సార్, ప్రచారం నిమిత్తం చాలా ఎక్కువగా ఖర్చు పెడుతున్నారు. ముందు మొదటి పేజిలో కూడా మనం ముఖ్యంగా శాసన సభ, శాసన మండలికి కేటాయించిన పేజీని కూడా అడ్వటైజ్‌మెంట్ కోసం ఆకుపై చేసి చాలా దుర్వినియోగం చేసేటటువంటి పరిస్థితి వస్తుంది. అందుకోసం ఇది చాలా ఎక్స్‌పెన్సివ్ అఫైర్ క్రింద తయారవుతుంది. మొదటి పేజీ వార్తలతో రావల్సినటువంటిది అంతా కూడా అడ్వటైజ్‌మెంట్లు రావడం జరుగుతుంది. గతములో కూడా అడ్వటైజ్‌మెంట్ల గురించి వంద కోట్ల కంటే హెచ్చు వుండ కూడదని చెప్పి, వంద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టెస్తున్నారు తెలుగు దేశం ప్రభుత్వం వారు అని చెప్పినటువంటి వారు ఇవాళ మరి అడ్వటైజ్‌మెంట్లకు అంత ప్రాధాన్యత ఎందుకిస్తున్నారో అర్థం కావడం లేదు. వారు చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఏవైతే వున్నాయో, అంతకు ముందు ప్రకటనల రూపంలో ఏ విధంగా చేస్తున్నారు. అంతేకాకుండా అడ్వటైజ్‌మెంట్ల క్రింద ఇచ్చేసి, అసలు చూసే వారికి కూడా ఇబ్బందికల్గే రీతిలో మొదటి పేజీ అంత కూడా అడ్వటైజ్‌మెంట్లకు ఇచ్చే సిస్టమ్, ఇది మేము ఖండిస్తున్నాము. దీని మీద గతంలో మంత్రి గారి నుంచి ప్రకటన ఇచ్చారు. ప్రచారానికి ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెట్టకూడదు. ఆ ఖర్చు పెట్టొచ్చనేటటువంటిది ఇవాళ మీరు ప్రచారానికి అంత ఖర్చు పెట్టమని చెప్పి హామీ ఇవ్వవల్సిందిగా కోరుతున్నాం .

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, వారు సూచన ఒకటి చేశారు. ప్రచారానికి తక్కువ ఖర్చు పెట్టమని. గతంలో ప్రభుత్వంలో తెలుగు దేశం పార్టీ వున్న రోజుల్లో చాలా ఎక్కువగా ఖర్చు పెడుతున్నారని అన్న మాట నిజం . కారణం ఒక్కటే. ఆ రోజున ప్రభుత్వం పైన ఇలాంటి క్యాంపైన్ ఉండేది కాదు. ఏదన్న

ఒకటి అర వుంటే కొంచెం అనుకూలంగా వుంటూ వుండేది. ఇవాళ అలా కాకుండా నెగటివ్ క్యాంపైన్, ఉన్నది లేనట్టుగా, లేనిది వున్నట్టుగా నిత్యం పని గట్టుకుని జరుగుతూ వుంటే మేము సముచితమైనటువంటి సమాధానం చెప్పాలి అంటే ఎట్లా . వాస్తవమేమిటో ప్రజలకు తెలియాలి కదా. కనుక అవాస్తవాలు ప్రచారంలో వుండటం వల్ల వాస్తవాలు తెలియపరుచవల్సిన అవసరం వుంది. ఆ రకమైనటువంటి పద్ధతుల్లో కొంచెం మోతాదు ఎక్కువైనా నేను కూడా అంగీకరిస్తున్నా as Finance Minister . ప్రతి దాంట్లో ఖర్చు పెరుగుతూ వుంటే వున్నటువంటి రెండు సెంట్రుకలు కూడా వూడిపోతాయి. (నవ్వులు ) కనుక దానికి, దీనికి సంబంధం లేదు. ఆనాడు వున్నటువంటి పరిస్థితి వేరు. మీకు వున్నటువంటి అనుకూలత వేరు. ఇవాళ మా పరిస్థితి వేరుగా వుంది. కనుక ప్రజలకు వాస్తవాలు అందజేసేదాని కోసం అవాస్తవాలను ఖండించే దాని కోసం ప్రకటనలు చేయవలసి వస్తుంది.

శ్రీ దాడి వీరభద్రా రావు : సార్, ఇప్పుడు ఏ స్థాయిలో చేస్తున్నారంటే అడ్వటైజ్‌మెంట్లు బ్యాక్ పేజిలో వేసుకోవచ్చు. అలాంటిది కాకుండా మొదటి పేజిలో చాలా ఇంపార్టెంట్ అయ్యే ఈవెంట్స్ ఏమైతే వుంటాయో, ఆ ఈవెంట్స్ మొదటి పేజీలో రావల్సినటువంటివి రాకుండా పోతున్నాయి. పబ్లిక్ ఇంట్రస్టు సర్వ్ అవడం లేదు. ఏది ఏమి చేస్తారేమో ననే భయం ఎక్కువై పోయి, మొదటి పేజీలో ఏ ఆర్టికల్ మన మీద వ్యతిరేకంగా వస్తుందోననేటటువంటి భయంతో ఆ అడ్వటైజ్‌మెంట్లతో కాలం గడుపుతున్నారండి.

శ్రీ కె.రోశయ్య : వీరభద్రా రావు గారు, ఆ దిన పత్రికలో ఏదైతే మొదటి పేజీలో మైన్ హెడ్‌లైన్స్ పెట్టాల్సిన చోట, ఈ అడ్వటైజ్‌మెంట్లు ఇస్తున్నారో, వాళ్లకు ఏమన్నా వ్రాయండి. సలహా ఇవ్వండి. మీకు ఇట్ల బాగుండదయ్యా, వెనుక పేజీలో నైనా ఒప్పుకోండి. మొదటి పెజీలో ఒప్పుకోవద్దని చెప్పండి.

(అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రారావు : రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం చాలా పని చేస్తుందండి. ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో అసమానతలు చాలా ఎక్కువగా వున్నాయి. మొత్తం డబ్బు అంతా తీసుకెళ్లి ఒకే నియోజకవర్గంలో ఖర్చు పెడుతున్నటువంటి పరిస్థితి. ఇవన్ని కూడా చూసినట్లయితే వాటన్నింటిని కప్పిపుచ్చుకోవడం కోసమే ఈ అడ్వటైజ్‌మెంట్లన్ని మీరు చేస్తున్నటువంటి బావన కలుగుతుంది. దయచేసి మంత్రి గారు అంగీకరించినారు కాబట్టి ఇక నుంచైనా ఈ అడ్వటైజ్‌మెంట్లు నిలిపివేస్తామనేటటువంటి హామీని ఇవ్వవల్సిందిగా కోరుతున్నాం .

మిష్టర్ ఛైర్మన్ : నౌ,క్వశ్చన్ అవర్,

(అంతరాయం )

మిష్టర్ ఛైర్మన్: మిష్టర్ పాటూరి సుధాకర్ రెడ్డి, This is the Question Hour, not shouting hour.

(అంతరాయం )

MR. CHAIRMAN : I have disallowed your adjourment motion.

శ్రీ దాడి వీరభద్రారావు: మంత్రి గారు హామీ ఇస్తే, బాగుంటుంది సార్. ప్రచారం నిమిత్తం ఖర్చు తగ్గిస్తామనేటటువంటి హామీని ఇవ్వమనండి.

(అంతరాయం)

శ్రీ మల్లు బట్టి విక్రమార్క: అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరం . క్వశ్చన్ అవర్ చాలా విలువైనది. అటువంటి క్వశ్చన్ అవర్‌ను ప్రక్కన పెట్టేసి, వీళ్లు అడ్వటైజ్‌మెంట్ల గురించి మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వం ప్రొడక్షన్ లేకుండా కేవలం పబ్లిసిటి మీదనే ఆధారపడి బ్రతికేది కాబట్టి, ఆనాడు కాంగ్రేసు పార్టీ డెఫెనెట్‌గా మిమ్ములను అభిశంసయిచ్చింది.-ఈరోజు ప్రభుత్వం ప్రొడక్షన్ చేస్తూ, ఆ చేసుకున్నటువంటి ప్రొడక్షనును ప్రజల కోసం ఉపయోగపెట్టినటువంటి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజెప్పడం కోసం చేసే అడ్వటైజ్‌మెంటును మీరు ఖండించాల్సినటువంటి అవసరం ఏ మాత్రము లేదు. ఇది ప్రజలకు సంబంధించిన విషయాలను ప్రజలకు తెలియజెప్పటం కోసం చేసింది తప్ప ఇది కాంగ్రేసు పార్టీ కోసం లేదా ముఖ్య మంత్రి గారి కోసం చేసింది కాదు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు తెలియజెప్పడం కోసం తప్ప వేరే కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ అవర్.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: వీరభద్రారావు గారు దయచేసి అర్థం చేసుకొండి. అధ్యక్షా, నార్మల్‌గా ఏంటంటే, మేము ఇన్ని పేపర్లకు ఇంత ఖర్చు అని తగ్గించాం కొంత. తగ్గిస్తే, హైకోర్టు నుండి ఒక డైరెక్షన్ వచ్చింది. లేదు, లేదు, అట్లా ఇవ్వడానికి వీలు లేదు. వీళ్లకు కూడా ఇవ్వవలస్సిందే. ఏమి దీంట్లో తరతమభేధాలు చూపడానికి వీలులేదని. హైకోర్టు జడ్జిమెంటును గౌరవించాలికదా, ఒకటి. సార్, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ గారు, రంబ్బారెడ్డి గారు ఒక మాట అడిగారు. బడ్జెటు పేపర్స్ కంప్లీట్ సెట్ రాలేదని. నేను కనుక్కుని ఏవైతే మీకు రాలేదో వాటిని తెప్పించి ఇవ్వగలను. అదొకకటేనా ఇంకా ఏమైనా కావాలా.

## ii) విషయం : "బడ్జెట్ ఇన్ బ్రీఫ్" పంపకం గురించి

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, వారం రోజుల నుంచి అడుగుతున్నాను. ఫైనాన్స్ డిపార్టుమెంటు వాళ్ల ను, ఇది ఎందుకు రైజ్ చేస్తున్నానంటే ప్రతిసారి ఇదే జరుగుతుంది. బడ్జెటు ఇన్ బ్రీఫ్ అనేది, బడ్జెటు డాక్యుమెంటుతో పాటు ఇస్తారు. నేను వారం రోజులుగా ఫైనాన్స్ డిపార్టుమెంటు వారిని అడిగితే ఇప్పటి వరకు ఇవ్వడం లేదు. అది ఏమన్నా సీక్రెట్ డాక్యుమెంటా నాకు అర్థం కావడంలేదు. ఎకానామిక్ సర్వే కూడా అయ్యింది. తరువాత ప్లానింగ్ డిపార్టుమెంటు వాళ్లను అడిగితే వెంటనే ఇచ్చారు.

శ్రీ కె. రోశయ్య: నాగేశ్వర్ గారు, మీరు వారం రోజుల నుండి అడుగుతూ వుంటే పంపకపోవడం అనేది అది ఏమాత్రం గూడా నేను సమర్థించను. తప్పుది. డిపార్టుమెంటు తరుపున ఆ తప్పును నేను అంగీకరిస్తూ ఉన్నాను. నేను బడ్జెటు ఇన్ బ్రీఫ్ అనేది నంబర్ ఆఫ్ కాపీస్ వుంటే ఇప్పుడే ఒక గంటలోపల తెప్పించి సభ్యులకు అందరికి ఇప్పించే ఏర్పాటు చేస్తాను.

ఉ. 10.10

ఎకనామిక్ సర్వే రిపోర్టు లోక్‌సభలో ఒక రోజు ముందే ఇస్తారు. ఇదివరకు నాకు జ్ఞాపకం ఉన్నంత వరకూ బడ్జెట్ పేపర్సుతో కలిపి ఇచ్చే సాంప్రదాయం ఉంది. ఏమైనా ఒక రోజు లేట్ అయింది. ఇక ఫ్యూచర్‌లో లేట్ కాకుండా బడ్జెట్ పేపర్సుతో ఇస్తాము. బడ్జెట్‌తో బాటు బడ్జెట్ ఇన్ బ్రీఫ్ అందరికీ ఇవ్వాలి. దానిలో సీక్రెసీ ఏమీ లేదు. లొయర్ హౌసులో ఇచ్చి, ఇక్కడ ఇవ్వకపోతే గంట లోపల మీకు తెప్పించి ఇస్తాను. అలా కాకుండా అక్కడ కూడా ఇవ్వలేదు అంటే నెక్స్ట్ టైము నుంచి ఇప్పించే ప్రయత్నం చేస్తాను.

శ్రీ డి. రామిరెడ్డి : డిమాండ్సు సెట్ కాపీస్ అందరికీ ఇస్తామన్నారు.

శ్రీ కె. రోశయ్య : మొత్తం కలిపి సెట్ మీ ఫ్లోర్ లీడర్సుకు సెక్రటేరియట్ ఆఫీసులో ఉన్నాయి. మీకు తెలుసు. కౌన్సిల్‌లో డిపార్టుమెంట్సు మీద చర్చ ఉండదు. అందువల్ల కౌన్సిల్‌లో డిస్ట్రిబ్యూట్ చేసే పద్ధతి ఇదివరలో లేదు. కాపీస్ ఎన్ని ఉన్నాయో చూస్తాను. కౌన్సిల్‌కు సరిపడా నెంబరాఫ్ కాపీస్ ఉంటే, మీకు సప్లయి చేయమని చెబుతాను. నాగేశ్వర్ గారికి ఒక విషయం చెప్పాను. ఫిగర్సు తప్పు పడితే డిపార్టుమెంటును పిలిపించి మాట్లాడి చెబుతాను అని.

డా. కె. నాగేశ్వర్ : చర్చ లేకపోయినా ఏ అంశం మీదనైనా మాట్లాడాలంటే మాకు డాక్యు మెంటు ఉండాలిగా.

శ్రీ కె. రోశయ్య : నాకు ఒక గంట టైము ఇవ్వండి. ఇప్పుడు 10.15 అయింది. ఆఫీసర్లు రారు. వారు రాగానే మాట్లాడి వచ్చి హౌసుకి ఇన్ఫర్మేషను ఇస్తాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అన్ని పత్రికలకూ అడ్వర్‌టైజ్‌మెంట్సు ఇచ్చి, ఒక దిన పత్రికకు ఇవ్వ కుండా పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారని చెప్పడం వల్ల, హైకోర్టు ఇంపార్షియల్‌గా ఇవ్వాలని చెప్పారు తప్ప వేరే రకంగా వారు చెప్పలేదు. అడ్వర్‌టైజ్‌మెంటు రేట్సు పెంచమని ఏమీ అనలేదు.

శ్రీ కె. రోశయ్య : దయచేసి, నేను మాట్లాడింది రికార్డుల్లో ఉంది. నేను సైజు పెంచమని హైకోర్టు చెప్పారని గాని, ఇంకోటి అని గాని నేను చెప్పలేదు. కొన్ని పత్రికలకు ఇస్తూ వుంటే ఇది సబబు కాదు, మేమేదో ఇన్ఫర్మేషనే కదా కొన్నిటికిస్తే సరిపోతుందనుకున్నాం. పొదుపు అని కూడా అను కున్నాం. దీని మీద కొందరు డిఫరెన్షియేషన్‌గా మాకివ్వలేదు అని హైకోర్టుకు వెళ్లారు. High Court gave a direction. గవర్నమెంటుని సమానంగా ఇవ్వమని. ఇంపార్షియల్‌గా చేస్తేనే మీరు ఆరోప ణలు చేస్తున్నారు, ఇన్ని పేపర్ల కెందుకని.

శ్రీ పి. యాదగిరి : ప్రజాధనం దుర్వినియోగపరుస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య : మీకు కావలసినంత టైము ఉంది. వారు ఏ సమస్య మీద నైనా చర్చ కావా లంటే ఈ సమయం ప్రిజర్వు చేసుకోవచ్చు. సక్రమంగా ప్రశ్నోత్తరాల సమయం పూర్తి చేసుకుందాం.

ఇది కాకుండా టైము వేస్టు చేసుకోవద్దు. మీరు మాట్లాడవలసింది చాలా ఉంది. అడ్వర్‌టైజ్‌మెంట్సుకి ఎక్కువ పెడుతున్నామని చెప్పొచ్చు. ప్రజావసరాలకు చాలా ఎక్కువ పెడుతున్నారని చెప్పవచ్చు. మీ ఇష్టం. తగు సమయం తీసుకుని మాట్లాడండి. ఈ టైముని ప్రశ్నోత్తరాలకు సద్వినియోగం చేసు కుందాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అడ్జర్నుమెంటు మోషను డెసెలవ్ చేసినందువల్ల ఆర్థిక శాఖా మంత్రి గారు సంతోషిస్తారని అనుకున్నాము. ఎందుకంటే డబ్బు మిగిలించడానికి ప్రయత్నం చేస్తాం, దుర్వినియోగం చెయ్యమన్నారు. మంత్రి గారు సభకు హామీ ఇవ్వడం లేదు. ఏది ఏమయినప్పటికీ ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారు , అడ్వర్‌టైజ్‌మెంట్సు రూపంలో ఏ రకంగా ఇస్తున్నారు, ప్రజలు కూడా యాక్సెప్ట్ చేయాలని, అనుచితమైన రీతిలో ప్రకటనలకు ఖర్చు పెడుతున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ ఖర్చు తగ్గించడానికి మీరు ముందుకు రానందుకు మేము వాక వుట్ చేస్తున్నాము.

('చేసేది గోరంత, చెప్పేది కొండంత' అంటూ నినాదాలు చేస్తూ తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకవుట్ చేశారు.)

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు**

**CONSTRUCTION OF TOILETS IN GOVERNMENT HIGH SCHOOLS**

Q. No.171 (816)

Sri Paturi Sudhakar Reddy:

Will the Minister for School Education be pleased to state:

a) the quantum of funds being released for the construction of urinals in the Government High Schools in the current financial year;
b) if so, whether there is any proposal to arrange water facilities; and
c) the unit cost of the urinals?

MINISTER FOR SCHOOL EDUCTION (SRI C. DAMODAR RAJANARASIMHAMA):

a) Rs. 118.74 crores is being released for the constructions of Toilets in Government Primary, Upper Primary, High Schools.
b) Yes.
c) The Unit cost of Toilet Block is Rs. 20,000/-

శ్రీ పి. సుధాకర రెడ్డి : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు 7,233 ఉన్నాయి. మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు పాఠశాలలు 6,737, మునిసిపల్ పాఠశాలలు 2,102 . మరి మినిస్టరు గారు జవాబు చెప్పిన దానిలో మొత్తం మూత్రశాలలకు రూ.118.74 కోట్లు ఈ సంవత్సరం రిలీజు చేసినట్లు

చెప్పడం జరిగింది. అంటే రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలకా? లేకపోతే మండల్ పరిషత్తు, జిల్లా పరిషత్తు పాఠశాలలకా? మునిసిపల్ పాఠశాలలకా? స్పష్టీకరణ చేయాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

రెండవది, మూత్రశాలలకు అంత పెట్టుబడి పెడుతున్నారా? లేక నీటి సౌకర్యం కోసం అంత పెడుతున్నారా? ముఖ్యమంత్రి గారు స్వయంగా పాఠశాలల్ని తనిఖీ చేస్తున్న సందర్భంగా మూత్రశాలలను చూసి, ఇటువంటి మూత్రశాలలను కట్టరాదని, వాటర్ సప్లయ్ లేకుండా మూత్రశాలలు కట్టడం సరైన నిర్ణయం కాదని అన్నారు. ఎట్టి పరిస్థితులలో వాటర్ సప్లయ్ ఉన్నపుడే మూత్ర శాలల నిర్మాణం చేయాలని వారే ఆదేశించారు. మీరు ఇచ్చిన యూనిట్ కాస్టు రూ.20 వేలు కేవలం టాయిలెట్ నిర్మాణం కోసం ఉంది. వాటర్ సప్లయ్ కోసం ఎంత ఖర్చు చేస్తున్నారు? స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, మూత్రశాలలకు రూ.118 కోట్లు విడుదల చేసినట్లు గౌరవ మంత్రి గారు చెప్పారు. ఒకొక్కక్క బ్లాకుకి రూ.20 వేలు ఖర్చు అవుతుందని తెలియజేశారు. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ కూడా కట్టడం, ఓపెన్ చేయడం తప్ప మెయింటెనెన్సు లేకపోవడం, రక్షించడానికి ఎవరినీ నియమించకపోవడం వల్ల నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. కంటిన్యూస్ వాటర్‌ఫ్లో ఉండేలా ఏర్పాటు చేయాలి. నాబార్డు కింద నిధులు రూ. 20 కోట్ల నుంచి 30 కోట్ల వరకూ ఖర్చుతో బిల్డింగ్సు కడుతున్నారు. ఆ ప్లానులో హెడ్మాస్టరు రూము, ఆయన గెజిటెడ్ ఆఫీసర్, అలాగే స్టాఫ్ రూమ్, టాయిలెట్సు ప్లానులో యాడ్ చేయించడం లేదు. దయచేసి, ఇక ముందు కట్టే వాటి ప్లాన్సులో మూత్రశాలలకు ఇంపార్టెన్సు ఇవ్వాలి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ టీచర్సు, పిల్లలు అక్కడే ఉంటారు. కాబట్టి కేర్ తీసుకోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : ఇప్పుడు విడుదల చేస్తున్న రూ. 118.74 కోట్లతో కలిపి మొత్తం పాఠశాలలు ఎన్ని కవర్ అవుతాయి? ఎన్ని మిగిలిపోతాయి? ఆ మిగిలిన పాఠశాలలకు డబ్బు ఎలా కేటాయిస్తారు?

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ పాఠశాలల్లో ఎక్కడైతే మరుగుదొడ్లు నిర్మించారో వాటిని మెయిన్‌టైన్ చేయడానికి స్కావెంజర్స్ లేకపోవడం ముఖ్య కారణం. అందుకోసం ఎవరిని నియమిస్తారు? లేక స్థానికంగా గ్రామాలలో ఆ విధమైన చర్యలు తీసుకున్నారా? తీసుకుంటే, ఎన్ని గ్రామాలలో చర్య తీసుకున్నారు? మొత్తం ఎన్ని పాఠశాలల్లో ఈ సౌకర్యం కల్పించారు? ఇక ఎన్ని పాఠశాలలు ఈ సౌకర్యం లేకుండా మిగిలి ఉన్నాయి?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : మేము స్కూల్సు తిరిగినపుడు ముఖ్యంగా మహిళా టీచర్సు, అమ్మాయిలు ఈ సౌకర్యం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాటికి నీటి సప్లయ్ లేదు. మూత్ర శాలలు లేనందువల్ల వారు బయటకు పోవలసి వస్తోందని చెప్పినపుడు మేము సిగ్గుతో తల వంచుకునే పరిస్థితి వచ్చింది. వాళ్లు అడిగితే సమాధానం చెప్పలేక సిగ్గుపడి తలలు వంచుకున్నాం. అటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో మునిసిపల్, ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటే మూత్రశాలలకు

సంబంధించి ప్రాధాన్యత ఇచ్చి, నిధులు కేటాయిస్తారా? మెయింటెనెన్సుకి తగిన ఏర్పాట్లు చేశారా అనేది మంత్రి గారు చెప్పాలి.

ఉ. 10.20

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, ఎయిడెడ్ పాఠశాలల్లో పేద ప్రజలు ఎక్కువగా చదువు కొంటున్నారు. వాతావరణం, పర్యావరణం దృష్టిలో పెట్టుకొని, ఈ ల్యావెటరీ సౌకర్యాలను, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మాదిరిగానే, ఎయిడెడ్ స్కూల్స్‌లో కల్పించాలన్న అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందా?

శ్రీ పి. సుబ్బారెడ్డి : అధ్యక్షా, 'స్కావెంజర్స్' అని అన్నారు. ఇప్పుడు ఆ పేరు లేదు. ఈ టాయిలెట్స్ క్లీనింగ్ కోసం కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రతి స్కూల్లో సిబ్బందిని నియమించే అవకాశం ఉందా?

శ్రీమతి డా. కోలా రాజ్యలక్ష్మి : అధ్యక్షా, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గన్నవరం మండలంలో ఉన్న 59 పాఠశాలల్లో, ఈ విధమైన మూత్రశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ వంద మంది విద్యార్థులు ఉండగా, ఆరు యూరినల్స్ బాలురకు, ఆరు యూరినల్స్ బాలికలకు నిర్మించడానికి గాను రూ. 25 వేలు ఖర్చు చేశారు. ముఖ్యమంత్రి గారు అన్ని టాయిలెట్స్‌లో టైయిల్స్ వేయమని చెప్పారు. అది కూడా చేస్తే రూ. 35 వేల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఈ టాయిలెట్స్‌కి వాటర్ ఫెసిలిటీ ఇవ్వడం జరిగింది. పంచాయితీ వారు ఒక సిమెంట్ ట్యాంకు పెట్టి దాని ద్వారా నీటిని ఇస్తున్నారు. ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ కార్యక్రమం ద్వారా కొత్త స్కూల్స్‌కే ఈ సౌకర్యాలుకల్పిస్తోంది. పాత వాటికి కల్పించడం లేదు.

MR CHAIRMAN : You put your supplementary.

శ్రీమతి డా. కోలా రాజ్యలక్ష్మి : మూత్ర శాలలను పాత స్కూల్స్‌లో కూడా ఏర్పాటు చేస్తారా? అన్ని స్కూల్స్‌లో ఈ టాయిలెట్స్‌ని నిర్మించే కార్యక్రమాన్ని చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దామోదర్ సి. రాజనర్సింహ : అధ్యక్షా, ఈ సంవత్సరం 42,232 మూత్రశాలలను నిర్మించడం జరుగుతోంది. మిగిలినవి పది వేలు ఉంటాయి. వాటిని కూడా కంప్లీట్ చేస్తాము. నీటి వ్యవస్థకి రూ.106కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఏ స్కూల్లో అయినా, ఈ టాయిలెట్స్ నిర్మాణం చేసిన తరువాత వాటి మెయింటెనెన్స్ ఇబ్బందికరంగా మారుతోంది. ఈ సంవత్సరం హైదరాబాద్‌లో ప్రభుత్వ పరంగా ఎన్ని పాఠశాలలు ఉన్నాయో అన్నిటిని ఔట్ సోర్సింగ్ ద్వారా 'సువిధ'కి ఇచ్చి మెయింటేన్ చేస్తున్నాము. ప్రతి పాఠశాలలో నీటి వ్యవస్థ ఉండాలని, టాయిలెట్స్‌లో టైల్స్, మెయింటెనెన్స్ ఉండాలని, వచ్చే ఆరు మాసాల్లో ఇవన్నీ పూర్తి చేయాలని మొన్నీమధ్యనే ముఖ్యమంత్రి గారు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పాఠశాలకు సంబంధించి ఎంత ఖర్చు చేసైనా ఈ సదుపాయాలన్ని చేయాలని చెప్పారు. ఈ టాయిలెట్స్ మెయింటెనెన్స్ ఔట్ సోర్సింగ్ ద్వారా చేయించాలనే ఆలోచన ఈ ప్రభుత్వం దగ్గర ఉంది. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు వచ్చే ఆరు మాసాల్లో ఈ టాయిలెట్స్ నిర్మాణం, వాటర్ ఫెసిలిటీలను కల్పించడానికి ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : నిన్న ఎడ్యుకేషన్‌పై పూర్తి స్థాయిలో చర్చ జరిగింది. గౌరవనీయ నీటిపారుదల శాఖ మంత్రి గారు ఉన్నారు.

శ్రీ పి. సుబ్బారెడ్డి : కొన్ని గ్రామాల్లో గ్రామీణ నీటిసరఫరా ద్వారా టాయిలెట్స్ నిర్మాణం జరిగింది. వారే మెయింటెనెన్స్ ............

మిస్టర్ ఛైర్మన్ : మీరు అన్ని ప్రశ్నలకు క్రాస్ ఎగ్జామిన్ చేస్తారా ఇక్కడ. నిన్న ఎడ్యుకేషన్ విషయమై ప్రస్తావించినప్పుడు ఈ అంశాలు అప్పుడు రావా. క్వశ్చన్ అవర్‌లో we have limited time. Still we have many people to take part in the discussion. రూరల్ వాటర్ సప్లై మినిస్టర్ వారు ఆన్సర్ చేయాలంటే....

(అంతరాయం)

శ్రీ దామోదర్ సి. రాజనర్సింహ : అధ్యక్షా, ఆర్.డబ్ల్యు.ఎస్. కానీ, పంచాయితీ రాజ్ కానీ, ఆర్ అండ్ బి కానీ, ఇరిగేషన్ కానీ, ఏ శాఖ అయినా, మన ultimate goal ఈ టాయిలెట్స్ నిర్మాణం కావాలి. చక్కని మెయింటెనెన్స్ ఉండాలి. విద్యార్థుల డ్రాప్ అవుట్స్ తగ్గాలి. దీని గురించి మనం ఆలోచించాలి. కానీ, ఇక్కడ ఏ శాఖ ఎంత నిధులు ఇచ్చింది అనేది కాదు. Ultimately our goal is to have good and hygienic toilets and maintenance దానిపైన ముఖ్యమంత్రి గారు తీవ్రంగా స్పందించి ఆదేశాలు జారీ చేశారు. పెద్దఎత్తున ఈ కార్యక్రమాలు చేపడుతున్నాము.

Q.No.172 (1243)

MR. CHAIRMAN : Q.No172 is Postponed at the request of the Member.

**కాకినాడ గోల్ఫ్ కోర్టుకు భూమి లీజు**

ప్రశ్న నెం. 173 (1141)

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప:

గౌరవనీయులైన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

అ) కాకినాడలోని 25 ఎకరాల గ్రీన్ బెల్ట్ భూమిని ఒక గోల్ఫ్ కోరుసలకు లీజుపై ఇచ్చిన విషయం వాస్తవమేనా ;

ఆ) ఆ లీజును రద్దు చేసే విషయాన్ని ప్రభుత్వం యోచిస్తున్నదా?

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు )

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

***

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : అధ్యక్షా, కాకినాడ సమీపంలో ఏ.పి.ఐ.ఐ.సి.553 ఎకరాల భూమిని రైతుల దగ్గర నుండి అక్వయిర్ చేయడం జరిగింది. దాంట్లో green park development కోసం 30 ఎకరాలను మినహాయించడం జరిగింది. దాన్ని National Bio Energy Development క్రింద Green park development కోసం 30ఎకరాలను ప్రభుత్వం లీజ్‌కి ఇవ్వడం జరిగింది. మళ్లీ ఎమ్.ఎల్.ఏ. కోరిక మేరకు దాన్ని రద్దు చేసి, ఎమ్.ఎల్.ఏ. గారి అబ్బాయి గోల్ఫ్ కోసం 24 ఎకరాలు గోల్ఫ్ క్లబ్ కోసం ఇవ్వడం జరిగింది. నేను వెళ్లి చూసి వచ్చాను. బోర్డు కూడా సైట్‌లో పెట్టడం జరిగింది.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మా మునిసిపల్ శాఖ ద్వారా, మునిసిపాలిటీల ద్వారా ఏ విధమైన స్థలాన్ని భూమిని ఈ గోల్ఫ్ కోర్టు కోసం ఇవ్వలేదు. మా రికార్డుల్లో ఎక్కడా లేదు. ప్రభుత్వం వద్ద ఆ భూమికి సంబంధించిన సమాచారం కూడా లేదు. ఆ భూమి కూడా మాది కాదు. ఎవరైనా ప్రైవేటుగా ఆ భూమి ఇస్తే, ఆడుకొంటున్నారేమో కానీ, మేము రికార్డెడ్‌గా ఈ స్థలం గోల్ఫ్ కోర్టు నిమిత్తం ఇవ్వలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ప్రశ్న నెం. 174 (955)
శ్రీ ఆర్. వెంకట్‌రామారెడ్డి:

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్యా, ఐటిఐల శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఎంసెట్ ప్రవేశ పరీక్షను రద్దు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్యా, ఐటిఐల శాఖ మంత్రి (శ్రీ ఆర్.చెంగా రెడ్డి)

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

* * *

శ్రీ ఆర్. వెంకట్‌రామారెడ్డి: అధ్యక్షా, ఎమ్‌సెట్‌ని రద్దు చేస్తున్నట్లు, ఇంటర్మీడియట్ మార్కులకు వెయిటేజీ ఇస్తున్నట్లు రోజూ పేపర్స్‌లో అనేక కదనాలు వస్తున్నాయి. ఇంటర్మీడియట్ మార్కులకు వెయిటేజీ ఇవ్వడమంటే పరోక్షంగా ప్రైవేటు ఎడ్యుకేషన్‌ని ప్రోత్సహించినట్లే అవుతుంది. ఇంటర్మీడియట్ మార్కుల వెయిటేజీ ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉంటే దాన్ని విరమించుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో నిర్ణయం తీసుకొని రివైజ్ చేసుకోవాలి కోరుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి : ఆధ్యక్షా, మంత్రి గారు అటువంటి ప్రతిపాదన లేదని అన్నారు. నిన్న విద్యా పద్దుపై ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్ష నామమాత్ర

ముగా తయారైందని, దాని వల్ల ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. ఇంటర్మీడియట్ మార్కుల ప్రాతిపదిక పైనే సీట్లు వచ్చేట్లు చేస్తున్నామని నిన్న మంత్రి గారు చెప్పడం జరిగింది.

ఉ.10.30

మరి ఆ మంత్రి ఒక స్టేట్‌మెంట్ ఈ మంత్రి ఒక స్టేట్‌మెంట్ ఉంటుందా? కాబట్టి ప్రభుత్వ విధానం ఏమిటో స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి : అధ్యక్షా, ప్రశ్న చూస్తే అర్థం అవుతుంది. వెంకట రామా రెడ్డి గారు ఎమ్‌సెట్ ప్రవేశ పరీక్షలను రద్దు చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా అని అడిగారు. అటువంటి ప్రతిపాదన ఉంటే కారణాలు ఏమిటి అన్నారు. నేను ఎంసెట్ పరీక్షల రద్దు చేసే ప్రతిపాదన ఉందా అంటే లేదండీ అని సమాధానం చెప్పాను. ఉంటే అందుకు గల కారణాలు ఏమిటి అంటే , దానికి అసలు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నాను. కాని గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు ఇంటర్మీడియట్‌కు వెయిటేజ్ మార్కుల గురించి చెప్పారు. ప్రశ్న దానికి సంబంధించింది కాదు. అయినప్పటికీ కూడా, మీ అందరికీ తెలుసు ఈ ఎంసెట్ పరీక్షలు యాక్ట్ 16 ఆఫ్ 1988 లో ప్రవేశపెట్టబడినాయి. ఈ ఎంసెట్ 1980 నుండి ఎపిఎస్‌సిహెచ్ఇ , ఆంధ్ర ప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వారు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలుచాలా పకడ్బందీగా, చాలా ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నాయి. దీనిలో ఎన్నో మార్పులు వచ్చాయి. హైకోర్టు, సుప్రీం కోర్టు, తర్వాత హైపవర్ కమిటీ అవన్నీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ హైపవర్ కమిటీలో 2005 సంవత్సరంలో ప్రొఫెసర్ దయారత్నం రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ గారి నేతృత్వంలో , ఈ ఎంసెట్ విధానంలోతగిన మార్పులు చేయవలసిందిగా కోరారు. ఈ కమిటీ ప్రతి యూనివర్శిటీ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యా వేత్తలు, విద్యార్థి సంఘాల అభిప్రాయాలను మరియు ప్రజాభిప్రాయాన్ని సేకరించి , వారు ఒక రిపోర్టు తయారు చేయడం జరిగింది. రిపోర్టులో వారి సూచనతో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు పంపించారు. దీనిలో ముఖ్యంగా ఈ సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టడం , తర్వాత గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు ఎంసెట్ సౌకర్యం, అదే విధంగా వెయిటేజ్‌లో 25శాతం ఇంటర్మీడియట్ మార్కులను తీసుకుని , 75 శాతం ఎంసెట్ పరీక్షలలోవి పాస్ అయినవి కూడా కలపడం వంటివి అన్నీ కూడా తీసుకోవడం 2008-09 జీవో ఎమ్ఎస్ నెంబర్ 165, తేది.6-9-2007 లో నిర్ణయించడం జరిగింది.

ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ ప్రొఫెసర్ దయారత్నం గారు చక్కని రిపోర్టు ఇవ్వడం జరిగింది. దీని వల్ల ... It is giving advantage to the students from the rural areas who are at disadvantage in competing with the urban counter parts. Some of the students are also giving less importance to the Intermediate studies concentrating only on EAMCET examination. అందువల్ల ఇంటర్మీడియట్ ను బాగా స్ట్రెంగ్తెన్ చేయడానికి , ఈ వెయిటేజ్‌ని గురించి ప్రభుత్వం ఆలోచన చేసి , హైపవర్ కమిటీ ఇచ్చినటువంటి సలహాలన్నీ కూడా తీసుకుని ఇవన్నీ చేయడం జరుగుతోంది. మిగతా వాటిని కూడా we will examine it. ఏమైనా వుంటే మళ్లీ సభ ముందు తెలియజేస్తాను.

శ్రీ రెడ్డిగారి వెంకట్ రామిరెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు గౌరవ మంత్రి గారు చెప్పారు. ఈ వెయిటేజ్ వల్ల గ్రామీణ ప్రాంతానికి లాభం అవుతుంది అని ప్రభుత్వం తరఫున చెబుతున్నారు. కాని అది గ్రామీణ ప్రాంతాల వారికి లాభం కలగడం కాకుండా ప్రైయివేటు విద్యా సంస్థలకు లాభం అవుతుంది అని నేను చెబుతున్నాను. ఎందుకంటే నేను ఒక గ్రామీణ విద్యార్థిగా ప్రైయివేటు సంస్థలకు లాభం కలుగు తుందని చెబుతున్నాను. లేటెస్టు స్టేజ్‌లో ప్రైయివెటైజేషన్‌కు ఇంపార్టెన్సు మన సంస్థలు ఇస్తున్నాయి. కాబట్టి , ఈ ఇంటర్మీడియట్ వెయిటేజ్ వల్ల ప్రభుత్వ సంస్థల కంటే, ప్రైయివేటు సంస్థల ఎంసెట్ విద్యార్థులే ఎక్కువ లాభం పొందే అవకాశం వుంది. కాబట్టి, ప్రభుత్వాన్ని ఈ విషయమై పున: పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, గ్రామీణ విద్యార్థుల యొక్క క్షేమం దృష్ట్యా మీరు ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. నేను ఒకటే ప్రభుత్వాన్ని అడుగదలచుకున్నాను. గ్రామీణ కాలేజీలలో లెక్చరర్సు పోస్టులు అన్నీ కూడా భర్తీ చేస్తారా? అవి చేస్తేనే ఆ పిల్లలకు లాభం అయ్యే అవకాశం ఉంటుంది. దీనికి గ్రామీణ విద్యకు సంబంధం ఉంది కాబట్టి , దయచేసి జూనియర్ కాలేజీలలో ఉన్న పోస్టులన్నీ కూడా భర్తీ చేయాల్సిందిగా కోరుతున్నాను. అవి భర్తీ చేయకుంటే గ్రామీణ విద్యార్థులకు నష్టం అవుతుందన్న విషయాన్ని మీరు గుర్తిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ యం. వెంకట శివా రెడ్డి: అధ్యక్షా, మనం ప్రభుత్వం ఎంతో ఖర్చు పెడుతోందని ఇప్పుడు మాట్లాడినారు. నా రిక్వెస్టు ఏమిటంటే దయారత్నం కమిటీ అని మంత్రి గారు ఇంతకు ముందు ఒకటి చెప్పారు. మేం ఎవరం చూడలేదు సార్. పబ్లిక్ డాక్యుమెంట్ అయితే అది సభ ముందు ఉంచవలసిందిగా కోరుతున్నాను. గౌరవ సభ్యులందరికీ దయచేసి ఆ కమిటీ రిపోర్టును సబ్మిట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ఎంసెట్ పరీక్షలకు సంబంధించి , గవర్నమెంటు ఏర్పాటు చేసిన సోషల్ రెసిడెన్షియల్ స్కూల్సు, ఎస్‌సిలకు, ఎస్‌టిలకు , బిసి లకు సంబంధించిన వాటిలో ప్రధానంగా ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్ లో 70 శాతం మార్కులు వచ్చినట్లైతే సెకండ్ ఇయర్ ఫ్రీ, తర్వాత వారికి ఎంసెట్ కోచింగ్, ఎమ్‌సెట్ అప్లికేషన్స్ ఇవన్నీ కూడా ఫ్రీగా ఇచ్చేవారు. ఆ విధమైన ఒక మంచి ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం తీసుకుంది.

అయితే, నాలుగు రోజుల క్రితం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీల డైరెక్టర్ నుండి ఒక జీవో వచ్చింది. అందులో ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఫస్ట్ ఇయర్ లో 70 శాతం కాకుండా 80 శాతం మార్కులు , అంతకన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకుంటేనే సెకండియర్‌లో, అంటే సీనియర్ ఇంటర్‌లో ఫ్రీ, తర్వాత ఎంసెట్ కోచింగ్, ఎమ్‌సెట్ అప్లికేషన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అలాంటి ఒక జీవో, ఒక దుర్మార్గమైన జీవో వచ్చింది. దాని మీద మంత్రి గారి వద్ద సమాధానం ఏమైనా ఉందా? ఎందుకంటే 70 శాతం అంటే సంతోషపడి చదువుకుంటున్న విద్యార్థులు ఆ కాలేజీలో 10 లేక 20 మంది వున్నారు. వారు సంతోషంతో 70 శాతం మార్కులు తాము తెచ్చుకుంటే సీనియర్ ఇంటర్ ఫ్రీ గా చదువుకోవచ్చు అని

అనుకుంటున్నారు. ఇప్పుడు ఆ మార్కులను 70 నుంచి 80 శాతానికి చేస్తే అక్కడ చదువుకోవడానికి ఎవరూ ఉండరు. 70 నుంచి 60 శాతానికి చేయాలని మా దళిత సంఘాల వారందరి డిమాండు అయితే , దానిని మీరు ఇంకా పెంచడం, 80 నుండి 100 శాతానికి చేయడం సరైంది కాదని , ఈ విషయమై ఏమైనా ఇన్ఫర్మేషన్ ఉందాని మీ ద్వారా మంత్రి గారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, ఈ ఎంసెట్‌కు వెయిటేజీ ఇంటర్మీడియట్ మార్కులు తీసుకోవడం అది రూరల్ బేస్డ్ కాలేజీలకు ఉపయోగపడుతుంది అనడంలో చుక్కా రామయ్య గారితో నేను ఏకీభవిస్తున్నాను. పొరపాటున అక్కడ మనం ఉపాధ్యాయులను నియమించలేని పరిస్థితిలో సబ్జెక్టులో 5 మార్కులు యాడ్ చేస్తారా? యాడ్ చేసి వారికి ఏమైనా సహాయపడతారా? గ్రేసు మార్కులు ఇవ్వాలనే నేను కోరుకుంటున్నాను.

శ్రీ ఆర్. చెంగా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటరామి రెడ్డి గారు, ఈ దయారత్నం కమిటీ వెయిటేజ్ విషయంలో ప్రైవేటు సంస్థల వారే లబ్ధి పొందుతారు, ఇందులో గవర్నమెంటు వారికి ఏమీ ఇది ఉండదని చెప్పారు. అలాంటిది ఏమీ లేదు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంగ్తెన్ చేస్తే , ఎంసెట్‌లో వస్తే , ఇంటర్మీడియట్ నిర్వీర్యం అయిపోతుంది. అందుచేత ఈ వెయిటేజీ మీద కమిటీగాని, ప్రభుత్వం గాని ఆలోచన చేసి , ఈ ఇంటర్మీడియట్‌ను స్ట్రెంగ్తెన్ చేయడానికి ఈ విధమైన చర్యలు తీసుకోవడం జరిగింది. రెండవది గౌరవ సభ్యులు రామయ్య గారు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి కాలేజీలలో పోస్టింగ్సు లేవు అన్నారు. ఇప్పుడు ఇంజినీరింగు కాలేజీలకు సంబంధించి చూస్తే , మన రాష్ట్రంలో 338 ఇంజనీరింగు కాలేజీలు ఉన్నాయి. అవన్నీ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి యొక్క గైడ్‌లైన్సు ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుంది. దానికి తగిన విధంగా ఇన్‌ఫ్రాక్ట్రక్చర్, ఫ్యాకల్టీ, లాబొరేటరీ అవన్నీ ఉంటేనే వాటికి ప్రభుత్వం శాంక్షన్స్ చేయడం జరుగుతోంది.

ఉ. 10.40

గ్రామీణ ప్రాంతాలలో కూడా అవి లేకపోతే, ఏ యూనివర్శిటీకైతే అఫిలియేటైవుందో, జె.న్.టి.యుకి అఫిలియేట్టై ఉంటే, వాళ్లు దానిమీద ఇన్‌స్పెక్ చేసి, వాటిమీద తగిన చర్య కూడా తీసుకుంటారు. కాబట్టి, పోస్టులు కూడా ప్రభుత్వం కాలేజీలన్నింటికీ శాంక్షన్ చేసింది.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, జూనియర్ కాలేజీలలో పోస్టులు ఖాళీలు ఉండుట వలన ఆ పిల్లలయొక్క పెర్ఫామెన్స్ దెబ్బతినే అవకాశం ఉన్నదిగదా అని నా ప్రశ్నగాని. ఇంజనీరింగ్ కాళాశాల గురించి కాదన్నట్లు మంత్రిగారు గమనించాలి.

శ్రీ ఆర్.చెంగారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అర్థంచేసుకోవాలి. నేను టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌ని. హైయ్యర్ ఎడ్యుకేషన్, ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ మినిష్టర్ కాదు. అయినప్పటికీ ప్రభుత్వం ఇంటర్ మీడియట్ కాలేజస్‌లో కూడా పోస్టులు శాంక్షన్ చేసి, ఫిలప్ చేస్తుందనే విషయం పై

సమాచారం వచ్చింది. అలాగే గ్రేస్ మార్కులు వేయమని గౌరవ సభ్యులు కోరినారు. ఆలాంటి ప్రొవిజన్ ఏమిలేదు, అదేమైన ఉంటే we will examine it.

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు నేను హైయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్ కాదు అంటున్నారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌కు హైయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌కు రెండింటికీ ఇంటర్‌లింక్ ఉంది. రెండున్నర సంవత్సరాల నుంచి సర్వీసు రూల్స్ లేకపోవడం వలన 4,200 జూనియర్ లెక్చరర్ పోస్టులు, స్కూల్ అసిస్టేంట్ నుంచి జూనియర్ లెక్చరర్‌గా ప్రమోషన్ ఇచ్చిన పోస్టులు మొత్తం ఖాళీలు ఉన్నాయి. అంటే 8 వేలలో 4200 పోస్టులు ఖాళీలుంటే, జూనియర్ కాలేజేస్ ఎట్లా నడుస్తున్నాయి అధ్యక్షా. ఎంత వెయిటేజ్ ఇస్తే మాత్రం వాళ్లు ఎట్లా పరీక్షలు రాస్తారు. ఇది వాస్తవంగా పోస్టులు భర్తీ చేస్తే తప్పా, విద్యావిదానం బాగుపడదు, దాని పై చర్య తీసుకోవాలి.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావుః అధ్యక్షా, మా క్వశ్చన్‌కి మంత్రిగారి దగ్గరనుండి సమాధానం రాలేదు. విద్యార్థులకు 70 శాతం మార్కులు తెచ్చుకోవడమే కష్టమైపోయింది, 80 శాతంగా పెంచి అది ఉంటేనే మీకు కోచింగ్ అంటే కష్టమైపోతుంది.

శ్రీ ఆర్.చంగారెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు అటువంటి అవకాశం లేదుగాని, We will examine it.

## కోళ్ల పరిశ్రమపై బర్డ్‌ఫ్లూ ప్రభావం

ప్రశ్న నెం.175(1346)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి, శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీమతి మసాల పద్మజ:

గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) పశ్చిమ బెంగాల్‌లో బర్డ్‌ఫ్లూ వ్యాధి కారణంగా మన రాష్ట్రంలో కోళ్ల పరిశ్రమకు వాటిల్లిన నష్టమెంతః

ఆ) గతంలో మహారాష్ట్ర రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వ్యాపించిన కారణంగా మన రాష్ట్రంలోని కోళ్ల పరిశ్రమకు రూ.2000 కోట్ల నష్టం వాటిల్లిన విషయం వాస్తవమేనాః

ఇ) మన రాష్ట్రంలో ఆ వ్యాధి వ్యాపించకుండా ఉండడానికి తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలేమిటి?

గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ (శ్రీ మండలి బుద్ద ప్రసాద్)

అ) జనవరి 15, 2008 నుండి ఫిబ్రవరి 15, 2008 వరకు 30 రోజుల్లో అంచనా వేసిన నష్టం రూ.210 కోట్లుగా వుందని ఆంధ్రప్రదేశ్ కోళ్ల పరిశ్రమ సమాఖ్య తెలియజేసింది.

ఆ) లేదండీ 19.2.2006 నుండి ఏప్రిల్, 2006 చివరినాటికి (70 రోజులు) అంచనావేసిన నష్టం రూ.700 కోట్లని ఆంధ్రప్రదేశ్ కోళ్ల పరిశ్రమ సమాఖ్య తెలియజేసింది.

ఇ) పశుసంవర్ధన శాఖ గత నాలుగు సంవత్సరాలు, అంటే 2004-05 నుండి 2007-08లో 20-2-2008 వరకు క్రమం తప్పకుండా తనిఖీలు, సెరోమానటరింగ్ చేస్తూ, కోళ్ల ఫారాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నది. 16,963 సెరా మచ్చులను సేకరించి, భోపాల్‌లోని హై సెక్యూరిటీ డిసీజ్ లేబరేటరీ (హెచ్ఎస్‌డిఎల్) కి, బెంగుళూరులోని సదరన్ రీజనల్ డిసిజ్ డయగ్నిస్టిక్ లేబరేటరీలకు పంపడం జరిగింది. బర్డ్ ఫ్లూకు నెగిటీవ్‌గా కనుగొనడమయింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలోకి బర్డ్ ఫ్లూ వైరస్ ప్రవేశాన్ని నివారించడానికి గాను అవసరమయిన ముందు జాగ్రత్తగా బయో-సెక్యూరిటీ చర్యలను తీసుకోవడానికి కోళ్ల ఫారాల ప్రతినిధులు, కోళ్ల పరిశ్రమలకు చెందిన వ్యక్తులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం ద్వారా అప్రమత్తం చేసింది.

మనం ఇతర రాష్ట్రాల నుండి పౌల్ట్రీ ఉత్పత్తులను దిగుమతి చేసుకోము. కోళ్లు, గ్రుడ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుండి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం, బర్డ్‌ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందడానికి కారణాలలో ఒకటిగా వున్న వలస పక్షులు ఆంధ్రప్రదేశ్ నుండి జనవరి, ఫిబ్రవరి నెల నుండి తిరిగి వెళ్లిపోతూ వుంటాయి కనుక రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ ప్రవేశించే అవకాశం లేదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, బర్డ్‌ఫ్లూ వ్యాధి నిర్ధారణ కోసం సీరంను కలెక్ట్‌చేసి వాటి టెస్టింగ్ కోసం హైసెక్యూరిటీ డిసీజ్ లేబరేటరీ భోపాల్‌కిగాని, సదరన్ రీజినల్ డిసీజ్ డయాగ్నిస్టిక్ లేబరేటరీ, బెంగుళూరుకిగాని, పంపవలసివస్తుందని మంత్రిగారు చెప్పారు. ఇది చాలా వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. కాబట్టి, ఇటువంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానము కలిగిన లేబొరేట్రీని హైదరాబాద్‌లో ఏర్పాటుచేసే ఆలోచన ప్రభుత్వం ఏమైనా చేస్తావుందా?

రెండవది, మంత్రిగారి సమాధానంలోనే, రు.210 కోట్ల నష్టంవచ్చింది. దాదాపు ఆంధ్రప్రదేశ్‌లో అయిదు లక్షల కుంటుంబాలు ఉన్నాయి. రైతులకు ఎగుమతులు నిలిచిపోయాయి. ఎగ్ రేట్స్ గణనీయంగా పడిపోయాయి. ఈ రైతులను ఆదుకొనేదానికి, పౌల్ట్రీ కార్పోరేషన్ ద్వారా గాని, నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ ద్వారా గాని, ఈ పౌల్ట్రీ యజమానులకు, ఫీడింగ్‌లో సబ్సిడీ ఇచ్చే అవకాశం వుందా? అదేవిధంగా, నష్టపోయిన రైతులకు విరివిగా బ్యాంకుల ద్వారా ఋణాలు ఇప్పించేందుకు ప్రభుత్వం ఏమైనా చేస్తోందా? బర్డ్ ఫ్లూ వ్యాధి వస్తే దాని నివారణకు కావలసిన డ్రగ్స్, యాంటీబైటిక్స్‌గాని, కావలసిన గ్లౌజ్‌లుగాని, మాస్కులుగాని, ఇటువంటివన్నీ సఫీషియంట్‌గా ప్రభుత్వం యొక్క అందుబాటులో ఉన్నాయా? తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ చేరుపల్లి శీతారాములుః అధ్యక్షా, ప్రభుత్వం వారు చెపుతున్న లెక్క రు.210 కోట్లు అంటున్నారు. కాని రోజు సుమారు రు.5 కోట్ల నష్టం జరుగుతున్నదని రైతులు చెపుతున్నారు. దీనికి సంబంధించి రైతును ఆదుకోవడానికి ప్రభుత్వం వైపునుంచి, ఈ సోయాబీన్ మన అవసరాలకు సరపడా ఉంచుకొని, ఎక్స్‌పోర్ట్ చేస్తారా? లేకపోతే ఎక్స్‌పోర్టు చేయడం పేరుమీద మన అవసరాలను

విస్మరించి వ్యవహరిస్తారా? ఈ విషయం ప్రభుత్వం వైపునుంచి సమాధానం రావలసిన అవసరం వుంది. అదేవిధంగా, ప్రతి హాస్టల్‌లో వారానికి రెండు కోడిగ్రుడ్లు విద్యార్థులకు ఇవ్వాలనేది ప్రభుత్వం నిర్ణయించింది. సభ్యులు నాలుగు, అయిదు అంటున్నారు, కాని అక్కడ ఒక్కటి కూడా ఇస్తున్నారో లేదో ఆ విషయం వేరే వుంది. ఆ విధంగా విద్యార్థుల కోసం హాస్టల్స్‌కి కోడిగ్రుడ్లు సప్లైచేయడం ద్వారా ఈ పరిశ్రమను ఆదుకొనే అవకాశం ఏమైనా ఉందా?

శ్రీ యం.బుద్ద ప్రసాద్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లె రఘునాథ రెడ్డిగారు అడిగినట్లు. కోళ్లకు సంబంధించిన రక్తనాళాలను సేకరించి భోపాల్‌లోని హైసెక్యూరిటీ డిసీజ్ లేబరేటరీకి గాని, బెంగుళూరులోని సదరన్ రీజనల్ డిసీజ్ డయాగ్నిస్టిక్ లేబరేటరీకి గాని పంపించే కార్యక్రమం చేస్తున్నాం. కాని ముఖ్యమంత్రిగారి ఆదేశానుసారం, హైదరాబాద్‌లో ఒక లేబరేటరీ, విజయవాడలో ఒక లేబరేటరీ పెట్టే కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఉందని నేను తెలియజేస్తున్నాను.

రెండవది, 2006వ సంవత్సరంలో మహారాష్ట్రలో బర్డ్‌ఫ్లూ సోకినప్పుడు భయాందోళనల వల్ల కోడిగ్రుడ్లు, కోడి మాంసం తినడం తక్కువైంది. దీనివల్ల మన రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ లేనప్పటికీ వ్యాపార రిత్యా కోళ్ల పరిశ్రమకు గట్టి దెబ్బే తగిలింది. అట్టి కోళ్ల పరిశ్రమను పునరుద్దరించుటకు 1,18,900 టన్నుల మొక్క జొన్నను సబ్సిడీ పై ఇవ్వడమేకాకుండా, కోళ్ల ఫారాలకు 4 శాతం వడ్డీ రాయితీ, రుణాల రీ-షెడ్యూలింగ్, రుణాల వసూలుపై మారిటోరియం వంటి సహాయక చర్యలు కూడా చేపట్టడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి శీతారాములుః అధ్యక్షా, మన అవసరాలను దృష్టిలో పెట్టుకొని, ఎగుమతి చేస్తున్నామని వాళ్లు చెపుతున్నారు. దాని వల్ల షార్టేజి ఏర్పడుతుంది, సోయాబీన్ పోయిన సంవత్సరం టన్ను రు.9,500 ఉంటే, ఇప్పుడు రు.17 వేలు ఉన్నది. రైతులకు ధర ఇవ్వండి, కోళ్ల పరిశ్రమకు సబ్సిడీ ఇవ్వండి లేకపోతే రూ.9500 నుండి రు.17 వేలకు ధర పెరిగింది, ఎక్స్‌పోర్టు చేస్తున్నారు.

శ్రీ యం. బుద్ద ప్రసాద్ః అధ్యక్షా, సోయబీన్, మొక్కజొన్న ఎగుమతుల్ని నియంత్రించవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఎందుకంటే, భారతదేశంలో మన రాష్ట్రం కోళ్ల ఉత్పత్తుల్లో అగ్రస్థానంలో ఉంది. ప్రతి రోజు మన రాష్ట్రంలో 5.5 కోట్ల కోడిగ్రుడ్లు, మరియు ప్రతినెల రెండు కోట్ల బోయిలర్స్ మాంసం కోళ్లు ఉత్పత్తి అవుతున్నాయి. దాదాపు ప్రతి రోజు మూడు కోట్ల గ్రుడ్లు మరియు ప్రతి వారం 25 లక్షల గ్రుడ్లు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నాం. అలాగే ఇందాక గౌరవ మంత్రిగారు చెప్పనట్లు మధ్యాహ్న భోజన పథకంలో ప్రస్తుతం రెండు కోడి గ్రుడ్లు ఉపయోగిస్తున్నారు. అట్లాగే ప్రతి హాస్టల్‌లో కూడా వారానికి నాలుగు రోజులపాటు కోడిగ్రుడ్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. అయితే ఇటీవల ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌ని మధ్యాహ్న భోజన పథకంలో రెట్టింపుచేయాలని కూడా మేము కోరడం జరిగింది.

ఉ. 10.50

### కంట్రీబ్యూటరీ పింఛను పథకం

ప్రశ్న నెం . 177 (998)

సర్వశ్రీ ఎం.వి.ఎస్.శర్మ, చుక్కా రామయ్య, డా.కె.నాగేశ్వర్, దాచూరి రామిరెడ్డి, బాలసుబ్రమ్యం విటపు.

**గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:**

అ) కంట్రిబ్యూటరీ పింఛను పథకం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల నుండి వేతనం + డిఎలో 10 శాతం మినహాయిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఇందుకు సమానమైన 10 శాతం మ్యాచింగ్ మొత్తాన్ని ప్రభుత్వం జమచేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) ఉద్యోగులకు ఏ వైనా అకౌంటు నెంబర్లు కేటాయించారా?

ఈ) మినహాయించిన మొత్తాన్ని ఏ అకౌంటుకు జమ చేస్తున్నారు?

ఉ) ఈ మొత్తానికి రక్షణ కల్పించడానికి తీసుకున్న చర్యలేమిటి?

### ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య)

అ ) అవునండి. కంట్రిబ్యూటరీ పింఛను పథకం నిమిత్తం 192004 తరువాత నియమించబడిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుంచి మూలవేతనం + డిఎ లో 10 శాతం మొత్తాన్ని మినహాయించడమవుతున్నది .

ఆ) ఉద్యోగుల చందాకు 10 శాతం మ్యాచింగ్ మొత్తాన్ని కలిపే ప్రక్రియ ప్రభుత్వ పరిశీలనలో వుంది .

ఇ) అవునండీ. సంబంధిత ఉద్యోగులకు ఇండెక్స్ నెంబర్లను కేటాయించడమవుతున్నది.

ఈ) ఉద్యోగస్తుల నుండి మినహాయించిన మొత్తాన్ని పబ్లిక్ అకౌంట్ క్రింద వడ్డీ గల డిపాజిట్లలో జమ చేయడమవుతున్నది .

ఉ)ఈ మొత్తాలను ప్రభుత్వ ఖాతాలో జమ చేయడమవుతుంది . అందుచేత అవి భద్రంగా వుంటాయి.

శ్రీ చుక్కా రామయ్య: రికవర్ చేసిన అమౌంటు ప్రభుత్వం యొక్క కాంట్రిబ్యూషన్‌లో కలిపి ఈ రెండింటి మీద ఇంట్రస్ట్ కాలిక్యులేట్ చేస్తారా అని అడుగుతున్నాను?

డా కె. నాగేశ్వర్: అధ్యక్షా, ఈ కాంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్ చట్టం కేంద్రంలో కాలేదు, రాష్ట్రంలో కాలేదు. ఎక్కడా చట్టం కాకుండా ప్రభుత్వం ఏ అధికారాలతోని ఉద్యోగుల దగ్గర నుంచి ప్రభుత్వం ఈ 10 శాతం కట్ చేస్తుంది? (2) 10 శాతం కట్ చేసినప్పుడు దానిపైన ప్రభుత్వ ఖాతాలో జమ అయితే దానిపైన ఆదాయం రాదు. ఆదాయం రానప్పుడు రేపు పెన్షన్ ఫండ్‌లో అప్రిషియేషన్ ఎలా వస్తుంది, ఉద్యోగుల యొక్క ప్రయోజనాలు ఎలా కాపాడబడతాయి? (3) ఈ ఉద్యోగ సంఘాలంతా దీన్ని వ్యతిరేకిస్తున్నాయి, ప్రభుత్వం ఎవర్ని సంప్రదించకుండా ఏకపక్షంగా ఈ పథకాన్ని ఎందుకు చేస్తున్నాయి. ఇవి ప్రభుత్వానికి ఏమైనా లాభమా? మీరు ఇవ్వాళ ఆలోచించండి ప్రభుత్వం 10 శాతం కట్టవలసి వుంటుంది, పరిశీలిస్తామని మంత్రిగారు చెప్పారు. ప్రభుత్వం పది శాతం కట్టి అటు ప్రభుత్వానికీ లాభం లేదు ఇటు ఉద్యోగులకూ లాభం లేదు మధ్యలో ఎవరికో ప్రయివేట్ ఫండ్ మేనేజర్‌లకు లాభం వచ్చేటటువంటి రీతిలో ఈ పథకాన్ని ఎందుకు అమలు చేయాలి?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, పెద్దలు చుక్కా రామయ్య గారు అడిగారు మీరు డబ్బు మీద ఇంట్రస్ట్ కూడా ఇస్తారా అని, తప్పకుండా ఇంట్రస్ట్ ఇస్తారు. నాగేశ్వర్ గారు రెండు మూడు మాటలు చెప్పారు ఒకటి కేంద్ర ప్రభుత్వం చట్టం చేయలేదు . మన రాష్ట్రమే చట్టం చేసి తొందర పడుతున్నారు. దీని వల్ల ఉద్యోగులకు ప్రయోజనం లేదు, ప్రభుత్వానికీ ప్రయోజనం లేదు ఎవరికో ఫండ్ మేనేజర్స్‌కో మధ్యలో ఎవరికైనా లాభం వస్తుందని అన్నారు . దీనికి సంబంధించినటువంటి వివరాలు కొన్ని వివరించవలసి వస్తుంది. అందరికీ తెలుసు 2008-2009 లో మనం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో పెన్షన్స్ క్రింద 4,986 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేయడం జరిగింది . 1993-1994లో ఆర్థికశాఖ మంత్రిగా మేము ఆ సంవత్సరం కూడా బడ్జెట్ ప్రవేశపెట్టాం. ఆ రోజున 509,50,00,000/ మాత్రమే పెన్షన్స్ క్రింద ప్రొవిజన్ పెట్టాం . ఈ సంవత్సరం 4,986 కోట్లు 2008-2009కి పెట్టవలసి వచ్చింది . అయితే దేశం మొత్తం మీద ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం 2001 లోనే ఒక ఆలోచన చేశారు. మేం ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చినటువంటి వ్యవహారం కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లు చాలా దీర్ఘంగా ఆలోచించి ఈ పెన్షన్ స్కీం పెట్టి సంవత్సరాలు కాదు సంవత్సరం . రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి దానికి ఇవ్వ వలసిన డబ్బును ప్రక్కన పెట్టి ఉద్యోగి ఇచ్చేటటువంటి కంట్రిబ్యూషన్ 10 శాతం + డిఎ, ప్రభుత్వం ఇచ్చే ఈక్వల్ అమౌంట్ ఇస్తే ఈ రెండూ కలిపి ఉద్యోగికి మూడు రకాల ఆప్షన్స్ వున్నాయి. బాగా బెనిఫీషియరీగా ఉండేటటువంటి ఆప్షన్, ఆప్షన్ నెం . 1,2,3 అని ఉన్నాయి. వాటిలో ఉద్యోగి తనముందే నాకు ఈ పెన్షన్ స్కీం కావాలి, 1 కావాలి, 2 కావాలి అని అడిగితే అది అంగీకారం ప్రకారం చేయడానికి నిర్ణయం జరిగింది . మన రాష్ట్రంలో 1.9.2004 నుంచి అమలులో ఉంది . ఇప్పటి వరకు మన రాష్ట్రంలో నియమించబడిన ఉద్యోగులు 33,523 మంది ఈ స్కీంలో చేరి ఉన్నారు . అంటే కొత్తగా అపాయింట్ అయిన వారికే వర్తిస్తుంది కాబట్టి . దీంట్లో రెండు రకాలు ఉన్నాయి. ఉన్నతమైనటువంటి ఉద్యోగులుగా ఉండి జీతాలు తీసుకునే వారికి ఈ ఫండ్ అకౌంట్స్ అన్నీ కూడా ఏజీ ఆఫీసులోనే మెయింటైన్ చేస్తారు. నంబర్లు ఇవ్వడం ఇండివిజువల్స్‌కి ఏజీ ఆఫీస్ వరకు వచ్చేసాయి . కానీ క్రింద స్థాయిలో ఉన్నటువంటివి డైరెక్టుగా ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ వాళ్లు మెయింటైన్ చేయాలి. వాళ్లనుంచి ఇంకా రీకన్సిలియేషన్ స్టేట్‌మెంటు రాలేదు . అది ప్రాసెస్‌లో ఉంది. త్వరలోనే దీంట్లో ఎలాంటి లోపం లేకుండా అందరికీ నంబర్లు ఇవ్వడం ఒకటి , రెండు ఇప్పుడు వారి తాలూకు డబ్బు ప్రభుత్వ ఖజానాలో ఉంటే ఇంట్రస్ట్ రాదు అని ఎవరో అన్నట్టున్నారు, ఇంట్రస్ట్

ఉంటుంది, ఇంట్రస్ట్ లేనటువంటి ఖాతా కాదు, ఇంట్రస్ట్ ఇచ్చే ఖాతాలో ఉంది, ప్రభుత్వం దగ్గర ఉంది కాబట్టి సంపూర్ణమైన భద్రత ఉంటుంది . ఇవి దేశం మొత్తం మీద చేస్తున్నటువంటి అనేకమైనటువంటి నూతన ఆలోచనలో ఇది కూడా ఒకటి . నేను మనవి చేసినట్టుగానే ఆక్చువల్ ప్రెడిక్షన్స్ వస్తే ఇంకా పెరుగుతాయి. ఒక రోజున పెన్షన్ అమౌంట్ దాదాపు ఆనాటి ఉద్యోగులు ఒక 20 సంవత్సరాల తర్వాత లెక్కలేస్తే ఉద్యోగుల జీతభత్యాల పేమెంటు ఎంత ఉంటుందో పెన్షన్ కూడా అందకు చేరేట్లుగా ఉంది . అందువల్ల ఇవన్నీ కూడా ఈ ప్రాజెక్షన్ చూసి ఎక్స్‌పర్ట్స్ అందరూ 2001 2002 బడ్జెట్‌లోనే కేంద్ర ప్రభుత్వంలో ఆనాడు ఎన్‌డీఏ గవర్నమెంటు ఉంది. వారు బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు, కంటిన్యూవస్ ఎక్సర్‌సైజు జరిగింది, *వరికి 2004 సెప్టెంబరు 1వ తేదీనుండి* మనం అమలులోకి తీసుకు వచ్చాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, ప్రధాన మంత్రి దగ్గర మన ముఖ్యమంత్రిగారు పాల్గొనే సమావేశాలలో మన రోశయ్య గారిని పంపారు . రోశయ్య గారు కేంద్రంలో ప్రధాన మంత్రి సమావేశంలో ఈ ఇస్యూపైన పాల్గొన్నారు, అక్కడ కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నదని చెప్పడం జరిగింది. దీని వల్ల ఎంత నష్టం జరుగుతుందంటే కేవలం పెన్షన్ కొరకు జీతం తక్కువైనా సరే ప్రభుత్వ ఉద్యోగం పెన్షన్ కొరకు జాయిన్ అవునారు. ఇవ్వాళ మంత్రిగారు డిఎకు ఇంట్రస్ట్ వస్తుంది అది అంటున్నారు. అది ఆయన జీతంలో ఆయన జీతం కట్‌జేసి మీరు పెన్షన్ ఇచ్చే సిస్టం ఏమిటి . ప్రపంచ బ్యాంకు కండీషన్ పెడితే భారతదేశంలోని రాష్ట్రాల ప్రజలందరు గురి అవుతున్నారు, ఇది మంచి పద్ధతి కాదు . రెండవది మాకు చెప్పిందేమిటంటే 10 శాతం కలిపి ఇది ఎక్కడ పెడతారు అంటే షేర్లలో పెడతారు అని చెప్పారు. షేర్లలో నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు, మరి 33 సంవత్సరాల తర్వాత అడగడానికి రోశయ్యగారు ఉండరు, ఇవ్వడానికి రాజశేఖర్‌రెడ్డిగారు ఉండరు, మరి అడగడానికి మేమూ ఉండము, మరి ఎవరు గ్యారంటీ ఇస్తారు దీనికి .

మిస్టర్ ఛైర్మన్: హౌజ్ వుంటుంది.

శ్రీ పి. సుబ్బారెడ్డి: అధ్యక్షా, మీద్వారా గౌరవ ఆర్థిక మంత్రిగారిని ఒక పాయింట్ అడుగుతున్నాను, 2002-2003 లో ఈ రాష్ట్రంలో దాదాపు 60 వేల మంది అప్రెంటిస్‌షిప్ టీచర్స్‌ను మనం తీసుకోవడం జరిగింది . 17.10.2004 న రెగ్యులర్ చేశామని ముఖ్యమంత్రిగా కూడా ఆ సర్వీసెస్ కౌంట్ చేస్తూ ఈ మధ్యనే జీఓ కూడా విడుదల చేయడం జరిగింది. దయచేసి 20022003 లో అపాయింట్ అయినటువంటి అప్రెంటిస్‌షిప్ టీచర్లకు ఈ పాత పెన్షన్ విధానంలోకి తీసుకువచ్చేటటువంటి ఫైల్ మీ దగ్గరకు వచ్చింది, దయచేసి దాని మీద స్పందించాల్సిందిగా కోరుతున్నాను.

డా.కె. నాగేశ్వర్: అధ్యక్షా, నేను అడిగిన ఫండమెంటల్ క్వశ్చన్ రాష్ట్రం చట్టం చేయకుండా, కేంద్రం చట్టం చేయకుండా ప్రభుత్వం ఏ నిబంధనల ప్రకారం, ఏ చట్టం ప్రకారం కట్ చేస్తుంది? దానికి సమాధానం లేదు.

రెండవది ఇవ్వాళ పాత పెన్షన్ కన్నా ఇది ఉద్యోగులకు లాభం అనే ఆంగిల్‌లో ప్రభుత్వం చెప్తూంది. అందువల్ల పాత పెన్షన్ తీసుకుంటారా, కంట్రిబ్యూటరీ పెన్షన్ తీసుకుంటారా అని ఆప్షన్ ఇవ్వండి. కంట్రిబ్యూషన్ పెన్షన్ తీసుకుంటామనుకుంటే అలాగే ఇవ్వండి, ఆ రకంగా ఆప్షన్ ఉద్యోగులకు ఇస్తారా ?

మూడవది మీరు ఏమైనా ఎక్సర్‌సైజ్ చేశారా ఇప్పుడు మంత్రిగారు చెప్పారు నేనొప్పుకుంటాను, పెన్షన్ల భారం పెరుగుతుంది. కానీ 10 శాతం ఇవ్వాళ ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం జమచేయాల్సిన 10 శాతం కనుక తీసి పక్కకు పెడితే ఈ భారాన్ని ఈజీగా తట్టుకోవచ్చు . ఒక ఉద్యోగి డిప్యూటేషన్‌లో ఉంటే 78 తం ఆ పేరెంట్ ఆర్గనైజేషన్ నుంచి తీసుకుంటారు. అందువల్ల మీరు ఏదైనా ప్రభుత్వం లెక్కలతోని చెబుతుందా, నేదు చెబుతాను 10 శాతం కనుక ప్రభుత్వం కంట్రిబ్యూట్ చేస్తే దాన్ని ఉద్యోగి దగ్గరకెళ్లి తీసుకోవలసిన అవసరం లేకుండానే దాన్నొక ఫండ్‌గా ఏర్పాటు చేస్తే ఖచ్చితంగా ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వొచ్చు. అందుకే నేను అనేది ప్రభుత్వం కూడా లాభం లేదు అని . తర్వాత దీన్ని స్పెక్యులేటివ్ ఫండ్స్ వైపు మరలిస్తారా ? ప్రభుత్వ ఖాతాను ఉంచుకుంటారా ఎందుకంటే పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంటు అథారిటీ ఆక్ట్ ప్రకారం దీన్ని షేర్ మార్కెట్‌కి తరలిస్తారు, అప్పుడు ఇవి స్పెక్యులేటివ్ ఇన్‌వెస్టుమెంటుగా మారి పెన్షన్ అనే సామాజిక పద్ధతి ఈరోజు ప్రమాదంలో పడే అవకాశం ఉంది . ఎన్‌డీఏ ప్రభుత్వ పాపాన్ని రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎందుకు మోయలేదు .

ఉ. 11.00

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు చేయలేదు. ఆ యన్.డి.ఏ. పాపాన్ని మీరెందుకు మూట కట్టుకుంటున్నారో మాకు అర్థం కావటం లేదు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, ఇది ఒక ప్రశ్నకు జవాబు. నాగేశ్వర్ గారు ఒక సిద్ధాంతపరమైనటువంటి చర్చ మొదలు పెట్టారు. వెనక్కుపోయి, అసలు ఏదో యన్.డి.ఏ. గవర్నమెంటు చేసిన పాపం మీరెందుకు మూట కట్టుకుంటారు. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు చేయలేదు, మీరెందుకు కట్టుకుంటారు. అధ్యక్షా, ఇది కంటిన్యూయస్‌గా గవర్నమెంటు నడుస్తుంది. నేను చెప్పింది 2001-02 బడ్జెటులో ఆనాడు ఆర్థిక శాఖా మంత్రి గా వున్నటువంటి వారు చేసిన ప్రతిపాదన.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: లేదు, లేదు నా మాట వినండి. నేను చట్టమని అనలేదు. దాన్ని దృష్టిలో పెట్టుకుని తరువాత జరిగినటువంటి చర్చల ద్వారా జరిగింది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు జి.ఓ.యం .యస్. నెంబరు: 653 తేది. 22.09.2004న ఈ జి.ఓ. విడుదల అయ్యింది. ఈ జి.ఓ. ప్రకారం మనం అమలు చేస్తున్నాం . ఉద్యోగులకు నాగేశ్వర్ గారు ఇంకొక మాట అడిగారు. ఉద్యోగస్తులను పాత పెన్షన్ స్కీము క్రింద తీసుకుంటారా. క్రొత్త పెన్షన్ స్కీము క్రింద మీరు ఆప్ట్ చేసుకుంటారా అని, ఆప్షన్ అడుగుతారా అని, అడిగే అవకాశం వుందా అని. అలాంటి అవకాశం లేదు. 1.9.2004 నుంచి ఉద్యోగులుగా నియామకం అయ్యే వారికి క్రొత్త పెన్షన్ పథకం అమలులోకి వస్తుంది. దీంట్లో మూడు ఆప్షన్‌లు ఇచ్చారు. 1) State Bank of India Fund Managers, 2) Unit Trust of India, 3) Life Insurance Corporation for making investment of

pension fund. ఈ పెన్షన్ ఫండును షేర్‌లో పెడతారా, ఎట్లా అంటే individual employee తన ఆప్షన్ ఇస్తాడు. నాకు ఇదిగో ఈ ఫండ్ మేనేజరుకు ఇవ్వాలి అని. ఆ ఫండ్ మేనేజరు దగ్గర different schemes వున్నాయి. For the pension fund, there are three investment strategies would be available for new entries entrance i.e., 1st plan would imply predominant investment in fixed income instruments. Some investment in equity. second plan will imply greater investment in equity and some investment in fixed income instruments and third plan will imply almost equal investment in fixed income and equity. ఈ మూడు ఆప్షన్స్‌లో కేంద్రం లో వున్నటువంటి వారు కూడా సుదీర్ఘంగా ఆలోచించి ప్రభుత్వానికి డబ్బు ఎక్కడో పెట్టడమే కాదు. ఉద్యోగుల భద్రతను భవిష్యత్తులో వారికి మోసం జరుగకుండా ఉండే నిమిత్తమే ఇలాంటి పథకాలు పెట్టి ఫండ్ మేనేజర్లుగా వీళ్లను పెట్టారు. అమోంట్స్‌ను మాత్రం ఇక్కడ రాష్ట్రంలో ఉన్నతోద్యోగులందరికి ఒక స్థాయి పైన వున్న వారికి ఏ.జి. ఆఫీసు మెయింటెనెన్స్ చేస్తుంది. వారి ద్వారా మేము స్టేటు గవర్నమెంటు ఈక్వల్ కంట్రిబ్యూషన్ ఇవ్వాలి. అది ఆటోమేటిక్‌గా ఏ.జి.ఆఫీసులో ఎంప్లాయిస్ దగ్గర నుంచి ఎంత వస్తుందో ఈక్వల్ అమోంటును వారు డెబిట్ చేస్తారు. అడ్జస్టు అవుతుంది. కనుక గవర్నమెంటు పే చేయకపోవడం కాని, తన బాధ్యతను ఉద్యోగులు తీసుకుని అక్కడ పెట్టడం కాని ఏది వుండదు. ఉద్యోగులు ప్రస్తుతం అందరికి నెంబర్లు రాలేదు కాబట్టి ఆ నెంబర్లు వచ్చేంత వరకు కూడా భద్రంగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా లో వున్నది. దానికి ఇంటరెస్టు పే చేయడం జరుగుతుంది. తరువాత మోహన్ రెడ్డి గారు ఒక మాట అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక జి.ఓ. ఇచ్చిన తరువాత, దానిమీద రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత వుంటుంది.

డా.కె. నాగేశ్వర్: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రే గ్యారెంటి ఇవ్వలేమని చెప్పాడు, అధ్యక్షా.

శ్రీ కె.రోశయ్య: ఆయన చెబితే, నేనేం చెప్పేది. నేను చెప్పడం లేదు. నేను రాష్ట్ర ప్రభుత్వం తరుపున మేము జి. ఓ. ఇచ్చాం . ఆ రకమైనటువంటి గ్యారెంటి వుంటుంది. ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా చూచేటటువంటి ప్రభుత్వం ఇది. వారిని వేరే వర్గంగా చూచే వాళ్లం కాదు. వాళ్లకు కావలిసిన సదుపాయాలు కల్పించడం గాని, వారి భద్రత విషయంలో గాని, వారికి ఇవ్వవల్సిన ప్రమోషన్ విషయంలో గాని, ఏది వచ్చినా, పి.ఆర్.సి. వేయటంలో గాని, ఇవన్ని కూడా సంప్రదించి ఒకరికొకరు మాట్లాడుకొని శ్రేయోదాయకమైనటువంటి పద్ధతిలో పోతున్నాం . కనుక దీనికి అప్రయెన్సన్స్ అక్కర్లేదు. ఇది ఒకసారి యాక్సెప్టె అయి అమలులోకివచ్చింది. మరల దీన్ని విత్‌డ్రా చేసి, వెనుకకు పోవడమనేటటువంటి ప్రశ్నే లేదు.

డా.కె.నాగేశ్వర్: మీనిజాయితీ మీద నమ్మ కం వుంది. రోశయ్య గారిపైన నమ్మకం వుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి: రోశయ్య గారు మూడు ఆప్షన్స్ ఇచ్చారు. మూడు ఆప్షన్స్ కూడా ఉద్యోగులకు నష్టం సార్.

శ్రీ కె. రోశయ్య: ఒక మాట. మీరు అందరూ ఒకసారి మాట్లాడితే చెప్పలేను. నాగేశ్వర్ గారు మాట్లాడుతున్నారు. వారేమన్నారంటే, ఇదేదో ప్రైవేటు ఆపరేటర్స్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్

ఇండియా ప్రైవేటు కాదు. యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా ప్రైవేటు కాదు. మూడు లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ప్రైవేటు కాదు. అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో వున్నటువంటి వారు కూడా తర్జనభర్జన చేసి, ఎవరు పెట్టుకోవాలి ఫండ్ మేనేజర్లను అని, ఆ ఫండ్ మేనేజర్లను ఒక్కరినే పెట్టకుండా ముగ్గురిని పెట్టి మూడా డిఫరెంట్ ప్లాన్స్ పెట్టారు. అందువల్లే పద్దతుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. ప్రకారంగా ప్రభుత్వోద్యోగుల దగ్గర నుంచి తీసుకున్న డబ్బుతోపాటుగా ఈక్వల్ అమోంట్ పెడుతూ వున్నప్పుడు, ఆ మేనేజ్‌మెంట్‌లో ఏమున్నా పొరపాట్లు జరిగినా ఏది జరిగినా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది.

మిస్టర్ ఛైర్మన్: సెక్సు, క్వశ్చన్, కమలాకర రావు గారు.

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి: 1.9.2004 ప్రక్రియ పెట్టిన దానికన్న ముందు మనం అప్రెంటిస్‌షిప్ టీచర్లను నియమించాం . వాళ్లు పెన్షన్‌ను కోల్పోతున్నారు. కొంచెం వాళ్ల కన్నా కన్‌సిడర్ చేయండిసార్. 1.9.2004 నుంచి మీరు ఏదైతే జి.ఓ.ను ఇచ్చారో, అంతకు ముందు అప్రెంటిస్‌షిప్ టీచర్లు చిన్న జీతంతో ఉద్యోగంలో జాయిన్ అయ్యారు. కనీసం వారికైనా పెన్షన్ వర్తించేవిధంగా వారికైనా న్యాయం చేయండి.

శ్రీ డి.రామిరెడ్డి: మోహన్‌రెడ్డిగారు, సుబ్బారెడ్డి గారు, నేనూ చెప్పేది ఒక్కటే పాయింట్. వారి సర్వీసు అపాయింట్‌మెంటు తేది నుంచి లెక్కిస్తున్నారు. అందువల్ల మీరు 2004 criteria తీసుకోకుండా date of join నుండి ఇస్తే, ఒక బ్యాచ్‌కి న్యాయం జరుగుతుంది. మేము కూడా సంతోషపడతాం .

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: మంత్రి గారు, జి.ఓ. ను చెప్పారు. ఆ జి.ఓ. లోనే స్పష్టంగా వుంది. appointment date is criteria కాబట్టి appointment date 2004, September కన్నా ముందు ఎవరూ నియామకమైన వారు అందరికి కూడా పాత పెన్షన్ విధానం వర్తిస్తున్నట్టుగా స్పష్టంగా వున్నది. మీరు ఇచ్చిన జి.ఓ.లోనే వున్నది సార్. ఆ జి.ఓ.నే అమలు చేయమని కోరుతున్నాం . రెండవది మీరు సమాధానం కూడా చాలా క్లిస్టుగా ఇచ్చారు. ఉద్యోగుల చందాకు పది శాతం మార్జిన్ మొత్తాన్ని కలిపే ప్రక్రియ ప్రభుత్వ పరిశీలనలో వున్నదనేటటువంటి మాట చెబుతున్నారు. ప్రక్రియ ఏమిటి సార్ అది. Already you have given in the G.O.

శ్రీ కె. రోశయ్య: మీలాంటి చాలా సమర్థులు, చాలా తెలివి తేటలు గలవారు వుంటారనే నేను ఇందాక జవాబు చెప్పేటప్పుడే చెప్పా. అది నేను ఎక్స్‌ప్లైన్ చేస్తానని కూడా . సార్. ప్రక్రియ అంటే దీంట్లో అడ్జస్టు అయినటువంటి అమోంట్ కొంత వుంది. కొంత ఇంకా అడ్జస్టు కావల్సినటువంటి అమోంట్ వుంది. ఆ అడ్జస్టు కావల్సినటువంటి అమోంటుకు కారణం ప్రభుత్వం దగ్గర నుంచి డిలేగాని, మరొకటి కాదు. వారికి సెంబర్సు రావాలి. వారికి నంబర్సు రాలేదు. రికగ్నైజ్ చేయమని Director of Treasuries వారికి చెప్పాం . ఇది ప్రాసెస్‌లో వుంది. అందువల్ల నేను ఇది అయిపోయిందని కాదు, కాదు. ఉన్న వాస్తవాలను టెక్నిక్‌గా చెప్పి నేను ఎలాబరేట్ చేసి చెప్పాను నా

జవాబులో. తరువాత ఒకటి మీరు అడిగినటువంటి మాట, సార్, జి.ఓ.లోనే వున్నది అని సుధాకర్ రెడ్డి గారు చెబుతున్నారు. then, there should be no difficulty, G.O. లోనే వుంటే, లేదు, జి.ఓ.లో ఎట్లైనా అర్థం చెప్పడానికి వీలుంటుందేమో నాకు తెలియదు. సపరేట్‌గా మీరు చెప్పినటువంటి మాటను నేను కూడా ఎగ్జామిన్ చేయిస్తాను. ఫైల్ మా దగ్గరకు వచ్చిందన్నాను. I will ask my Department to be careful in this aspect. ఎవరికి అన్యాయం చేయాలనేటటువంటి ఉద్దేశంతో కాని, జి.ఓ.కు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోమని గాని చెప్పను. జి.ఓ.కు అనుగుణంగా, చెప్పిన మాటకు బద్ధులమై వుండి, మాట తప్పకుండా అనుసరించాలి, అలా నిర్ణయం తీసుకొనమని చెబుతాను.

## GAS BASED PRIVATE POWER GENERATION PROJECTS

Q.No. 178 (805)

Sri. B. Kamalaker Rao:

Will the Minister for Energy be pleased to State:

(a) whether the Government has entered in to power purchase agreements with private gas based power generation companies;
(b) if so, the details thereof;
(c) the number of such power projects already started, yet to be started and not generating power to full capacity along with the reasons therefore together with financial loss to State Exchequer; and
(d) whether there is nay proposal to change the power purchase agreemnts and if not, the reasons therefor?

MINISTER FOR ENERGY (SRI MOHD. ALI SHABBIR):

a) Yes Sir,
b) Erstwhile, A.P.State Electricity Board has entered into Power Purchase Agreements with the existing 4 private Gas Based Power Generation Companies during 1996-97 out of which the APTRANSCO has entered into the amended agreement with M/s. Reliance Energy Ltd., in 2003. APTRANSCO entered into Power Purchase Agreement with GVK Extension and amended Agreements with the remaining three upcoming gas based power projects during 2003 which were transferred to the Distribution Companies (AP DISCOMS) during 2005 consequent on Third Transfer Scheme. The details of above said companies are as follows:

1. Existing Power Project: 355 Mega Watts – M/s. Lanco Kondaplli Power Project Limited at Kondapalli near Vijayawada, Krishna District.

   Up-coming Power Projects – 370 Mega Watts Vemagiri Power Generation Limited at Vemagiri, Kadim Mandal, East Godavari District.
2. Existing Power Project – 220 Mega Watts – M/s. Reliance Energy Limited at Samalkot, East Godavari District.

   Up-coming Power Projects : 220 Mega Watts Extension Project of GVK Industries Limited at Jegurupadu, Kadlam Mandal, East Godavari District.

3. Existing Power Project – 216 Mega Watts – M/s. G.V.K.Industries Ltd. At Jegurupadu, East Godavari Distt.

   Up-coming Power Projects – 464 Mega Watts Gautami Power Limited at Peddapuram, East Godavari District.

4. Existing Power Project - 208 Mega Watts – M/s. Spectrum Power Generation Limited at Kakinada, East Godavari District.

   Up-coming Power Projects – 445 Mega Watts, Konaseema EPS Oakwell Power Limited at Devarapalli, Ravulapalem Mandal, East Godavari District.

C) Due to short supply or gas, the existing four power plants are running up to only 69% of their full capacity. The financial loss occurred due to short supply of Gas by M/s. GAIL to these Plants is Rs. 58.22 Crores for the current year 2007-08 (Up to December, 2007)

Construction works of the upcoming projects were already completed and they are not generating power as GAIL is not in a position to supply the required allocations of natural gas to these projects as per the Gas Supply Agreements entered.

As the above projects are not able to start generation of power due to non availability of natural gas, A.P.DISCOMs / Government of Andhra Pradesh have to procure costly power from external sources. The total additional cost to Government of Andhra Pradesh due to external purchase and load curtailment is Rs. 568.58 crores for the year 2006-07, and at Rs. 292.18 crores up to December, 2007 for the year 2007-08.

ఉ. 11.10

దీనిలో ప్రింటింగ్ మిస్టేక్ వచ్చింది. ఇచ్చిన దానిలో రూ.292.18 కోట్లు అని వచ్చింది. అది కరెక్టు కాదు. రూ.1,329 కోట్లు జనవరి వరకూ. ఫిబ్రవరిలో రూ.417 కోట్లు, మార్చిలో రూ.536 కోట్లు ఈ నెలకు ఇచ్చి మొత్తం మార్చి 31 వరకూ రూ.2,282 కోట్లు ఎక్స్‌ట్రా పవర్ పర్చేజింగ్ కింద గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి. ఇస్తుంది.

In case of existing power projects there is no proposal to change power purchase agreements.

In respect of upcoming gas based projects, changes are proposed for amending the power purchase agreements. The power purchase agreement of 370 Mega Watts Vemagiri was amended on 02-05-2007 deleting the alternate fuel provisions in the Power Purchase Agreements. Similar proposals are in progress in respect of 220 Mega Watts GVK Extension, 464 Mega Watts Guatami and 445 Mega Watts Konaseema to avoid payment of fixed charges during the period of non-availability of gas without availing energy.

శ్రీ బి. కమలాకర రావు : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్న whether the Government has entered into power purchase agreements with private gas based power

generation companies? అధ్యక్షా, మొదటి 4 ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో వాటిలో అవకతవకలు జరిగాయని, సిఐడి దర్యాప్తు జరుగుతోందని ఇదివరకు గవర్నమెంటు వారు చెప్పారు. ఆ సిఐడి దర్యాప్తు నివేదిక వచ్చిందా? అధ్యక్షా, వాళ్ల అగ్రిమెంటు ఎలా వుందంటే, ఒక పని యొక్క వ్యయాన్ని బట్టి మనం ధరను నిర్ణయిస్తే, వ్యయం డబుల్ కంటే చాలా ఎక్కువ పెంచి చూపించారు. అది తప్పు. దాని ద్వారా ప్రజలకు ఇస్తున్నాము. ఇది చాలా విచారకరమైన విషయం. దీనిని గురించి ప్రైవేటు కంపెనీలతో నెగోషియేట్ చేసి, అది తప్పు అని చెప్పి, తక్కువ చేసి చూపించాలంటే కూడా వాళ్లు వినలేదు. అగ్రిమెంటు తప్పు అని నిర్ధారించడానికి సిఐడి దర్యాప్తు జరిగింది. అందువల్ల కూలంకషంగా పరిశీలన చేయడానికి హౌస్ కమిటీని వేసే అవకాశం ఉందా అని అడుగుతున్నాను.

SRI MD. ALI SHABBIR: Whether the Government has entered into power purchase agreements with private gas based power generation companies? డీటెయిల్సు ఇచ్చాము. Any proposal to change అంటే ఛేంజ్ జరిగింది తర్వాత, 2003 లో. తర్వాత ఇప్పుడున్న న్యూ పవర్ పర్చేజ్ ప్రకారం as per the agreement of Government of A.P., nearly Rs. 1,050 crores per year కట్టాలి, ఫిక్స్డ్ కాస్ట్. పవర్ తీసుకోకుండానే కట్టాలి. గత ప్రభుత్వంలో అగ్రిమెంటు ఎలా చేశారంటే, గ్యాస్‌ను గెయిల్ సప్లయి చేస్తుంది. ఓఎన్‌జిసి పర్చేజ్ చేసింది. Supplier is GAIL. కాని, గత ప్రభుత్వంలో తెలిసో తెలియకో చేశారు. గెయిల్‌తో అగ్రిమెంట్ చేశారు. As per the Agreement 2005 లో జనరేషన్‌కి వచ్చేశారు. కాని అగ్రిమెంటులో ఏముంది? పర్చేజర్ ప్రొడ్యూస్ చేయకపోతే నేను ఎక్కడ సప్లయి చేయాలి అని గేల్ అంటున్నారు. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మీటింగ్సు జరిపేక, గౌరవ ముఖ్యమంత్రి గారు ఫైనాన్సు మినిస్టరుతో ఒక కమిటీ వేశారు. దానిలో ఆ కంపెనీ వాళ్లను పిలిచి అడగటం, ఓఎన్‌జిసి వారు గ్యాస్ సప్లయి చేయలేదు. ఉన్న దానికి 60 శాతం సప్లయి చేసింది. 40% ఎగ్జిస్టింగ్‌కి లేదు. కొత్త ప్లాన్సుకి అసలే లేదు. మీరు కూడా ఈ రాష్ట్రానికి సంబంధించిన కంపెనీస్‌గా ఉన్నారు కాబట్టి, గ్యాస్ ఉత్పత్తి చేయకుండా, కరెంటు ప్రొడ్యూస్ చేయకుండా డబ్బు ఫిక్స్‌డ్ కాస్టు అడగటం మంచిది కాదు అని చెప్పి, దాని తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు, ఫైనాన్సు మినిస్టరు గారు, మేము కంటిన్యూస్‌గా మీటింగ్సు పెట్టి వాళ్లకు ఫిక్సుడు కాస్టు ఇవ్వకుండా ఆపగలిగాము. మా ప్రభుత్వంలో చాలా పెద్ద ఎఫర్టు చేసి, రాష్ట్రానికి సుమారు 4 సంవత్సరాల నుంచి రూ.4 వేల కోట్లు ఆదా చేయగలిగాము. భారం తగ్గించాము. ఇప్పుడు అగ్రిమెంటులోకి కంపెనీస్ వచ్చేయి. మీకు ట్రయల్ రన్ అన్నీ ఇస్తాము. కాని ట్రయల్ రన్ అయిపోయాక తక్షణమే మీకు ఫిక్సుడు కాస్టు అంటే ఇవ్వము. డిక్లరేషను మీరు చేయగానే మేము మాత్రం ఫిక్సుడు కాస్టు ఇవ్వము. కొత్త గ్యాస్ వచ్చినపుడు, మీరు కరెంటు ప్రొడ్యూస్ చేసినపుడు అప్పుడే మీకు కాస్టు ఇస్తాము. అప్పటి వరకూ ఇవ్వము అని అగ్రిమెంటు 2006 లో చేసింది. ఈ నెలలో జివికెతో కూడా కంప్లీట్ చేస్తున్నాం.

ఉ. 11.20

మిగిలిన రెండు కంపెనీలు కూడా జి.వి.కె. వారు ఎలా చేస్తున్నారో అలాగే చేస్తామని ముందుకు వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంపై మరో నాలుగు వేల కోట్ల భారం పడేయకుండా విజయవంతంగా వారితో డీల్ చేశాము.

శ్రీ బి. కమలాకరరావు :అధ్యక్షా, పెట్టుబడి వ్యయాన్ని ఎక్కువగా చూపడం, ఇతర అవకతవక లకు పాల్పడ్డ ప్రైవేటు విద్యుత్ కంపెనీలపై సి.ఐ.డి విచారణ పూర్తి అయిందా?

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ : క్వశ్చన్‌లో మీరు డీటేల్స్ ఇవ్వమన్నారు. పవర్ పర్చేజ్ అగ్రి మెంట్ ఏ కంపెనీతో చేశారని అడిగారు. అదే విషయాలు చెపుతాను. నా దగ్గర సమాచారం ఉన్నా, క్వశ్చన్ ఎంత వరకు ఉందో అంతవరకే సమాధానం చెపుతాను.

శ్రీ బి. కమలాకరరావు : పవర్ కంపెనీ అగ్రిమెంట్ విషయాలు కూలంకషంగా చదివి ఆ వివరా లను అందరికి ఇవ్వాలని కోరుతున్నాను. What is the real agreement between the Government and Private Purchase Companies so that you would enlighten the Member.

MR. CHAIRMAN: You pass on the message to Kamalakar.

(అంతరాయం)

Have a meeting with Kamalakar Rao and Nageswararao.

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ : ఒక వేళ సభ్యుడు వచ్చి, ఏ సమాచారం కావాలని అడిగినా అది మా దగ్గర ఉంది. ఇస్తాను. నెట్‌లో కూడా అన్ని డీటేల్స్ అవేలబుల్‌గా ఉన్నాయి. ఇంకా ఎక్కువ వివ రాలు కావాలంటే, సభ్యుడు వ్రాత పూర్వకంగా అడిగితే తప్పకుండా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

MR.CHAIRMAN: You have a meeting with the Minister. Next Question, Q.No.179 Pochimreddy Subbareddy.

**వరకట్నపు చావుల పెరుగుదల**

ప్రశ్న 179 (855).

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి:

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) పాఠశాలల్లో, కళాశాలల్లో అత్యాచారాలు, హత్యలు జరుగుతున విషయం, వరకట్నపు చావులు పెరు గుతున్న విషయం కూడా వాస్తవమేనా ?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకొంటున్న చర్యలేమిటి?

ఇ) గృహ హింస చట్టం గురించి మహిళలలో అవగాహన తీసుకువచ్చేందుకు తీసుకున్న చర్యలేమిటి?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి )

అ) అవునండి.

ఆ) వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

ఇ) గృహ హింస చట్టంలోని 8 వ విభాగపు ఒకటవ ఉప-విభాగం ప్రకారం, జిల్లా మహిళ, శిశు అభ్యుదయం ఏజన్సిలకు చెందిన ఆయా ప్రాజెక్టు డైరెక్టర్లను ప్రతి జిల్లాకు సంరక్షణ అధికారులుగా నియమించడమయింది. 72 ప్రభుత్వేతర సంస్థలను సర్వీసు ప్రొవైడర్లుగా నియమించడమయింది.

(2 ) పోస్టర్లు, కరపత్రాలను స్థానిక భాషలో ముద్రించి, వివిధ స్థాయిలో క్షేత్ర అధికారులకు పంపిణీ చేయడమయింది.

(3) న్యాయ, పోలీసు అధికారులు, ప్రభుత్వేతర సంస్థలకు ప్రమేయం కల్పించి, జిల్లా స్థాయిలో చట్టంపై అవగాహన కల్పించడంలో ప్రాజెక్టు డైరెక్టర్లకు తదుపరి సూచనలను కూడా ఇవ్వడమయింది.

(4) న్యాయ, పోలీసు శాఖల క్రియాశీలక మద్దతుతో అవగాహనను కలిగించేందుకు వర్క్‌షాపులను నిర్వహించడానికి జిల్లాలన్నింటికీ నిధులను విడుదల చేయడమయింది. గృహ హింస చట్టం అమలుపై ప్రఖ్యాత వార్తా పత్రికలన్నీ విస్తృత ప్రచారం చేస్తున్నాయి.

(5) తదనుసారంగా, జిల్లా కలెక్టరు, న్యాయ, పోలీసు శాఖల అధికారులు, పేరుగాంచిన ఎన్జీవోలు, వార్తా పత్రికలు, స్వయం సహాయ గ్రూపులు, స్వయం సిద్ధ గ్రూపులు పాల్గొన్నట్టి మహిళలలో అవగాహనను కల్పించేందుకోసం 2007 సంవత్సరంలో జిల్లా స్థాయి వర్క్‌షాపులు, శిక్షణలను నిర్వహించడవయింది.

★★★

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, 1961లో వరకట్న నిషేధ చట్టం వచ్చినప్పటికి, నేటి వరకు ఎన్ని హత్యలు జరిగాయని నేను అడగడం జరిగింది. దీనిపై ఏమి చర్యలు తీసుకొన్నారో చెప్పాలి. టి.వి. సినిమాల్లో వచ్చిన వికృతమైనటువంటి, స్త్రీలను అవమానకరంగా, ఒక ఆట బొమ్మగా చూపించే సీరియల్స్ విషయమై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటోంది?

శ్రీమతి డా. కె. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చెప్పినట్లు గృహ హింస గురించి మాట్లాడతాను. గృహ హింస క్రింద దాదాపు 1229 కేసులు రిజిస్టరయ్యాయి. అందు178 కేసులు మాత్రమే నేటి వరకు పరిష్కారమయ్యాయి. ఈ కేసుల పరిష్కారానికి సంవత్సరంపైగా పడితే ఈ చట్టం కూడా మిగిలిన చట్టాల్లానే తయారయ్యే అవకాశం ఉంది. త్వరితగతిన కేసులు పూర్తి చేయడానికి రిజొల్యూషన్ తేవాలని కోరుతున్నాను. 23 జిల్లాలకు 23 మంది రక్షక భటులను నియమించడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. ఒక్కో జిల్లాకి ఎంత మంది కౌన్సిలర్స్‌ని అప్పాయింట్ చేయడం జరిగింది. అక్షరాశ్యత తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఈ గృహ హింస నమోదు కాలేదు. వార్తా పత్రికలు, ప్రకటనల వల్ల జరుగుతోందో లేదో కానీ, గ్రామ గ్రామాల్లో వీటి గురించి ఎక్కువ ప్రచారం జరగకపోతే సరైన ఫలితాలు రావు. లిట్రసీ ఎక్కువ లేని చోట ఇది ఎక్కువగా ప్రచారం జరగలేదు. అక్కడ కేసులు

కూడా నమోదు కాలేదు. ఎక్కువ కేసులు కృష్ణా జిల్లాలో నమోదయ్యాయి. ఆ తరువాత హైదారాబాద్‌లో నమోదయ్యాయి. హైదరాబాద్‌లో చదువుకొన్న వారి దగ్గర నుండి మాత్రమే కంప్లైంట్స్ వస్తున్నాయి. కాలేజీలో ర్యాగింగ్ గురించి చెప్పారు. కాలేజీలకు ఆడపిల్లల్ని వంటరిగా పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. వారు చదువుకొంటామని కాలేజీలకు వెళుతున్నప్పుడు,ఈ మగ పిల్లలు నేను ప్రేమిస్తున్నాను, ప్రేమిస్తావా లేదా అని లేకపోతే యాసిడ్ పోస్తాను అని భయపెడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ప్రశ్న వెయండమ్మా.

శ్రీమతి డా. కె. రాజ్యలక్ష్మి : కాలేజీ ప్రారంభంలో ర్యాగింగ్ అంటూ చేస్తారు. కానీ నేడు సంవత్సరం పొడుగునా, ర్యాగింగ్ జరుగుతుంటే దీని పైన ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ రోజు మహిళలపై జరిగే అత్యాచారాలు, వరకట్నపు చావులు నిరోదించడానికి గృహ హింస చట్టాన్ని మనం చేయడం జరిగింది. ప్రతి జిల్లాలో కలక్టర్ అధ్యక్షతన కమిటిని నియమించడం జరిగింది. 'రక్ష' అనే ఎన్.జి.ఓ. సంస్థ ఆధ్వర్యంలో, విద్యాసంస్థల్లో అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించడం, మా శాఖ ద్వారా వారికి ప్రచార సామాగ్రిని సరఫరా చేయడం జరుగుతోంది. బాలికల్లో చైతన్యం కలుగజేయడానికి 'కిశోర్ శక్తి యోజన' క్రింద బాలికా మండళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. చదువు తక్కువగా ఉన్నందువల్ల, వారిలో అవేర్‌నెస్ లేకపోవడం వల్ల, ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని సభ్యులు ఆందోళన చెందుతున్నారు. బాల్య వివాహాలు, మహిళలు, బాలికల ట్రాఫికింగ్, గృహ హింస వారికి కావాల్సిన పౌష్టికత, ఆరోగ్యం వంటి విషయాలు సభ్యులు అడిగారు. కాబట్టే నేను కొంచెం ఎలాబరేట్‌గా చెపుతున్నాను. వరకట్నం, లింగ వివక్ష వంటి సామాజిక అంశాలపై 2007-08 వ సంవత్సరంలో నిర్వహించిన శిబిరాల్లో రెండు లక్షల 57 వేల మంది కౌమార బాలికల్ని చైతన్యవంతం చేయడం జరిగింది. వారికి ట్రైనింగ్ ఇచ్చాము. మహిళలు బాలికలపై నేరాలు జరుగకుండా ఉండేదుకు 31460 కమ్యూనిటీ విజిలెన్స్ గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది. యాంటీ ట్రాఫికింగ్‌ని నిరోధించడానికి ఈ విజిలెన్స్ గ్రూపులు పనిచేస్తున్నాయి. మహిళలు బాలికల రక్షణ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడానికి ప్రభుత్వం అనేక రకాలైన చర్యలు తీసుకొంటున్నది. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా, ప్రతి జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా, న్యాయ గృహ హింస చట్టం పరిధిలొ నమోదైన చర్యలు చేపట్టడానికి చర్యలు తీసుకొవడం జరుగుతోంది. గౌరవ సభ్యులు సినిమాల్లో అస్లీల దృశ్యాలు కట్ చేయడానికి సెన్సార్ బోర్డు ఉంది. మా దృష్టికి వస్తే కూడా తప్పకుండా చర్యలు తీసుకొవడం జరుగుతుంది. అలాగే ఆ బోర్డుకి కూడా మేము రికమండ్ చేస్తున్నాము.

ఉ.11.30

ఇటువంటివి కట్ చేయవలసిన అవసరం ఉంది. అలాగే టి.వి లో కూడా ఈ అశ్లీల దృశ్యాలు రాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నదని గౌరవ సభ్యులకు మీ ద్వారా నేను తెలియజేస్తున్నాను. ఇప్పటికే మహిళా ఛానెల్ కూడా వస్తున్నది. వనితలకు ప్రత్యేకించినది ఆ ఛానెల్. ఆ వనితా ఛానెల్ ఒకటి వస్తున్నది. 24 గంటలూ ఆ ఛానెల్ వస్తుంది. కేవలం మహిళలకు

సంబంధించిన ఇష్యూలపై స్పందించడానికే ఆ ఛానెల్ ఉంది. అక్కడ మనం మహిళలకు సంబంధించిన ఏ విధమైన సలహాలు సంప్రదింపులు చేయడానికైనా అవకాశం ఉంది.

మహిళలకు సంబంధించిన కేసులు 1753 నమోదు అయ్యాయి. అందులో 199 మీద ఇంటరిం ఆర్డర్సు, అలాగే 280 కేసుల మీద ఫైనల్ ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. మనం స్వయం సహాయక గ్రూపుల ద్వారా, బాలికా మండళ్ల ద్వారా ఎన్నో గ్రూపులను ఏర్పాటు చేశాం. ఎంతోమందికి ట్రెయినింగు ఇవ్వడం జరుగుతోంది. వాళ్ల ద్వారా ఈ రోజు సమాజంలో చైతన్యం కలిగిస్తున్నాం. ఎంతో చైతన్యం కలిగించే ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వ భాగస్వామ్యంతోబాటు, ప్రజలభాగస్వామ్యంతోబాటు ఈ రోజు సమాజంలో చైతన్యం రావలసిన అవసరం ఉంది. అలాగే వ్యక్తులలో కూడా మార్పు రావాలి. ముఖ్యంగా మహిళల్లో మార్పు రావాలి. అందరూ కూడా ఇది మా బాధ్యత అని ఒక ఆలోచన చేయగలిగినప్పుడు వీటిని అరికట్టడానికి ఒక మంచి మార్గం మనకు త్వరగా దొరుకుతుంది అని నేను తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

**గిరిజన సంక్షేమ చట్టం అమలు**

ప్రశ్న 180 (1092)

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి:

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ, సుదూర, మారుమూల ప్రాంతాల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) కేంద్ర ప్రభుత్వం గిరిజనుల ప్రయోజనం కోసం 2006 లో ఒక చట్టాన్ని తీసుకొచ్చిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్రంలో దీనిని ఏ విధంగా అమలు పరచడమవుతుంది?

గిరిజన సంక్షేమ, సుదూర, మారుమూల ప్రాంతాల అభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):

అ) అవునండీ. కేంద్ర ప్రభుత్వం 2006 , షెడ్యూల్డు తెగల, తదితర సాంప్రదాయ అటవీ నివాసుల అటవీ హక్కుల గుర్తింపు చట్టాన్ని, 2007 నియమావళిని తీసుకొచ్చింది.

ఆ) 2006 షెడ్యూల్డు తెగల, తదితర సాంప్రదాయ అటవీ నివాసుల అటవీహక్కుల గుర్తింపు చట్టాన్ని 2007 నియమావళిని అమలు చేయడం కోసం రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి, సబ్ డివిజినల్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడమయింది. గ్రామ పంచాయతీ స్థాయిలో

అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్య తీసుకోవడమవుతున్నది. నియమావళి ప్రకారం, చట్టాన్ని అమలు పరిచేందు కోసం రోడ్డు మ్యాపును ఆచరణలో పెట్టడమయింది.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, ప్రజాస్వామ్యం వచ్చి 60 సంవత్సరాలు అయిన తర్వాత కూడా అడవులలో ఉండే గిరిజనులు పోడు వ్యవసాయం ద్వారా జీవిస్తున్నారు. పోడు వ్యవసాయం చేసుకునే వారి కొరకు కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల రక్షణ చట్టాన్ని తీసుకు వచ్చింది. అందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ కమిటీలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, సబ్ డివిజను స్థాయి, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లుగా గౌరవ మంత్రి గారు చెప్పారు. ఆ స్థాయి కమిటీలలో సభ్యులు ఎవరు ఉంటారు? మరి ఆ సభ్యులను ప్రభుత్వం నియమిస్తుందా? ప్రభుత్వాధికారులు ఉంటారా? ఏవరుంటారు అన్న సంగతులను తెలియజేయవలసిందిగా తమద్వారా కోరుతున్నాను . అంతేగాకుండా ఈ పోడు వ్యవసాయాన్ని ఇప్పటికే ఈ ప్రభుత్వం గుర్తించిందా? ఒక వేళ గుర్తించనట్లైతే ఆ భూమి యొక్క హక్కులు ఎప్పటిలోగా ప్రభుత్వం వారికి ఇస్తుంది? అంతేగాకుండా, వ్యవసాయం చేసుకునే గిరిజనులకు ప్రభుత్వం నుంచి ఇంకా మంచి వ్యవసాయం చేసుకోవడానికి బ్యాంకుల నుంచి ఐటిడిఏల ద్వారా ఏ విధమైన సహాయ సహకారాలు అందజేస్తున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

అటవీ ప్రాంతాలలో ఉన్న ఖనిజ సంపదపై వారికి ఏమైనా ప్రత్యేక మైన హక్కు ఉంటుందా? తెలియజేయవలసిందిగా మిమ్మల్ని అడుగుతున్నాను. ఈ సబ్జెక్టు కొంత పెద్దగా ఉంటుంది. కాబట్టి మంత్రి గారు డీటెయిల్డుగా సమాధానం చెబితే బాగుంటుంది. గిరిజనులు ఏన్నో రోజులుగా అడవులలో ఉండే వారు. వారికి మేలు జరిగేలా చూడాలని సభ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గిరిజన తెగలు మరియు ఇతర పరంపరాగత అటవీ నిర్వాసితుల అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 చాలా విప్లవాత్మకమైన, అద్వితీయమైన చట్టం . గత 40 లేక 50 సంవత్సరాల నుంచి గిరిజనులు కావాలని డిమాండు చేస్తున్నటువంటి చట్టం ఇది . వారు పోడు వ్యవసాయం చేసుకుని, భూములు దున్నుకుని జీవనం కొనసాగిస్తూ వాటి మీద ఆధారపడుతూ జీవిస్తున్నారు. ఎప్పటి నుంచో ఈ చట్టం తేవలసిందిగా వారి డిమాండు ఉంది. కోరిక ఉంది. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం దేశం అంతటా , పెద్ద ఎత్తున్న గిరిజనులకు లాభం చేయాలని, మేలు చేయాలని, దున్నుకునే భూములపై వారికి హక్కు కల్పించాలని, పట్టా సర్టిఫికెట్స్, తద్వారా వారు వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకోవాలనే మహత్తరమైన ఆలోచనతో ఈ చట్టాన్ని ప్రభుత్వం తీసుకు రావడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ చట్టాన్ని గురించి నాకంటే ఎక్కువ తెలిసిన వారు గౌరవ సభ్యులు ఇక్కడ ఉన్నారు. ఈ చట్టం 2006 డిసెంబరులో తీసుకు రావడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా 2007 వ సంవత్సరంలో దీనికి ఒక నియమావళిని ఏర్పాటు చేస్తూ ఒకటి , దాని మీద డీటెయిల్డుగా కేంద్ర ప్రభుత్వం దానికి కావలసిన నిబంధనలు నోటిఫై చేస్తూ మరొకటి నోటిఫై చేస్తూ పంపించడం జరిగింది. తేది. 1-1-2008 లో ఈ నిబంధనలను రూపొందిస్తూ కావలసినటువంటి జీవోను ఇవ్వడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను.

అయితే దీనిని ఏ విధంగా అమలు చేయాలి?, ఎంత కాలంలో అమలు చేయాలి? ఎలా అటవీ దారులను గుర్తించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ నిబంధనలు రూపొందించడం జరిగింది. ఈ జీవో నెంబరు 4 ద్వారా రాష్ట్ర స్థాయిలో ఒక మానిటరింగ్ కమిటీ ఉండాలన్న ఆలోచనతో 21-1-2008 న కావలసినటువంటి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దీని ద్వారా రాష్ట్ర స్థాయిలో ఒక మానిటరింగ్ కమిటీ ఉండాలి. మొత్తం రాష్ట్రంలో ఇటువంటి భూములు ఎన్ని ఉన్నాయి? ఏ విధంగా చేయాలన్న దాన్ని గూర్చిన నియమాలను రూపొందిస్తూ జీవో ఇవ్వడం జరిగింది. అందులో రాష్ట్ర స్థాయిలో మేనేజింగ్ కమిటీ ఉండాలి. దానికి చీఫ్ సెక్రటరీ ఛైర్ పర్సన్‌గా ఉండాలి. స్పెషల్ చీఫ్ సెక్రటరీ పంచాయత్ రాజ్ డిపార్ట్‌మెంట్ ఒక మెంబరుగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫారెస్టుకు సంబంధించినటువంటి ఇంకో మెంబరుగా, ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ డిపార్టుమెంట్ ఇంకో సభ్యునిగా, సెక్రటరీ ట్రైబల్ వెల్ఫేర్‌ని ఇంకో మెంబర్‌గా, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఒక మెంబరుగా , అదే విధంగా ముగ్గురు ఎస్‌టి లెజిస్లేచర్ మెంబర్సు ఉండాలని, అది ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్‌గా నియమించాలని చెప్పి , అదే విధంగా కమీషనర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ దానికి మెంబర్ సెక్రటరీగా ఉండే విధంగా ఈ జీవో ఇవ్వడం జరిగింది.

రాష్ట్ర స్థాయి పర్యవేక్షక కమిటీ జీవో ఆర్‌టి నెంబర్ 30 ద్వారా, తేది. 21 జనవరి లో ముగ్గురు ఎస్‌టి మెంబర్సును ఇక్కడ నియామకం చేస్తూ జీవో ఇష్యూ చేయడం జరిగింది. శ్రీమతి జన్నీ వినతి గోమాంగో ఎమ్మెల్యే, శ్రీకాకుళం జిల్లా , పాత్తూరు . ఆమె ఎస్‌టి . అదే విధంగా ఏజెన్సీకి సంబంధించినటువంటి సభ్యురాలు కాబట్టి ఆమెను నియమించడం జరిగింది. ఆదిలాబాదు జిల్లాకు చెందిన గోవింద నాయక్, ఖానాపూర్ నియోజక వర్గానికి చెందిన వారిని కూడా సభ్యునిగా నియమించడం జరిగింది. అదే విధంగా శ్రీ పి. వీరయ్య , ములుగు, వరంగల్ జిల్లాకు చెందిన వారిని లెజిస్టేచర్ సభ్యులను మెంబర్సుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

రెండవ కమిటీ జిల్లా స్థాయి కమిటీ జీవో ఆర్‌టి నెం . 8 ద్వారా తేది. 23 జనవరి , 2008 న అంటే రెండు రోజుల తర్వాతనే ఈ కమిటీ ఇవ్వడం జరిగింది. దీనికి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా ఉంటారు. జిల్లా అటవీ శాఖ అధికారి సభ్యులుగా ఉంటారు. జిల్లాపరిషత్ ఇన్‌ఛార్జ్ అని లేదు గాని, ఓరల్‌గా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జిల్లా పరిషత్తు నియమించిన ముగ్గురు జెడ్‌పిటిసి సభ్యులు ఈ జిల్లా కమిటీలో సభ్యులుగా ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఉ. 11.40

జిల్లా పరిషత్తు నియమించిన ముగ్గురు జెడ్.పి.టి.సి సభ్యులు ఈ జిల్లా కమిటీలో సభ్యులుగా ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కనీసం ఈ ముగ్గురులో ఇద్దరు యస్.సిలుగా ఉండాలి, ఒక లేడీ మెంబర్ కూడా ఉండాలనే ఉద్దేశంతోటి దానికి కూడా ఇవ్వడం జరిగింది. మరిముఖ్యంగా ఈ ముగ్గురు జెడ్.పి.టి.సిలు కూడా ట్రైబల్స్‌కి సంబంధించిన వాళ్లే ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతోటి ఇవ్వడం జరిగింది. పి.వో, ఐ.టి.డి.ఏ అక్కడ కమిటీ మెంబర్‌గా ఉంటారు. పి.వోలు లేనిచోట డిస్ట్రిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, మెంబర్ కమ్ సెక్రటరీగా ఉంటారు.

అదేవిధంగా సబ్ డివిజన్ స్థాయిలో కూడా ఇదే రోజున ఈ జి.వో ద్వారానే 23, జనవరిన ఈ కమిటీ వేయడం జరిగింది. ఆర్.డి.వో ఉన్నచోట ఆర్.డి.వో ఛైర్మన్‌గా, సబ్ కలెక్టర్ ఉంన్నచోట సబ్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఈ కమిటీకి అధ్యక్షులుగా వేయడం జరిగింది. అదేవిధంగా, సబ్ డివిజనల్ అటవి శాఖాధికారి సభ్యులుగా ఉంటారు. సబ్–డివిజనల్ కమిటీలో మండల ప్రజాపరిషత్ సభ్యుల నుంచి, అంటే ఎం.పి.టి.సిలు వాళ్లు కూడా యస్.టిలుగా ఉండాలి. జిల్లాపరిషత్ నుంచి నియామకాలు జరగాలని చెప్పి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా ఒక వేళ ఆ పరిధిలో ఎక్కడైనా యస్.టిలు లేకపోతే, మైనర్‌ని కూడా ఇందులో తీసుకోవడానికి అవకాశం ఉంది. ఒకవేళ ఐ.టి.డి.ఏకు సంబంధించిన ప్రాంతం ఉంటే, డి.టి.డబ్లు అక్కడ సభ్యులుగా ఉండవచ్చు లేదా ఎ.టి.డబ్లు కూడా సభ్యులుగా ఉండడానికి ఏర్పాటు చేయడం జరిగింది.

ఇకపోతే, గ్రామ లెవెల్లో గ్రామ పంచాయితీ చేత, గ్రామ సభను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. గ్రామ సభ ఏర్పాటు చేసిన తరువాత అటవి హక్కుల కమిటీని 10 మంది నుంచి 15 మంది మించకుండా, తగ్గకుండా అందులో సభ్యులను సెలక్ట్ చేసుకునేవిధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ 15 మందిలో 1/3వ వంతు మంది గిరిజనులుడాలి, అదేవిధంగా మూడవ వంతు మహిళలుండేవిధంగా అటవి హక్కుల కమిటీకి, ఈ 15 మందిలో ఒకళ్లను అధ్యక్షులుగా, ఒకళ్లను సెక్రటరీగా ఎన్నుకోవాలి. అదేవిధంగా, అటవి హక్కుల కమిటీ క్లెయిము దారులయొక్క హక్కును గుర్తించి, వాళ్లు సబ్ డివిజనల్ కమిటీకి గ్రామ సభద్వారా రికమండ్ చేసేవిధంగా ఇందులో ఏర్పాటు చేయడం జరిగింది.

మిష్టర్ ఛైర్మన్ః ఈ హౌస్‌నుంచి కూడా ఏమైనా కమిటీస్‌లో వేయడానికి స్కోప్ ఉందా, పరిశీలిస్తారా?

శ్రీ డి.రెడ్యానాయక్ః అధ్యక్షా, మీరన్నారు శాసన మండలి సభ్యులను కూడా కమిటీలో వేయవచ్చా అని అడిగారు. నేను తప్పక పరిశీలించి అవకాశం ఉంటే చేస్తాను.

శ్రీ జి.వెంకటరమణారెడ్డిః అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే, ఈ యొక్క భూమిని ఎన్ని ఎకరాలు గుర్తించడం జరిగింది. గుర్తించిన భూమిపై ప్రభుత్వం ఎప్పటివరకు వాళ్లకు హక్కులు కల్పిస్తారని అడిగాను. అదేవిధంగా అటవి ప్రాంతాలలో ప్రభుత్వం రోడ్డు వేయాలంటే, ఐ.టి.డి.ఏ, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయితీ రాజ్ డబ్బులిచ్చినప్పకీ కూడా, వాళ్లు పోవడానికి కనీసం రోడ్డు సౌకర్యం కల్పించే విషయంలో ల్యాడ్ అక్విజిషన్ అనో మిగతా క్వరీలు పెట్టి ఆపుతున్నారు. కాబట్టి, ఈ చట్టం వచ్చినప్పుడు, రోడ్లు వేయడానికి కూడా చట్టంలో మార్పు తీసుకురావాలని చెప్పి ఈ సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం చాలా లోతుగా ఆలోచించిన తరువాత చేసిన చట్టం, గిరిజన ప్రజలకు మేలు జరిగే చట్టం. దానిని మరింత మేలు జరిగేటట్లు పరిస్థితి

తీసుకురావాలంటే విస్తృత ప్రచారం జరగాలి. ఏదో మేము ఆ రూల్స్ తయారు చేశాం, ఈ రూల్స్ తయారు చేశాం అంటున్నారు. అవన్నీ సభముందు పెట్టండి. What action you are taking to implement this.

శ్రీ డి.రెడ్యా నాయక్: అధ్యక్షా, నాదగ్గర ఇంకా చాలా సమాచారం ఉంది, నేను చెప్పకముందే గౌరవ సభ్యులు పెద్దలు నాగేశ్వరరావుగారు, మీరు అడుగుతున్నారు. నన్నుచెప్పనివ్వండి, తరువాత మీరు చెప్పండి.

MR. CHAIRMAN: You give the gist of the matter.

శ్రీ డి.రెడ్యా నాయక్: అధ్యక్షా, ఈ ప్రభుత్వం మరీ ముఖ్యంగా, మన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు, ఈ చట్టాన్ని ఖచ్చితంగా ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాంలో అమలు పరచి, ఈ రాష్ట్రంలో ఉన్న గిరిజనులు దున్నుకొని జీవిస్తున్న భూమిలపై, వారికి అన్ని రకాల హక్కులు కల్పించి, వాళ్లకి అన్నీ హక్కులు కల్పించాలనే పూర్తి కమిట్‌మెంట్‌తో ఈ ప్రభుత్వం ఉంది.

అందుకోసమే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే, జనవరి 22వ తారీకున దీనికి సంబంధించిన అధికారులతో వారి చాంబర్‌లో మీటింగ్ పెట్టడం జరిగింది. ఆ తరువాత 31 జనవరి నాడు కూడా ఇంకో మీటింగ్ జరపడం జరిగింది. 7th ఫిబ్రవరిన ఇంకో మీటింగ్ జరపడం జరిగింది. 21/2 నాడు వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్స్ అందరితోటి, అటవి శాఖ అధికారులతోటి, రెవెన్యూ శాఖ అధికారులతోటి, వివరంగా దీనిమీద వీడియో కాన్ఫరెన్స్‌లో చెప్పడం జరిగింది.

ఇప్పటికే ఈ ప్రభుత్వం దీనికి ఒక రోడ్‌మ్యాప్ ఇచ్చి, ఏ టైమ్‌లో ఏ పని జరగాలి అని క్లియర్‌గా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని నేను మీకు మనవిచేస్తున్నాను. 30th October, 2008 నాటికి, గిరిజనులు ఎవరైతే అక్కడ భూమిని దున్నుకొని, గ్రామ సభ ద్వారా అర్హులని, దరఖాస్తులను పరిశీలించి పంపిస్తారో వారందరికీ కూడా కావలసిన పాస్‌బుక్ గాని, పట్టాగాని, టైటిల్ డీడ్‌గాని అన్నీ ఇవ్వడానికి ఆదేశాలు, రోడ్ మ్యాప్ ఇవ్వడం జరిగింది. ఒకటి మార్చి, 2008న గ్రామ సభల నిర్వాహణ ఏర్పాటు, క్లైముల సేకరణ జరగాలి. అదేవిధంగా, అదేతారీకున క్లైము ఫారాలు, రికార్డింగ్ స్టేట్‌మెంట్, field inspections, revaluations ఇతర అవసరమైన స్టేషనరీ, రిజిష్టర్స్ మొదలగు అన్ని కూడా ఏర్పరచాలి.

అదేవిధంగా, 15.03.2008న ఎఫ్.ఆర్.సిలకు అవగాహన సదస్సు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా గ్రామ మండల స్థాయి సిబ్బంది, సామాజిక సేవకులు, సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలి. అదేవిధంగా 31st May, 2008కి క్లేయింసు తీసుకోవడం పూర్తి చేయాలి. అదేవిధంగా 7th June, 2008కి ఆక్రమిత ప్రాంతాల రఫ్ పటాలను, గ్రామ పటాలతో సరిపోవు, సర్వే ఆఫ్ ఇండియా పటాలను అడవి ప్రాంత పటాలను తయారు చేయించాలి. అదేవిధంగా 15 June, 2008 నాటికి గ్రామ సభ తీర్మానాలను సబ్ డివిజన్ స్థాయి కమిటీ జిల్లా స్థాయి కమిటీలకు సమర్పించడం పూర్తిచేయాలి.

అదేవిధంగా, 16th August, 2008 నాటికి గ్రామ సభ నుండి వచ్చిన అటవి హక్కుల ప్రతిపాదనలను, సబ్ డివిజన్ స్థాయి కమిటీ, జిల్లా స్థాయి కమిటీలకు సమర్పించాలి. జిల్లా స్థాయి కమిటీలు అటవి హక్కులను స్థిరపరచి లబ్దిదారునికి హక్కు పత్రములను 30 September, 2008 నాటికి ఇవ్వాలి.

ఈ విధంగా రోడ్ మ్యాప్ ఇచ్చినాం, టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టినాము. ఆ విధంగా ఈ చట్టం అమలు చేయాలంటే చాలా దీంట్లో పని ఉంది అధ్యక్షా. ఏదో మాటలతో మాట్లాడేది కాదు. వాళ్లు గ్రామ సభ ఏర్పడాలి, 3 నెలల సమయం ఇవ్వాలి, ఆ మూడు నెలల సమయంలో వాళ్లు ఎంతమంది అర్జీదారులున్నారో వారిని పరిశీలించి వారిని రికమండ్ చేయాలి.

ఉ.11.50

శ్రీ డి . రెడ్యా నాయక్:-అధ్యక్షా, ఈ యొక్క చట్టాన్ని అమలు చేయడానికి కావలసిన అన్ని హంగులు ఏర్పాటు చేయడాని 20 కోట్ల రూపాయలు కూడా బడ్జెట్ కేటాయించడం జరిగింది .

MR.CHAIRMAN;- Nageshwar Rao You are a senior member I cannot tell you.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- సార్, ట్రైబల్ పీపుల్‌ను ఎడ్యుకేట్ చేయాలండి, వీళ్లకు ఈ చట్టాలు అని, ఎన్ని మీటింగులు మీరు పెట్టారు అనేది కాదు , ఈ మీటింగులు అన్నీ ఉంటే గిరిజనుల భూములు కాజేసిన పరిస్థితి చూశాము . ఈ స్వతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి గిరిజనుల హక్కులు పరిరక్షించడంలో విఫలం చూశాను. Even today there is a minor failure. ఇప్పుడు గిరిజన కార్పోరేషన్ ఉంది ఒక కార్పోరేషన్ ద్వారా కూడా లూటే జరుగుతుంది . గిరిజనులు చింతపండు తేస్తే తక్కువకు కొంటారు, వాళ్ల దగ్గర తేనె తక్కువకు కొంటారు మరియు ఇతర రకాల వస్తువులు తక్కువకు కొంటారు మరియు వాటినే ఎక్కువకి మార్కెట్లో అమ్మే పరిస్థితి ఈ రోజు కనబడుతుంది .

**తూర్పుగోదావరి జిల్లాలో ఉప్పునీటి చేపలపై కాలుష్య ప్రభావం**

ప్రశ్న నెం. 176 (949)

శ్రీ గిడుగు రుద్రరాజు:

గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఓఎన్‌జిసి, రిలయన్స్ కార్యకలాపాల మూలంగా తూర్పు గోదావరి జిల్లాలోని కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాలలోని గ్రామాలలో అంటే భైరవపాలెం, పల్లం, బలుసు తిప్ప, పండి, గచ్చకాయలపొర, చిర్రాయనం, నీళరేవు, మొల్లేటి మొగ్గ, కొత్తపాలెం గ్రామాలలోని సముద్రపు నీరు కలుషితమై, చేపలు, తదితర ఆక్వా ఉత్పత్తులు తగ్గిపోయి, పై గ్రామాలకు చెందిన మత్స్యకారులు భారీగా నష్టాల పాలయిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అట్టి కార్యకలాపాలను నివారించేందుకోసం సదరు కంపెనీలపై ఎటువంటి చర్యను ప్రారంభించడమయింది;

ఇ) సదరు కంపెనీల నుండి నష్టపడిన మత్స్యకారులకు నష్ట పరిహారం సమకూర్చే ప్రతిపాదన ఏదైనా వుందా?

<u>అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు):</u>

అ) లేదండీ . ఓఎన్‌జిసి, రిలయన్స్ కార్యకలాపాల మూలంగా సముద్రపు నీరు కాలుష్యం కాలేదు . చేపలు, ఆక్వా ఉత్పత్తి తగ్గలేదు . భద్రత చర్యల మూలంగా మత్స్యకారుల కదలికలపై రిగ్స్ పరిసరాలలో మాత్రమే ఆంక్షలు విధించడమయింది . ఏదైనా చమురు చిందినట్లయితే సముద్రపు నీరు కాలుష్యమయ్యే అవకాశమున్నది . గత అయిదు సంవత్సరాల కాలంలో చమురు చిందిన రెండు సంఘటనలు మాత్రమే రిపోర్టయ్యాయి .

ఆ) అట్టి పరిశ్రమలు చమురును చిందించడం, తదితర కార్యకలాపాల మూలంగా ఏర్పడే సముద్ర కాలుష్యాన్ని నివారించి, నియంత్రించేందు కోసం పరిశ్రమలు జరిపే చమురు, గ్యాస్ అన్వేషణ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఇండియన్ కోస్ట్ గార్డులు రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తున్నాయి . 2007, అక్టోబరులో సంభవించిన చమురు చిందిన సంఘటనకు ఇండియన్ కోస్ట్ గార్డు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వెంటనే స్పందించాయి . మెసర్స్ కేయిర్న్ ఎనర్జీ ప్రయివేటు లిమిటెడ్ వారిని ఆయిలీ సాండ్‌ను తొలగించి, విశాఖపట్నం వద్ద గల ట్రీట్మెంటు, స్టోరేజి, డిస్పోజల్ ఫెసిలిటీకి పంపవలసిందిగా కోరడమయింది .

ఇ) నదిలో వేసిన పైపులైను, డ్రెడ్జింగులు చేపలు పట్టే పడవుల కదలికలకు అడ్డంకిగా వున్నందున, అర్హులైన నాటుపడవులు నడుపుకునే వారికి నెలకు రూ.6,000/-ల రేటు చొప్పున గోదావరి నదిలో పైపులైనును వేసిన సందర్భంగా 37 గ్రామాలలో నష్టపడిన 1653 మంది మత్స్యకారులకు మెసర్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నష్ట పరివారాన్ని ఇవ్వడానిక అంగీకరించి, చెల్లించినది కాకినాడలోని మత్స్య పరిశ్రమల శాఖ డెప్యూటి డైరెక్టరు తెలియజేశారు . కంపెనీ 2007, అక్టోబరు నుండి నెలకు రూ . 99,18,000/-ల నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నది . 2007, అక్టోబరు నుండి ఆరు నెలల కాలంపాటు లేదా పైపు లైను వేసే పని పూర్తయ్యేంత వరకు నష్ట పరిహారాన్ని చెల్లిస్తామని కూడా కంపెనీ వాగ్దానం చేసింది . జిల్లా కలెక్టరు మత్స్య పరిశ్రమల శాఖ ద్వారా ప్రతి నెలా మత్స్యకారులకు నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నారు .

శ్రీ గిడుగు రుద్రరాజు:- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో ముఖ్యంగా కాకినాడ, తాళ్లరేవు, ముమ్మిడివరం, నల్లవరం ఈ నాలుగు నియోజక వర్గాలలో చాలా తీర ప్రాంతం ఉన్న మాట వాస్తవం . వేలాది మంది ఫిషర్ మ్యాన్స్‌కు ఈ రిలయన్స్ కానీ , ఓయన్‌జిసి కానీ వారు చెప్పిన విధంగా కేన్ ఇండియా వాళ్లు కానీ వీళ్లందరూ భారీ రిగ్గు పెట్టి తవ్వడం మూలంగా వాళ్ల ప్రధాన జీవనోపాధి అయినటువంటి ఫిషింగ్, వేటాడం అనేది పోయింది . సముద్రంలో వాళ్లు డ్రిగ్ చేయడం

మూలంగానే అలలు కదలడం కానీ అక్కడ కాలుష్యం ఏర్పడటం మూలంగా చేపలు తేలిపోవడం, చనిపోవడం అనేది జరుగుతోంది . అయితే మంత్రిగారు చెప్పారు వారికి ఆరు వేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని చెప్పారు . నెలకి ఆరు వేల రూపాయల చొప్పున పదహారు వేల మందికి ఇస్తున్నామని చెప్పారు .

అధ్యక్షా, చాలా మంచి నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ ఇంకా చాలా కుటుంబాలు ఈ బారిన పడుతున్నటువంటి వాళ్లు డబ్బు ఇస్తారా అని అడిగిస్తునారు. అదే విధంగా ఇప్పుడు ఆరు నెలలు అన్నారుమరి అది డిసెంబరుతో అయిపోవాలి యాక్చువల్‌గా. దాని తర్వాత వీళ్ల భవిష్యత్తు ఏమిటి అనేది చాలా అగమ్య గోచరంగా ఉంది . తర్వాత పైపులైను వేసిన పైపులైను చాలా లో-లెవల్ వేస్తున్నారు, సుమారు రెండు జట్ల లోతులో పైపులైను వేస్తున్నారు . వీళ్లు ఫిషింగు చేసుకోవాలంటే దాంట్లో వాళ్లు వలలు వేసిన తర్వాత చేపలు ఆ లోపల ఉన్నటువంటివి సరిగా కట్టకపోవడం మూలంగానే లోపల ఉండే ప్రదేశంలోకి చేపలు వెళ్లి దాక్కునే పరిస్థితి ఉంది అధ్యక్షా . అదే విధంగా ఎక్కడైతే స్యాండ్ సరిగా ఫిల్ చేయలేదో అక్కడ వాళ్లు వలలు వేసినప్పుడు వలలు తెగిపోయి పైప్‌లైన్సుకు తగలడం మూలంగా తెగిపోయే పరిస్థితి ఉంది . మీ ద్వారా గౌరవ మంపత్రిగారిని ఈ కాంపెన్‌జేషన్ ఇంకా పెంచడానికి, ఇంకా చాలా ఎక్కువ మందికి ఇవ్వడానికి బండిపార, భైరవపాలెం, బలసుతిప్ప, చిరయానం ఇలా చాలా గ్రామాలకు నేను వెళ్లడం జరిగింది . చాలా మంది ఫిషర్‌మెన్ కుటుంబాలకు ఇంకా ఈ అమౌంట్ రాలేదని వాళ్లు చెబుతున్నారు వాళ్ల ప్రధాన జీవనోపాధి అదే, సముద్రం దగ్గరే ఉంటారు వాళ్లను మనం ఎంత బయటికి తీసుకు వచ్చినా రోడ్డు మీద ఉండే పరిస్థితి ఉండదు కాబట్టి బేసికల్‌గా వాళ్లందరూ కూడా సముద్రాల మీదనే ఉంటారు . కాబట్టి వాళ్లకు ఏదైనా alternative source of income ను చూపించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు:-అధ్యక్షా, గౌరవ సభ్యులు రుద్రరాజుగారు ఏదైతే చెప్పారో వాటితో నేను ఏకీభవిస్తున్నాను . మత్స్యకారులు ఎవరైతే అక్కడ చేపలు పడుతున్నారో ఈ రిలయన్స్ ఇండస్ట్రీ వారు ఈ యొక్క చమురు తీసే కార్యక్రమం చేపట్టడం వలన దగ్గరకు వెళ్లే అవకాశం లేనందువల్లనే అక్కడ ఉండే 1687 మత్స్యకార కుటుంబాలకు నెలకు ఆరు వేల రూపాయల చొప్పున సంబంధిత కంపెనీలు కూడా పేమెంట్లు ఇవ్వడం జరుగుతోందని వారు చెప్పారు . ఇది ఏంటంటే ఇది Pollution Control Board తాలూకు కాదు . దీనికి సంబంధించిన పర్యవేక్షణ అక్కడ ఉండేటటువంటి ఫిషరీస్ డిపార్టుమెంటు నుంచి వచ్చినటువంటి Dy.Director ఉంటాడు . ఆయన అక్కడ అర్హులైన ఎంత మంది మత్స్యకారులున్నారు, ఎవరైతే ఈ నాటు పడవల ద్వారా ఫిషింగ్ చేస్తున్నారో వాళ్లకు సంబంధించినటువంటి లెక్కలు వేశారు . ఇంకా ఏమైనా ఉంటే వాళ్లు వెళ్లి జిల్లా కలెక్టరు గారికి రిపోర్టు చేసినట్లయితే వాళ్లను కూడా include చేస్తారు, ఏంటంటే ఈ కార్యక్రమాలు జరుగుతున్నంత వరకే . అక్కడ ఉండేటటువంటి గ్యాస్ పైపులైను వారికే ఇస్తారు . తర్వాత దాని మీద ఏమైనా ఇబ్బంది జరిగితే ప్రభుత్వం కూలంకషంగా చర్చించి వాటికి సంబంధించినటువంటి further action కోసం ప్రొసీడ్ అవుతారు .

### కమిటీ నివేదిక సమర్పణ
### మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ సమితి నివేదిక

A copy of the Third Report of the Committee on Welfare of Women, Children and Disabled Welfare (2007-2008) was laid on the Table of the House.

### సభా కార్యక్రమము
### విషయం: బడ్జెటు పుస్తకముల పంపిణీ గురించి

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరి అనుమతితో ఒక్క మాట చెప్పాలి . ఇందాక గౌరవ సభ్యులు బడ్జెట్‌కి సంబంధించి డిమాండు బుక్సు అన్నీ కావాలని అడిగారు . నేను check-up చేశాను . అప్రాప్రియేషన్ ఉండి కూడా ఇక్కడ place చేయడానికి వీలు లేదు . కానీ సెక్రటరీ గారి రూములోకి వెళ్లి కావలసినటువంటి బుక్సు తెచ్చుకోవచ్చు . అసెంబ్లీలోనేమో ప్లేస్ చేశాము . కానీ ఇక్కడ ప్లేస్ చేయడానికి టెక్నికల్‌గా అప్రాప్రియేషన్ మాత్రమే వస్తుంది కానీ డిమాండ్సు మాత్రం రావు . అందువల్ల డిమాండు బుక్స్ కావాలంటే సెక్రటరీ గారి రూముకి పంపించి తెప్పించుకోండి . రెండవది బ్రీఫ్ అన్నారు, బ్రీఫ్ అనేది ప్రతి బండిల్‌లో పెట్టాం . somehow నాగేశ్వర్ గారికి ఇంకా ఎవరికైనా మిస్ అయితే extra copies ఉన్నాయి . ఇంకా ఎవరికైనా వాళ్ల బండిల్‌లో లేదు అని గానీ చూడటం కానీ తటస్థించడం గానీ లేకపోతే ఇంకా కాపీ కావాలంటే తీసుకోండి . I want to correct the statement.

MR.CHAIRMAN;- Now Tea break for 10 minutes.

(The House adjourned at 11.57am for 10 minutes for tea.)

మ. 12.20

(The House re-assembled at 12.29 P.M., after tea-break with the Hon'ble Chairman in the Chair)

### ప్రకటన
### విషయం: భారత క్రికెటు టీమును అభినందించడం గురించి

MR. CHAIRMAN: This House Congratulates the Indian Cricket team and expresses its deep heartfelt congratulations to the young Indian Cricket Team under Age group of 19 for its outstanding performance and for winning the World Cup held at Koulalampur, Malaysia. This House also congratulates the Team India for its record win over Australia in Common Wealth Bank One Day Series and for its best performance over Australia. I wish them best of luck.

మ.12.30

**వివరణ**

**విషయం: పామోలిన్ నూనె, కందిపప్పు పంపిణీ గురించి**

MR.CHAIRMAN: Now statement by the Hon'ble Chief Minister.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నిత్యావసర వస్తువులైన పామాలిన్ ఆయిల్ (వంట నూనె) మరియు కందిపప్పు ధరలు ఎక్కువగా పెరిగి సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగుచున్నది. ప్రస్తుత మార్కెట్‌లో పామోలిన్ ఆయిల్ (వంటనూనె) ధర లీటరు 1కి రూ.68.00 మరియు కంది పప్పు రూ.40.00 వరకూ ఉన్నవి.

తెల్లకార్డుదారుల సౌకర్యార్థము కొరకు మరియు వారి ఆర్థిక భారమును కొంత వరకు తగ్గించుట రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా భావించి, పేద కుటుంబాలకు కొంత ఊరట కల్పించాలనే సత్సంక ల్పంతో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 1 లీటరు పామోలిన్ ఆయిల్‌ను రూ.60-00 చొప్పున మరియు 1 కిలో కందిపప్పు రూ. 35-00 చొప్పున పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది. దీని వలన పేదవారికి పామోలిన్ ఆయిల్ (వంటనూనె) పై లీటరు 1కి రూ.8-00 మరియు కందిపప్పు పై కిలో 1కి రూ.5-00 చొప్పున లాభము కలుగుతుంది.

ప్రస్తుత రేటు ప్రకారం పామొలిన్ ఆయిల్ (వంట నూనె)పై నెలకు రూ.14.82 కోట్లు (సం.నకు రూ.177.84 కోట్లు) మరియు కందిపప్పుపై నెలకు రూ.9.26 కోట్లు (సం. నకు రూ.111.12 కోట్లు) సబ్సిడీ అగునని అంచనా వేయడమైనది. మరియు సబ్సిడీ ఇంకనూ పెరగవ చ్చును. ప్రస్తుత అంచనాల ప్రకారం పై రెండు నిత్యావసర వస్తువుల సరఫరాకు సుమారు రూ.289 కోట్లు ప్రభుత్వం భరిస్తుంది.

పామోలిన్ ఆయిల్ (వంటనూనె) మరియు కందిపప్పు 2008 మే నెల నుంచి చౌక దుకాణ ముల ద్వారా ఒక కోటి ఎనభై ఏడు లక్షల తెల్ల కార్డుదారుల కుటుంబాలకు పై తెల్పిన సబ్సిడీ ధర్పై సర ఫరా చేయబడును.

శ్రీ దాడి వీరభద్రరావు : చాలా సంతోషం అధ్యక్షా. ఇప్పటికైనా ప్రభుత్వం నిత్యావసర వస్తు వుల స్థిరీకరణ కోసం ప్రయత్నం ప్రారంభించారు. మేము కోరేది కూడా అదే. ఇతర నిత్యావసర వస్తు వుల ధరలను కూడా స్థిరీకరించాలని కోరుతున్నాము.

**అర్జీల సమర్పణ**

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, నిన్న నెల్లూరు జిల్లా విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో 111 మందికి సంబంధించిన పిటిషన్ ఇది.

(పిటిషన్ అందజేశారు)

## పోలవరం, ఎస్.ఆర్.బి.సి., తెలుగుగంగ ప్రాజెక్టుల క్రింద నిర్వాసుతులకు పునరావాసంపై చర్చ

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఈ రోజు డిస్కషనులో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న అంశం మన ముందు ఉంది. ప్రాజెక్టులు కడుతున్నపుడు కొన్ని గ్రామాలు ముంపుకు గురి అవుతూ, అక్కడి ప్రజలు నిర్వాసితులుగా మారుతున్నారు. వారికి కావలసిన పునరావాసం కల్పించడంలో గాని, వారి కావలసిన రిహేబిలిటేషను మరియు అన్ని రకాల వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి. ఇది నేను ఈ ప్రభుత్వాన్నో, లేక గత ప్రభుత్వాన్నో దృష్టిలో ఉంచుకుని చెప్పడం లేదు.

ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. కాబట్టి నిర్వాసితులకు ఇది అదృష్టంగా భావిస్తున్నాను. ఎందుకంటే వారి దృష్టికి కూడా తీసుకురావడం జరుగుతోంది. ముఖ్యంగా పోలవరం గాని, ఎస్ఆర్బిసి గాని, తెలుగుగంగ ప్రాజెక్టు గాని చాలా ప్రాజెక్టులు ఉన్నాయి. ఇంతవరకూ వారికి కావలసిన వసతులు గాని, రిహేబిలిటేషను గాని, రాయితీలు గాని అందక అడ్వకేట్ను చుట్టూ, అధికారుల చుట్టూ, స్వచ్ఛంద సంస్థల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు తప్ప, వారికి రావలసిన రాయితీలు మాత్రం రావడం లేదు అధ్యక్షా. ఈ రిహేబిలిటేషను అమలు కోసం జీవో ఎంఎస్ 68 ద్వారా ఆర్ అండ్ ఆర్ అనే చట్టాన్ని, పద్ధతిని ఏర్పాటు చేసుకున్నాం. కాని దాని ద్వారా ఏ ప్రాజెక్టులో గాని 165 రోజుల లోపు దాదాపు ఐదున్నర మాసాల లోపు వాళ్లకు ఇవ్వవలసిన ప్యాకేజీ ఆర్ అండ్ ఆర్ ద్వారా గెజిట్ పబ్లికేషన్ చేయాలి. వారికి పునరావాసం ఏర్పాటు చేయడం గాని, ఇతర స్థలాలు ఇవ్వడం గాని, గ్రామాలుగా ఏర్పాటు చేయడం గాని వారికి స్థిర నివాసం ఏర్పాటు చేసి, అన్ని రకాలుగా సహకరించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. అయితే అలా జరగడం లేదు అధ్యక్షా. చాలా ప్రాజెక్టులు ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకుండా ఇంకా అదే పరిస్థితిలో ఉన్నాయి అధ్యక్షా.

వంశధార ప్రాజెక్టు తీసుకుంటే అక్కడ 25 గ్రామాలు పూర్తిగా ముంపుకు గురి అయ్యాయి అధ్యక్షా. అయితే అక్కడ ఇంతవరకూ ప్యాకేజీ అమలు చేయలేదు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు.

మ. 12.40

తోటపల్లి ప్రాజెక్టు తీసుకొంటే, అక్కడ పది కోట్లు విడుదల చేసి, కేవలం ఒక కోటి 32 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. పోలవరం విషయానికి వస్తే, తూర్పు గోదావరి జిల్లాలో 45 గ్రామాలు ముంపుకు గురైతే ఇంత వరకు డ్రాఫ్ట్ ప్లాన్ పూర్తి కాలేదు. ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టుకి ఇంతవరకు వర్తించ లేదు. వారికి కావాల్సిన వసతులు ఏర్పాటు చేయడం జరగలేదు. పోలవరం, ఎస్.ఆర్.ఎస్.పి., తెలుగు గంగ, గుండ్లకమ్మ, వెలుగొండ, ఎల్లంపల్లి అన్ని అలాగే ఉన్నాయి. వారు ఎట్లా తయారౌతున్నారంటే ఏదో అడ్వకేట్ని పట్టుకొని మాకు ఎంతో కొంత సాధించి పెట్టమని, దానికి గాను ఎంతో కొంత పర్సంటేజీ తీసుకోమని అంటున్నారు. అడ్వకేట్లు దీన్ని వారు వ్యాపరంగా పెట్టుకొ 25% ఫీజుగా వసూలు చేసుకొంటున్నారు. ఈ మధ్య ఈ విషయాన్నే ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. ప్రతి నిర్వాశితుడు ప్రభుత్వం చూట్టూ, అధికారుల చుట్టూ తిరిగి పని కాకపోతే అడ్వకేట్స్ని స్వచ్ఛంద సంస్థ

లను పట్టుకొంటున్నారని తెలియజేస్తున్నాను. వీరు 25 నుండి 50 శాతం పర్సంటేజీ తీసుకొంటున్నారు.

(అంతరాయం)

నేనూ అడ్వకేట్‌నే కానీ క్రిమినల్ కేసుల విషయమై ప్రాక్టీస్ చేస్తున్నాను. ఈ ల్యాండ్ అక్విజేషన్ కేసులు కావు. అయితే, ఈ అడ్వకేట్స్ ఏమి చేస్తున్నారంటే, సంబంధిత అధికారులతో కుమ్మక్కైన ఆర్ అండ్ ఆర్ లోని అధికారాలన్నీ ఈ రెవెన్యూ వారికి ఇచ్చారు. అక్కడ ఆర్.డి.ఓ. ఉంటారు. ఆర్.డి.ఓ.గారు, అడ్వకేట్ గారు ఇంకా పై కోర్టుకి వెళితే, సబ్ కోర్టులో జడ్జీ గారు వీరంతా కుమ్మక్కై ఎంత పర్సంటేజీ వస్తుంది, ఎన్ని కోట్లు సాంక్షన్ అవుతున్నాయి, ఏ విధంగా చేస్తున్నాయో, ఆ బెనిఫిషరీలకు, ఆ నిర్వాసితులకు తెలియకుండానే వారు డబ్బు తీసుకొంటున్నారు. చివరకు వారికి తోచినంత ఇస్తున్నారు. అన్యాయం చేస్తున్నారు. ప్రభుత్వంతో మనవి చేసేదేమంటే వాస్తవంగా అటువంటి పరిస్థితులు ఉన్నాయి కాబట్టి మనం ప్రభుత్వం తరపున మంచి కమిటి వేసి తక్షణమే పరిష్కారమయ్యే విధంగా వారికి రావాల్సిన డబ్బు ఇచ్చే విధంగా, వారికి కావాల్సిన విధంగాపునరావాసం కల్పించే విధంగా కొత్త గ్రామాలు ఏర్పాటు చేసే విధంగా, ఆ గ్రామాలకు కనీస అవసరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను. కొన్ని సందర్భాల్లో ఏమి జరుగుతోందంటే, గిరిజన గ్రామాలు ఉన్నాయి. వారిని వేరే చోటకి తరలిస్తున్నారు. అక్కడ వారికి రాయతీలు అందవు. గిరిజన గ్రామాల్లో ముంపుకు గురైన వారికి ఏజన్సీలో పునరావాసం కల్పించాల్సిందిగా చట్టంలో క్లియర్‌గా ఉంది. కానీ అలా కల్పించడం లేదు. కేవలం కొంత మంది కాంట్రాక్టర్లకో, కొంత మంది అధికారులకో లాభం చేకూరే పనులు మటకు మీరు చేస్తున్నారు. రాత్రికి రాత్రి అంచనాలకు మించి మంజూర్లు ఇస్తున్నారు. ప్రజలు సర్వం కోల్పోయి పనిచేయడానికి వీల్లేని పరిస్థితులు ఉంటే వాటి గురించి ఈ ప్రభుత్వం ఆలోచించడం లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, ఇంకా ఎన్ని ప్రాజెక్టుల్లో నిర్వాసితులకు ఇవ్వలేదన్న లిస్ట్ తెప్పించుకొని తక్షణమే వారికి ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. వీరికి కావాల్సింది ఇవ్వాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. ల్యాండ్ అక్విజేషన్ చట్టాలు చాలా పురాతనమైనవి. వీటిలో మార్పులు తీసుకురావాలి. గతంలో పార్లమెంట్‌లో దీని విషయమై సమగ్రంగా చర్చించడం జరిగింది. కానీ అది అలాగే ఉంది. ఆర్.ఓ.ఆర్. చట్టం ఏ విధంగా అమలౌతోందో తెలుసుకోడానికి ఐ.ఎ.ఎస్. అధికారులను బృందాలుగా చేసి పంపించారు. వారు చాలా సూచనలు చేశారు. అవి కూడా ఆచరణకు నోచుకోకుండా ఉన్నాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు వెంటనే ఎన్ని ప్రాజెక్టులైతే కడుతున్నామో, ఎంత మంది బెనిఫిషరీలు ఉన్నారో వారికి పునరావాసం కల్పించాలి. వారి లిస్ట్‌ని తెప్పించుకొని తగు విధంగా పునరావాసం కల్పించే ఏర్పాట్లు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు : అధ్యక్షా, మన ముఖ్యమంత్రి గారు అన్ని చర్యలు తీసుకొంటున్నారు కాబట్టి నేను ఎక్కువగా చెప్పాల్సిన అవసరం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : పది నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ కె. బాపిరాజు : పది నిమిషాలు కూడా అక్కర లేదు. తెలుగు గంగ ల్యాండ్ అక్విజేషన్ జరిగినప్పుడు మా తోటి శాసన సభ్యులు ఆనాడు సభలో అడుగుతుంటే, మినిమం రేటు అడిగితే

కూడా ఆ సిస్టమ్‌ని అడాప్ట్ చేయలేక ఆ డబ్బు సంవత్సరాలు పెండింగ్ పెట్టి, తరువాత ఇన్‌స్టాల్ మెంట్స్‌లో కూడా ఇవ్వడం జరిగింది. ఇది ఎంత బాధాకరమంటే, ఇంతకు ముందు యాదగిరి గారు అన్నట్లు, ఒక ప్రాజెక్టు కోసం, వారి తాతలు తండ్రులు ఇచ్చినటువంటి భూముల్ని పోగొట్టుకొని, సమాజం కోసం, భవిష్యత్తుకోసం త్యాగం చేసే కార్యక్రమాలను మనం వర్ణించలేము. ఈ విధంగా శ్యాక్రి ఫైజ్ చేసిన వ్యక్తులకు ఎంత ఇచ్చినా తక్కువే. ప్రభుత్వానికి తన పరిధులు ఉంటాయి. ఉన్నప్పటికి ఈ ప్రభుత్వం మ్యాగ్జిమంగా ఇవ్వడానికి ప్రయత్నం చేసింది. ప్రాజెక్టు కోసం ల్యాండ్ తీసుకొంటుంటే, వీలైతే ఆరు రెట్లు ల్యాండ్ ఇవ్వడం, ఆ రైతులకు గ్రామాలకు గ్రామాలు ఇళ్లు కట్టించి ఇవ్వడం ఆర్థిక సహాయం చేయడం లోన్స్ ఇవ్వడం, వారు తమ జీవితాలను త్యాగాలు చేశారన్నదాన్ని మనసా వాచా అర్థం చేసుకొని ప్రభుత్వం ఊహించని రీతిలో ప్రభుత్వం ఆ కార్యక్రమాలు చేశారు. ఈ ప్రాజెక్టులకు సైమల్టేనియస్‌గా కాంపెన్సేషన్ సొమ్ముని ఒక హెడ్ ఆఫ్ ఎకౌంట్‌లో పెట్టి పనులు ప్రారంభిస్తున్నారు. గతంలో ప్రాజెక్టులు టేకప్ చేయడం, కాంపెన్సేషన్ కోసం నిర్వాశితులు తిరగడం, చావడం తప్ప దానికి ప్రత్యేకమైన ప్యాకేజీ ఎప్పుడూ లేదు. నేడుఈ ప్యాకేజీలను ఒక సిస్టమ్యాటిక్‌గా పెట్టడం జరిగింది. ఉదారమైన ముఖ్యమంత్రి గారు ఉన్నారు కాబట్టి ఇస్తున్నారు. లేకపోతే ఇంతకంటే ఇచ్చే వారు వేరే ఎవరూ ఉండరూ. ఈ మహానుభావుడు రైతులకోసం ఏదైనా చేసే వారు. ఉదాహరణకు పోలవరం ప్రాజెక్టు తీసుకొందాము. బచావత్ 2000 సంవత్సరానికి పూర్తి చేసుకోమని చెప్పారు. దాన్ని శంకు స్థాపనతో కార్యక్రమాలు పెట్టుకొన్నారు కానీ పూర్తి చేయలేదు. ఆ రోజు ఆ ప్రభుత్వాలు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ ఇబ్బందులు వచ్చేవి కావు. ఈ నిర్వాశితులకు పరిహారం చెల్లించేందుకు ఆల్ పార్టీల వారు కలిసి ప్రజల్లోకి వెళ్లి వారి విషయాలు తెలుసుకొని ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి అడిగితే ఆయన కాదనరు. కాబట్టి అడగకపోతే మన తప్పే. కాబట్టి రిక్వెస్ట్ కాదు, రిప్రజంట్ చేసుకొంటే, let us represent as true legislators and get benefit to the real beneficiaries.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మేము మరో రోజు కోసం ప్రిపేరయ్యాము. కొన్ని తయారుచేసుకొన్ని డాక్యుమెంట్స్ ఇంట్లో ఉన్నాయి. ఇక్కడకు వచ్చిన తరువాత ఈ డిస్కషన్ పెడదామని అన్నారు.

మ. 12.50

మంత్రి గారు కూడా, సౌకర్యం కోసం ఏర్పాటు చేశామన్నారు. I am not disputing నేను కూడా పరిమితంగానే చెబుతాను. అన్ ఫార్చ్యునేట్లీ సిఎమ్ గారు ఉన్నారు. లాస్ట్ టైం కూడా కొంత మంత్రి గారు ఉన్నప్పుడు , ఇతర సబ్జెక్టుల మీద జలయజ్ఞం గురించి డిస్కషన్ చేసినప్పుడు నా అభిప్రాయం చెప్పడం జరిగింది. ప్రధానమైన విషయం, ముఖ్యమంత్రి గారు 2004 లో వారు అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగు ప్రాజెక్టులతో బాటు ఆంధ్ర దేశంలో ఉన్నటువంటి అనేక ప్రాజెక్టులకు మొత్తం నీరు వచ్చేలా, ఒక్క చుక్క నీరు కూడా సముద్రంలోకి పోకూడదనే లక్ష్యం, ధ్యేయం పెట్టుకుని వీలైనంతవరకూ రైతాంగానికి సాగు నీరు ఇవ్వడానికి ప్రాధాన్యతనిచ్చి ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి ప్రయత్నం గతంలో ఇంత కన్సర్టెడ్‌గా , అన్ని విధాలుగా ఆలోచించి ఎవరూ చేయలేదు. కాంగ్రెసు ప్రభుత్వాలు కూడా గతంలో ఉన్నాయి. అలాగే వేరే గవర్నమెంట్సు చాలా వచ్చాయి. వారు కూడా చేయలేకపోయారు. అన్నీ కలసి ఆలోచిస్తున్న సమగ్రమైన దృక్షథంతో, అన్ని వెనుకబడిన ప్రాంతాలకు నీరు ఇవ్వడానికి గల అవకాశాల గురించి ఆలోచన చేస్తున్నారు. కాబట్టి

స్థూలంగా మా పార్టీ విధానాలు కూడా చెబుతాను. ఈ జలయజ్ఞాన్ని బలపరచాలనే మేము భావించాము. మొదట్లో 26 ప్రాజెక్టులన్నారు, తర్వాత 46 ప్రాజెక్టులు అంటున్నారు. ఇప్పుడు ఇంకో 2 లేక 3 ప్రాజెక్టులు కలిపి చెబుతున్నారు. అదే 74 ప్రాజెక్టులు అంటున్నారు. సి.ఎమ్ గారు ఎవరడిగినా కాదు అనే వారు కాదు. నాకు తెలిసినంతవరకూ, వారు వారి దగ్గరకు ఎవరైనా ప్రాజెక్టు కావాలని వస్తే తప్పకుండా చేస్తారు. అనేక సందర్భాలలో వారు ఆ విషయం చెప్పారు. కాకపోతే ఈ రోజు లక్ష కోట్ల రూపాయలతో కోటి ఎకరాలకు సాగు నీటి పథకం ప్రవేశ పెట్టాలన్న మంచి ధ్యేయంతో, చిత్తశుద్ధితో వారు ప్రయత్నం చేస్తూ ఉంటే దానిని, ఆ ధ్యేయాన్ని దెబ్బకొట్టే విధంగా, ఆ యాంగిల్‌లో మనం మాట్లాడకూడదు. వీలయితే ఈ జలయజ్ఞాన్ని ఇన్ జనరలుగా బలపరుస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని కొనసాగించడానికి మనం చూడాలి. కావాలని విమర్శలు చేసే యాంగిల్‌లో కాకుండా సద్విమర్శలు చేస్తూ, ఇంకా కన్సర్టెడ్‌గా అవకాశాలు వున్నాయేమో చూడవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

ఎందుకంటే ఈ ప్రాజెక్టులు అందరికీ, అన్ని రకాలుగా ఒక్కసారిగా న్యాయం చేయలేవు. కొన్ని సందర్భాలలో కొన్ని ప్రాజెక్టులు కడుతూ ఉంటే కొన్ని ప్రాంతాలకు నష్టం జరుగుతూ ఉంటుంది. కొన్ని ప్రాంతాలకు లాభం జరుగుతుంది. నష్టం జరిగే వారికి ఏ విధంగా నష్టపరిహారం ఇవ్వాలి అన్నది ఆలోచన చేయాలి. అలాగే ఎక్కువ మందికి ఎలా లాభం చేయాలన్న దాని గురించి ఆలోచించాలి. గతంలో కూడా నేను చెప్పాను. రీహాబిలిటేషన్‌ను దృష్టిలో పెట్టుకుని జనరల్ పాలసీని మేము మాట్లాడటం చేస్తాం న్యాయంగా . కాకపోతే ఏ పరీవాహక ప్రాంతంలో ఏ ప్రాజెక్టులు తీసుకున్నా , ఆ పరీవాహక ప్రాంతంలోని జిల్లాలు, ఆ ప్రాంతంలోని భూములకి , రైతాంగానికి ఎక్కువ భాగం నీరు ఇస్తూ, ఆ ప్రాంత ప్రజలు క్షోభకు గురి కాకుండా, ఆ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు నీరు తీసుకు వెళితే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో, మేము మాట్లాడుతున్నాం . మేం ప్రాధాన్యతా క్రమంతో ఈ ప్రాజెక్టు తీసుకు పోవాలని చెప్పడం జరుగుతోంది. It has got its meaning ఎట్మాస్ఫియర్‌లో ఇందులో అపార్థం చేసుకోవలసింది ఏమీ లేదు. అట్మాస్ఫియర్ బాగలేనప్పుడు మనం కూడా ఆంధ్ర దేశంలో ఏదో ఒక అగ్గిపుల్ల వేసి గీద్దామనే యాంగిల్‌లో కాదు. అన్ని ప్రాంతాలకూ మంచి జరగాలన్న ఉద్దేశ్యంతోనే మేము ఈ విషయంలో పదే పదే ప్రస్తావించడం జరుగుతోంది.

అధ్యక్షా, ఇందులో మూడు రకాలైనటువంటి విషయాలను గురించి మనం బిఏసిలో చర్చించడం జరిగింది. అన్ని ప్రాజెక్టులనూ తీసుకుని మనం చర్చ చేయలేము. అలాగే అసలైంది తీసుకోకుండా ఏదో ఒక ఉప ప్రాజెక్టు తీసుకుంటే కూడా కాదు. ఆ విషయాన్ని గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పోలవరం ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్‌పి, తెలుగు గంగ ఈ మూడు ప్రాంతాలకు కూడా తీసుకుంటే బాగుంటుందనే అభిప్రాయంతో చెప్పారు, పునరావాసం గురించి కూడా ఇతర మిత్రులు అంతా చెప్పారు. నేను కూడా అంశాల లోతుకి వెడితే ఎక్కువ చెప్పవచ్చు .

అధ్యక్షా, ప్రధానంగా నేను పోలవరం ప్రాజెక్టుకే నా టైం సద్వినియోగం చేయడానికి ప్రయత్నం చేస్తాను. ఇతర అంశాలు కూడా సమయం ఉంటే చెబుతానండీ. నాకు తెలిసినంతవరకూ ఈ ప్రాజెక్టు గతంలో మెద్రాస్ స్టేట్‌లో బులుసు సాంబమూర్తి గారు ,వాళ్లు అంతా ఉన్న టైంలో, స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి కొంత చర్చ చేస్తున్నారు. రాంపాద సాగర్ ప్రాజెక్టు మీద. స్వతంత్ర్యం

తర్వాత కూడా చర్చ చేసి అప్పటి నుంచి ప్రాజెక్టు కడతాం కడతామని ప్రాజెక్టు చర్చోపచర్చల మీద ఉంది. ఎంత లోతుగా పరిశీలన చేసి, ఆలోచన చేశారో తెలియదు కాని అంజయ్య గారి పీరియడ్‌లో కూడా దానికి శంకుస్థాపన చేశారు కాంగ్రెసు ప్రభుత్వం. ఎన్‌టి. రామారావు గారు కూడా ప్రభుత్వం లోకి వచ్చాక వారు కూడా ఒక రాయి వేసి శంకుస్థాపన చేశారు. టిడిపి ప్రభుత్వంలో. అది 1980, ఇది 1983 తర్వాత. అదృష్టమో, దురదృష్టమో దాదాపు ఒక పాతికేళ్లు, దాదాపు 23, 24 సంవత్సరాలు విలువైనటువంటి టైం వృధా అయిపోయింది. లేక పోతే ఇన్ని వేల కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టులు కట్టవలసిన అవసరం లేదు. నేను గుర్తుకోసం చెబుతున్నాను. ఆ సమయంలో వెంగళ రావు గారు చీఫ్ మినిష్టరు. రూ. 370 కోట్లు ప్రణాళిక బడ్జెటు ఉంటే, చాలా సంతోషంగా చెప్పుకునే వాళ్లం . రాష్ట్ర ప్రణాళిక శాఖ . ఒకనాడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు మెయిన్ డ్యాం రూ. 115 కోట్లు దాని ఎస్టిమేషన్. ఇప్పుడు తవ్వడానికి ఒక చిన్న కాలువ కూడా రాదు. అదృష్టవశాత్తూ దానిని తీసుకున్నారు. కారణాలు ఏవైనా రెసిస్టెన్సు తక్కువ ఉంది. ప్రజలకు మరింత ప్రయోజనాలు వస్తాయి కాబట్టి , సామాజిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టులు కట్టగలిగారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ లేక ఎస్‌ఆర్‌ఎస్‌పి . ఇప్పుడు ఏదైనా చిన్నది ప్రారంభిస్తే దానికి కుశంకలు, అడ్డు లేకపోతే ఇంకా లేకపోతే దానిని ఇంకా బలవత్తరంగా చేయాలనే అభిప్రాయానికి వచ్చి, ఇక్కడ చర్చ అవసరానికి మించి చేస్తున్నామండీ.

ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు. ఇంత విలువైన ప్రాజెక్టు. సమగ్రమైన ప్రాజెక్టు తయారైతే, ఎక్కువ మందికి నీళ్లు, లేక పోతే కరెంటు ఉత్పత్తి అయ్యే అవకాశాలున్నాయి. కాబట్టి దీనిని ప్రియారిటీ బేసిస్ మీద తీసుకోవాలని చీఫ్ మినిష్టరు గారు ఆలోచన చేసి తీసుకున్నారు బాధ్యతగా. దాంట్లో నేనూ పర్సనల్‌గా, రెండు మూడు సందర్భాలలో ఆయనతో మాట్లాడటం జరిగింది. ప్రజలతో మాట్లాడించాము. అలాగే మెమొరాండాలు ఇచ్చాము. ఇతర ప్రయోజనాలు కలగడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

సార్, ఖమ్మం జిల్లాలో ఈ ప్రాజెక్టువల్ల ఒక్క ఎకరం కూడా సేద్యం కాదు. ఒక లక్షా 27 వేల ఎకరాలు, కొన్ని సందర్భాలలో 10, 5 తేడా ఉండవచ్చు కాని కొన్ని చోట్ల ఇంకా కూడా సర్వేలు కొన్ని చోట్ల జరుగుతున్నాయి. ఒక లక్షా 30 వేల ఎకరాలు మునిగిపోయేటువంటి పరిస్థితి ఉంది. సబ్‌మర్షన్‌కు గురైంది. అది ఎవరూ సేవ్ చేయలేము. ఇది కొద్దిగా బాధాకరంగా కనిపిస్తోంది. ఎందుకంటే అది షెడ్యూల్డు ట్రైబల్ ఏరియా. గిరిజనులు, పేద ప్రజలు ఎక్కువమంది ఉంటారు. మామూలు రైతాంగం ఉన్నారు. వాళ్లకు మాగ్జిమం బెనిఫిట్ జరగాలి. ఇప్పుడు ప్రాజెక్టు కడుతూ ఉంటే అది వివాదాస్పదం అని నేను అనను గాని, వీలైతే ఒక 4 లేక 5 మీటర్లు తగ్గించగలిగితే , కొంత సేవ్ అవుతుందని, ఒక 70 లేక ఇంకా ఎక్కువ గ్రామాలు సేవ్ అవుతాయని మాకు చెప్పే ఇంజినీర్సు చెబుతున్నారు. ఖమ్మం జిల్లాలో 270 గ్రామాలు ఖమ్మం జిల్లాలో ముంపుకు గురవుతున్నాయి. మేజర్ 205 గ్రామాలున్నాయని లెక్క ఇస్తున్నారు. నాకు తెలిసినంతవరకూ 272 గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయి. అలాగే , ఈస్టు గోదావరి జిల్లా, దేవీపట్నం తాలూకాలో ఒక 8 గ్రామాలు, వెస్టు గోదావరిలో పోలవరం తాలూకా, పోలవరం మండలంలో ఒక 8 గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయి. అంటే చాలా తక్కువ ఎవరికైతే చాలా ఎక్కువ ఉపయోగపడుతోందో వారికి అంటే ఈ ఈస్టు, వెస్టు గోదావరి జిల్లాలలో నీరు రావడం మూలంగా ఎక్కువ ఉపయోగం

ఉంటుంది, తర్వాత వారికి ఆ ప్రాంతంలో తక్కువ ప్రాంతాలు ముంపుకు గురి అవుతున్నాయి. అందుకని అక్కడ పెద్ద ఆందోళన ఉండి ఉండదు. కాని ఇక్కడ ఆందోళన ఏమిటంటే, మనకు అది రావడం మూలంగా ఒక్క ఎకరం కూడా పండదు, కాబట్టి నీరు వస్తాయని చెప్పుకునే సంతోషం లేదు. కాబట్టి ఇక్కడ కొంత ప్రాబ్లెమేటిక్‌గా ఉంది. అయితే, ఇక్కడ కడుతున్నారు. దురదృష్టమో, అదృష్టమో కొంతమంది కట్టమని, కట్టవద్దని , కట్టడానికి వీలు లేదని, అడ్డు సృష్టించారు. కానీ నెవర్, ఈ ప్రాజెక్టు కట్టడానికి , మా పార్టీ గాని, మేము గాని వ్యతిరేకం కాదు. దానిని కట్టవద్దని మేం చెప్పలేదు. ఆ ప్రాజెక్టును కట్టాలనే మేము చెప్పాము. ఆ ప్రాజెక్టు ఎంత అవసరమో అన్ని ప్రాంతాలకూ, ఆ నాడూ చెప్పాము. ఇప్పుడూ చెబుతున్నాం. బాధకలిగినా సరే ఆ అంశం మీద మేము నిలబడి ఉన్నాం . అదే సందర్భంగా దీని ఎత్తును తగ్గించడానికి ఏమైనా అవకాశం ఉందా? ఇందాక వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కూడా నిర్వాసిత మేరకు గరిష్టానికి పోకుండా , నిర్వాసితులను కనిష్ట మేరకు తగ్గించాలని . దీని వల్ల నష్టపడి ఇతర ప్రాంతాలకు పోవలసిన వారిని వీలైనంత సంఖ్యను తగ్గించడానికి , అంటే ముంపును తగ్గించడానికి ప్రయత్నం చేయాలని , అలాగే ఎస్‌టిలు, బలహీన వర్గాల వారి ప్రయోజనాలను తగు విధంగా సంరక్షిస్తూ, ప్రణాళికను రూపొందించింది.

మ. 1.00

అధ్యక్షా, ఇందులో దురదృష్టవశాత్తు, యస్.టిలే ఎక్కువ మంది దాదాపు 7 మండలాలలోని 27 వేల కుటుంబాలు ఆ ప్రాంతంలో రీహేబిలిటేషన్‌కి వెళ్లాలి. ఖమ్మం జిల్లాలో రెండు నియోజకవర్గాలలో మెజారిటీ భాగం ముంపుకు గురైంది. అయితే, అనివార్యంగా ప్రాజెక్టు కడితే ముంపుకు గురి కావలసిందే, వేరే మార్గం లేదు. తగ్గిస్తే, లాస్ట్‌టైమ్ అడిగిందే ఇప్పుడు కూడా అడుగుతున్నాను. ఏమైనా ఒరిస్సా, చత్తీస్‌ఘట్ ప్రాంతంలో ఉన్న 7,8 గ్రామాలు మునుగుతున్నాయని. కాస్త సబ్‌మర్షన్‌కి గురవుతుందని చెపుతున్నారే. ఆ మేరకైనా వారి గొడవ లేకుండా తగ్గింపు చేయడానికి, 3 అడుగులా, 5 మీటర్లా తెలియదు. నేనేమి అందులో ఎక్స్‌పర్ట్‌ని కాదు. Atleast పొన్నాల లక్ష్మయ్య గారంత ఎక్స్‌పర్టుని కూడా కాదు. ఎందుకంటే, ఆయన ఆ యాంగిల్‌లో ఇంజనీరింగ్ చదివాడు తరువాత దానిమీద ఉన్నారు. కాని, నాకు ఒక్క విషయం మాత్రం తెలుసు. ఎత్తు తగ్గించడానికి, తగ్గిస్తే ఏమిటీ, పెంచితే ఏమిటి. పెంచితే కరెంట్ ఉత్పత్తి బాగా పెద్ద ఎత్తున జరుగుతుంది. కరెంట్ కోసం ఇప్పుడు ఇన్ని గ్రామాలను ముంచాల్సిన అవసరం లేదు. ఇవ్వాళ్ల సైన్స్ డెవలప్ అయ్యింది కాబట్టి, కరెంట్ ఎక్కడపడితే అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఎక్కడ లిఫ్ట్ చేసి నీళ్లు పోస్తే, వర్షాలు ఉన్నాయి వాటిని వదిలేయండి. మామూలుగా కూడా గ్రావిటేషన్‌లో ఎత్తిపోస్తే, ఎన్నిచోట్ల అడ్డుపెట్టి ఎత్తిపోస్తే అక్కడ కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. నాకు తెలిసినంతవరకు దుమ్ముగూడెందగ్గర చేయవచ్చు. ఇంకా సింగిరెడ్డిపల్లి దగ్గర, దుమ్ముగూడెం పైన కాంతాలపల్లికి మధ్యలో between Warangal and Khamam District అక్కడా ఉత్పత్తిచేయడానికి అవకాశం ఉంది. సర్వేలు కూడా జరిగినాయి, ఎక్కడ వీలైతే అక్కడ చేయడానికి నాకేమి అభ్యతరం లేదు. పోలవరం కూడా maximum extent కరెంట్ ఉత్పత్తి చేయడానికి కావలసిన ఎత్తులు కట్టడానికి, నాకేమి అభ్యంతరం లేదు. కాని, అవసరానికి మించిన దీనిని కాన్సంట్రేషన్ అంతా ఒక్కదగ్గర పెట్టి. ఒక జిల్లాలో ఎక్కువ భాగం ముంపుకు గురవుతావుంది కాబట్టి. అందులో షెడ్యూల్డు ట్రైబ్స్ వారు కోర్టుకు పోయినా లేకపోతే సాధికారిక కమిటీలు, వెనక్కీ ముందుకు త్రిప్పుతున్నా అయిపోయింది. ఇప్పుడు అవన్నీ పాసై ఇంకా బయటకు ముందుకు వస్తున్నారు

తొందరగా హర్డిల్స్ అన్నీ పోవాలనే కోర్కె మీకెట్లాగైతే ఉందో. ప్రాజెక్టువల్ల ఉపయోగం జరగాలనే కోర్కె ఉన్న మాలాంటి వాళ్లకు కూడా ఉంది సార్. అదే సందర్భంగా వీలైతే పరిశీలన చేయండి. ఎంత వీలైతే అంతా, 10 గ్రామాలు సేవైనా, 20 గ్రామాలు సేవైనా మీకేమి పెద్ద లాభంలేదండి. మాకు లాభంకాదు కదా, మా ఊరైతే ఎట్లయినా మునిగిపోతుంది. నేను లాస్ట్ టైం చెప్పాను. అక్కడ ఒక అడుగు పెంచడంతో మా ఊరు మునిగిపోతుంది. అదుకని, మన ఊళ్ల గురించి కాదు. ఇతర ప్రాంతంలో ప్రాజెక్టు కట్టేచోటుకు, దాదాపు వంద కిలోమీటర్ల దూరంలో. భద్రాచలం క్రిందకి వంద కిలోమిటర్ల దూరం ఉంది. వంద కిలోమీటర్ల దూరంలోని గ్రామాలు కూడా మునిగిపోతున్నాయి. బహుశా, పెద్ద ప్రాజెక్టు కాబట్టి కొన్ని లక్షల చదరపు మైళ్లు విస్తీర్ణంగా ఉంటుంది కాబట్టి మునుగుతాయి. నేను కోరేది, ఒకవేళ అనివార్యంగా ముంపుకు గురైయ్యే ప్రాంతాలు ఉంటాయి కాబట్టి. వాటికి మీరు ఇప్పుడు ఇచ్చేది తక్కువని నేను అనడం లేదు. బహుశా, మీరు అనౌన్స్ చేసే ప్యాకేజీ, రిహ్యాబిలిటేషన్, ఆర్.ఆర్ ప్యాకేజీ కూడా ఉన్నదాంట్లో మెరుగైన ప్యాకేజ్ ఇచ్చామని గతములో చెప్పారు. మేము ఇంతకుముందు పోల్చి చూస్తే, ఎప్పుడూ ఇంత ప్యాకేజ్ ఇవ్వలేదు. కాని, అదే సందర్భంగా నేను గవర్నమెంట్ నుంచి ముఖ్యమంత్రిగారిని, వారి మంత్రివర్గ సహచరులను కోరేది. ఇవాళ్ల, ఉన్నటువంటి ఎకానమీ, ఇవాళ్ల ఉన్నటువంటి భూమి, ఇవ్వాళ్ల ఉన్నటువంటి ఈ డెవలప్‌మెంట్ వరల్డ్‌లో. ఆంధ్రదేశంలో ఏమూలకు పోయినా, ఒక యకరం భూమి కొనండి ఎక్కడైనా. ఇక్కడ యకరానికి మొత్తం అన్నీ కలిపి రూ.1,15,000 ఇస్తున్నాము. దురదృష్టవశాత్తు రూ.1,15,000 లతో యకరం భూమి వచ్చే పరిస్థితి ఏ మారుమూల ప్రాంతంలో కూడా లేదు. మీరు మా పీరియడ్‌లో బాగా ఉందటే, మేము కూడా సంతోషిస్తున్నాము. మన పీరియడ్‌లో బాగున్నందుకు సంతోషమే. రైతాంగానికి ఇతర ప్రాంతాలలో డబ్బు వస్తావుంది కాబట్టి సంతోషమే. కాని, ఎవరికైతే పొలం మునిగిపోతావుందో వాళ్లకు మేలు జరగాలి. రూ.1,15,000తోటి మేలు జరగడం లేదు. పైగా ఒక కంపేరిటీవ్ స్టడీ కూడా చెప్పాను. విచ్చక్షణ చూపెట్టవద్దు, ఇతర ప్రాంతాలలో కొద్దిగా ఎక్కువ తక్కువలున్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఉన్నాయి, ఖమ్మం జిల్లాలో మునిగిపోయే భూములకు రూ.1,15,000 ఇస్తే. లోయర్ మానేరు డ్యాం గురించి గతములో కంపేరిటీవ్ స్టడీ చేశాను. నేను ముఖ్యమంత్రిగారితో గతములో మాట్లాడాను. ఎల్.యం.డిలో ఉన్నటువంటి నష్టపరిహారం ఏదైతే ఉందో. లేకపోతే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో ఉన్న నష్టపరిహారం యకరానికి ఎంత నష్ట పరిహారం వుందో. కరీంనగర్, వరంగల్ ప్రాంతంలో ఉందికాబట్టి. ఆ ప్రాంతాలలో ఎంత నష్టపరిహారం ఇస్తున్నారో, ఆ నష్టపరిహారమైనా దయచేసి ఇక్కడ ఇవ్వండి. అక్కడ రూ.1,70,000 ఉంది, పంటకు నీళ్లు ఉన్న ప్రాంతంలో రూ.2,15,000 వరకు ఉంది. ఇక్కడ ట్రైబల్ ఏరియా ఇప్పుడేమి transactions లేవు కాబట్టి. షెడ్యూల్డు ఏరియాలో ఇంత రేటు ఉందని నేను చెప్పలేను. ఎందుకంటే, 30 ఏళ్లనుంచి transactions లేవు సార్. కాని, నాకుతెలిసినంతవరకు కండకలిగిన భూమి, నల్లరేగడి భూమి. సెబరీ, గోదావరి లంకప్రాంతంలో రూ.10 వేల కంటే ఎక్కువకు కౌలుకు తీసుకొని కౌలుకు చేసేటువంటి భూమి ఇవాళ్ల మునిగిపోతావుంది. ట్రైబల్స్‌వి, నాన్–ట్రైబల్స్ అయిన గిరిజనేతర పేద ప్రజల భూములు కూడా మునుగుతున్నాయి. వాళ్లకు వీలైనంత ఎక్కువ, ఇంతకంటే కొంచెం బెటర్ ప్యాకేజ్ ఇవ్వండి. వీళ్లను మనం బయటకు తీసుకురాలేము. If possible, ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వడానికి మీరు ఇతర చోట్ల ఎట్లయితే పెద్దమనస్సుతో చేస్తామన్నారో. దీనిని కూడా రీకన్సిడర్ చేసి, ఎట్లయినా మునిగిపోయి ఇతర ప్రాంతాలకు పోవాలి, రీసెటిల్‌కావాలి, పోయేవాళ్లు సంతోషంతో పోవాలి, బాధతో పోకూడదు. ఆ బాధ కలిగించకుండా, అప్‌లిఫ్ట్ అవుతావుంటే ఎవరికైనా బాధ

ఉంటుంది. కాని ఉన్నదాంట్లో తక్కువ బాధతోని ఇతరచోటకుపోయి. పోయినచోట, తిగిరి కుటుంబంతో అక్కడ ఏదైనా పునరావాసం ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించడానికి, చూడమని నేను కోరుతూ వున్నాను. This will apply to రాజీవ్ సాగర్, ఇందిరా సాంగర్. ఎక్కడైనా కాని ఆ పరివాహక ప్రాంతంలో మనకు భూములు ఇంకాకావలసి వస్తాయి. ఇంకా కాలువలకు కావలసి వస్తే, రేపు మళ్లీ ప్రాజెక్టుల, ఇతర కాలువలు పెడుతూ వున్నాం. దుమ్ముగూడేం ప్రాజెక్టు కూడా వస్తే, దానికి కూడా త్రావ్వాలి. ప్రతిదానికి కాస్త, ఇంతకంటే మెరుగైన ప్యాకేజీ ఇవ్వడానికి ప్రయత్నం చేయండి. డబ్బైతే, ఈ ప్రాజెక్టు క్రింద అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ రూ.2,051 కోట్లకు ఇచ్చారు. కాని ఖర్చుపెట్టింది మాత్రం ఇప్పటివరకు రూ.100 కోట్లే ఖర్చుపెట్టారు. అంటే క్రింద నత్తనడకన జరుగుతావుంది. కాని ప్రాజెక్టు కడుతున్నాము కాబట్టి వాళ్లందరికీ భయముంటది. ఆ భయముండే రైతాంగానికి, పేద ప్రజలకి, ముఖ్యంగా గిరిజన ప్రజలకి. ఎందుకంటే మీ లెక్కలలో కూడా వాళ్లే ఎక్కువ మంది ఉన్నారు. నూటికి డెబ్బైమంది గిరిజన ప్రజలే ఎఫెక్ట్ అవుతారు. తతిమా పేద వర్గాలు ఎఫెక్ట్ అవుతారు కాబట్టి. వాళ్లను త్వరగా ఆదుకోవడానికి చేసే ప్రయత్నం. Whether it is in West Godavari part or East Godavari part, mainly in Khammam district which is highly being benefited by this project. ఈ ప్రాజెక్ట్ వల్ల ఒక్క యకరం కూడా సేద్యంకాని ప్రాంతానికి. కొద్దిగా విశాలమైన భావంతో ఇతర ప్రాంతాలతోబాటు చేయగలిగారనే అభిప్రాయం ఉంటే బాగుంటుంది. అట్లాగే, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద కూడా ఇంకా ఇవ్వాల్సిన డబ్బు ఉంది. నేను ముఖ్యమంత్రిగారి సొంత జిల్లా రాజంపేట ప్రక్కన కూడా, ఇంకా డబ్బులు ఇవ్వవలసిన గ్రామాలు నాలుగైదు ఉన్నాయి. నేను లిస్ట్ తీసుకు రాలేదు. 10 రోజుల క్రితం వరకు కూడా డబ్బు పే చేయాల్సిన ప్రాంతాలు ఉన్నాయి. ఎందుకంటే వెనుకట కట్టినటువంటి ప్రాజెక్టులలో విజయభాస్కరెడ్డిగారు వచ్చినప్పుడు. కొద్దిగా శ్రీశైలం ముంపు ప్రాంతంలో, కర్నూల్ జిల్లాలో కొన్ని డబ్బులిచ్చారు, నాకు తెలుసు. ఆట్లా వెనుకట కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ కూడా ఇంకా డబ్బురానటువంటి వాళ్లు ఉన్నారు. ఈ క్రొత్త పాలసీలలో కొంత బెటర్, రాజశేఖర్ రెడ్డిగారు వచ్చిన తరువాత ఈ పాలసీ ఏదైతే 2005లో తీసుకున్నారో, డెఫెనెట్‌గా బెటర్ సార్. ఎందుకంటే, డబ్బులిచ్చి, భూమిని తీసుకొని కడుతున్నారు కాబట్టి. ఆ రైతాంగం లాభపడే పరిస్థితి వుంది. లేకపోతే ప్రాజెక్టులవల్ల నష్టపడే రైతులు, పేదప్రజలు కొద్దోగొప్పో సంతోషంతో ఇతర ప్రాంతాలకు పోవడానికి అవకాశాలు ఉంటాయి. దీనిని పరిశీలన చేయమని, సమగ్రమైన ఆలోచన మీరేవైతే చేస్తున్నారో, ఆ ఆలోచనలలో రిహ్యాబిలిటేషన్‌కు సంబంధించిన అంశాన్ని మాత్రం మీరు మరీమరీ పరిశీలన చేయాలి. Once for all settlement కాబట్టి. మళ్లీ మనం ఏమైనా సహాయం చేయాలన్నా చేయలేము సార్. ఇప్పుడే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కందిపప్పు, నూనె లకు కూడా రూ.270 కోట్లు పేద వాళ్లకు, సామాన్య ప్రజానీకానికి కార్డుల మీద ఇచ్చేవారికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మ. 1.10

ప్రాజెక్టులన్నీ కలిపితే చాలా లక్షల ఎకరాల భూమి ఉంటుంది . చాలా లక్షల మంది ప్రజలు involve అయి ఉన్నారు . రిహబిలిటేషన్‌కు ప్రధానమైన పాత్ర ఇవ్వడానికి ఆలోచన చేయండి సార్. You are in the chair sir. ఈ కోర్కెను మన్నించి ఈ ప్రభుత్వాన్ని సహాయం చేయమని కూడా అడుగుతున్నాం . ముఖ్యమంత్రిగారు చివర్లో ఏదైనా ఆలోచించే స్పందించమని కోరుతున్నాను .

దీన్ని consider చేస్తామని గతంలోప్రజలకు చెప్పారు, మంత్రిగారు కూడా హామీ ఇచ్చారు కానీ మెటీరియల్‌గా అక్కడేమీ జరుగలేదు . దయచేసి పరిశీలన చేయండి అన్ని ప్రాంతాలతో పాటు ఆ ప్రాంతాన్ని కూడా కలుపుకుపోవడానికి వీలుంటుందని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు:- అధ్యక్షా, ఈ పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి మా పార్టీ వైపునుంచి కూడా అనేక సూచనలు గతంలో చేయడం జరిగింది. మేం ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదు . ప్రాజెక్టులు కట్టే దగ్గర, నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయడం కోసం ముంపుకు గురి కాకుండా ఉండే విధంగా ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించాలని మా వైపునుంచి సూచనలు చేయడం జరిగింది . చాలా మంది అనుభజ్ఞులైన మేధావులు కూడా అట్లాంటి సూచనలు చేశారు . కానీ దురదృష్టం ప్రభుత్వం వారు అనుకున్న పద్ధతిలోనే ప్రయాణం చేస్తున్నారు . ఇప్పుడు ఈ ప్యాకేజీ విషయానికి సంబంధించి కూడా పోలవరం ప్రాజెక్టు క్రింది సుమారు 275 గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయన్న విషయం తమరికి తెలుసు . అయితే గవర్నమెంటు ఇచ్చిన లెక్కలలో 2,500 కోట్ల నిర్వాసితుల ప్యాకేజీకి ఇప్పటి వరకు వంద కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారని ఇవ్వడం జరిగింది . అంటే చాలా లోపంగా అమలు జరుగుతుందనేది దీన్ని బట్టి మనకు అర్థం అవుతుంది. అదే విధంగా ప్యాకేజీ కొంత వరకు ఉపయోగంగానే ఉంది అనేది అభిప్రాయ పడుతున్నాం. అయితే అదే సందర్భంలో లోపాలు మాత్రం చాలా జరుగుతున్నాయి అధ్యక్షా, ఆ లోపాలను సవరించాల్సిన అవసరం ఉన్నది. ఉదాహరణకు పెద్దగడ్డ ప్రాజెక్టుకు సుమారు 27 గిరిజన గ్రామాలకు దారి లేదు, ఆ దారిని తొందరలో వేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అటువంటి ప్రతిపాదనలు లేవు . అదే విధంగా సూరి పాలెం, భూపతి పాలెం, ముండ్ల కమ్మ యస్.యల్.బి.సి మొదలగు ప్రాంతాలలో ప్యాకేజి సక్రమంగా అమలు కాని పరిస్థితి ఉన్నది . యల్లంపల్లి నిర్వాసితులేమో మాకు నష్ట పరిహారం చెల్లించాలంటే లాఠీ చార్జి చేసి కేసులు పెట్టినటువంటి పరిస్థితులు కూడా ఉన్నాయి అధ్యక్షా . గౌరవ ముఖ్యమంత్రిగారు ధరల విషయంలో మేము కూడా నల్లగొండ జిల్లాకు సంబంధించి రిప్రజెంటు చేశాము . గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారులకు కూడా చెప్పారు అధ్యక్షా ఏదో చూడండయ్యా రైతులది కొంచెం ఎక్కువనో తక్కువనో చూడండి అని కూడా ఉధారమైన భావనతో చెప్పారు . కానీ కింది అధికారులు మాత్రం గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన ఆదేశాలను పాటించడం లేదు . మా జిల్లాలో కొన్ని ప్రాంతాలలో అసైండు భూములకు డబ్బులు ఇచ్చారు . SLBC ప్రాంతంలో వాటికి డబ్బులు ఇవ్వడం లేదు . కారణం ఏమిటంటే అధికారులు తగినటువంటి సమాధానం చెప్పే పరిస్థితులలో లేరు . బంజరులు, పొరంబోకులు, చెరువు లోతట్టు భూములను పేదలు చాలా సంవత్సరాల నుంచి సేద్యం చేసుకుంటున్నారు అధ్యక్షా . గవర్నమెంటు ఏం చెబుతుందంటే వాళ్లకు పట్టాలు లేవు కాబట్టి ఆ భూములకు మేము నష్టపరిహారం ఇవ్వము అని చెబుతున్నారు . కానీ తర తరాల నుంచి ఆ భూములను సేద్యం చేసుకుంటున్నారు, అనుభవిస్తున్నారు, అందులో SC లు ST లు BC లు పేదలైనటువంటి వాళ్లు ఉన్నారు . దయతో వాళ్లందరికీ పట్టాలు ఇవ్వడంతో పాటు వాళ్లకు నష్ట పరిహారం కూడా చెల్లిస్తే సాంప్రదాయకంగా పేద కుటుంబాలు వాటిని అనుభవిస్తున్నారు కాబట్టి ఆ విషయంలో ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించాలని నేను కోరుతున్నాను . అదే విధంగా అసైండు భూములకు సంబంధించి ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వవలసిన అవసరం లేదు అని పలు సందర్భాలలో చెప్పారు . అసైండు భూములకు కూడా పట్టా భూములకు ఏ విధంగా నష్ట పరిహారం ఇస్తున్నారో ఆ విధంగా నష్ట పరిహారం ఇచ్చి పేదలను కూడా ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని

కోరుతున్నాను అధ్యక్షా . అదే విధంగా ధరల విషయంలో కూడా కొన్ని జిల్లాలలో ఒక తీరుగా ఇంకొక జిల్లాలో ఇంకొక తీరుగా అమలు జరుగుతున్నాయి . గతంలో మాజిల్లాకు సంబంధించిన విషయంలోనే ఆ లోపాలను వివరంగా తెలియజేయడం జరిగింది, బహుశా ఆ విషయాలు వారికి కూడా తెలిసి ఉంటాయి . అందుకే ధరల విషయంలో నిష్పాక్షికంగా వ్యవహరించాలి . ముఖ్యంగా పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా ఏ మూలకు చూసినా ధరలు విపరీతంగా పెరిగాయి అధ్యక్షా . లక్ష రూపాయలు పెట్టి ఒక ఎకరా భూమి తీసుకుంటే సంవత్సరానికే నాలుగు లక్షలు, అయిదు లక్షలు ఎకరానికి పెరిగింది . దాని వల్ల రైతులు ఏడుస్తున్నారు అధ్యక్షా . అందువల్ల ఇంకా సానుకూలంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది . ప్రాజెక్టులు కట్టడానికి వాళ్లు ఎంతో త్యాగం చేస్తున్నారు . ధరలు అమ్ముకున్న తర్వాత రెండింతలు మూడింతలు పెరిగిపోతున్నాయి . చాలా ఉదారంగా ప్రభుత్వం ఆ విషయంలో ఆలోచించాల్సిన అవసరం ఉందని నేను తమరి దృష్టికి తీసుకు వస్తున్నాను . ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ముంపుకు గురవుతున్న గ్రామాలు ఉన్నాయి అధ్యక్షా, ముంపుకు గురవుతున్న గ్రామాలే కాదు దాదాపు 3, 4 కిలో మీటర్ల దూరంలో కూడా నీళ్లు నిలబడి ఇళ్లలోకి కూడా నీళ్లు వస్తున్నాయి . మొత్తం పదు పట్టి కూలిపోయే దశలో ఉన్నది అధ్యక్షా . అందువల్ల ఆ గ్రామాలను కూడా సర్వే చేసి నష్టపోతున్నటువంటి ఇండ్లకు ఎక్కడెక్కడైతే నీరు నిల్వ ఉండి నష్టపోతున్నారో పేదలు వాటిని కూడా పెరిఫై చేసి వాళ్లకు కూడా పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉంది . ఈ మధ్యనే పోలవరం, యల్లంపెల్లి ప్రాజెక్టులను సందర్శించి వచ్చాను . ఆ గ్రామాలలో పేదలు అదే అడుగుతున్నారు ప్రాజెక్టులు కట్టి నీళ్లు నిల్వ ఉన్న ఈ సందర్భంలోనే కొన్ని గ్రామాలలో నీళ్లు వస్తున్నాయి . ఊట పెరిగి పదు ను వస్తున్న పరిస్థితి ఉన్నది . అందుకని మా పరిస్థితి ఏమిటి? మాకు ఎప్పుడు నష్ట పరిహారం చెల్లిస్తారు అనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నారు . ఇంకో ముఖ్యమైన విషయం సర్వ యేర్లు లేకపోవడం వల్ల భూసేకరణ చాలా జాప్యం జరుగుతున్నది . సకాలంలో సర్వే జరుగడం లేదు . దానివల్ల నిర్వాసితులకు సకాలంలో డబ్బులు అందడం లేదు . ఉదాహరణకు మా జిల్లాలో కేవలం 37 మంది మాత్రమే సర్వేయర్లు ఉన్నారు అధ్యక్షా . SRSP ప్రాజెక్టు కానీ అదే విధంగా SLBC ప్రాజెక్టు క్రింద కానీ మేము కలెక్టర్‌ను అడిగితే వాళ్లు ఏమంటున్నారంటే సర్వేయర్ల కొరత చాలా తీవ్రంగా ఉంది అని . కొత్త వాళ్లను తెద్దామంటే ఈ మధ్య రియల్ ఎస్టేట్ వ్యాపాంపం బాగా పెరిగి ప్రైవేట్ సర్వేయర్లు కూడా దొరకడం లేదు . ఒక్కొక్కరు వేల రూపాయలు తీసుకొని బయటకు పోయి సర్వేయర్లు దొరకని పరిస్థితి ఉన్నది . అందుకని సర్వేయర్‌ను అదనంగా ఇచ్చి సర్వే చేయించి సకాలంలో నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ రుద్రరాజు పద్మరాజు:- అధ్యక్షా, పోలవరం మరియు SRSP, తెలుగు గంగ మీద పునరావాసం కోసం ఈ డిస్‌కశన్‌లో నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ , పోలవరం ప్రాజెక్టు మనం ఈనాడు నిర్మాణాన్ని తలపెట్టి వేగవంతంగా ముందుకు వెల్తున్నటువంటి తరుణంలో దీనికి చరిత్ర ఒక్కసారి చూసినట్లయితే ఈ రాష్ట్రంలో ఎంతో మంది ఎన్నో పార్టీలు అటు సమిష్టిగా కానీ, స్వతంత్రంగా కానీ పోలవరం ప్రాజేక్టు రావాలి దీని ద్వారా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు కానీ, కృష్ణా కానీ అటు విశాఖ కానీ సమగ్ర అభివృద్ధి జరగడానికి ఇది దోహదపడుతుంది అనే భావనతో అన్ని పార్టీలు ఒక్క TRS తప్ప మిగిలిన పార్టీలన్ని కూడా సమిష్టిగా దీని కోసం కృషి చేసిన మాట వాస్తవం అని చెబుతూ మరి మీకు తెలుసు 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన

తర్వాత మా ప్రియతమ నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు జలయజ్ఞం కార్యక్రమం చేపట్టినప్పుడు పెండింగులో ఉన్న 26 ప్రాజెక్టులను కట్టాలని దృఢ సంకల్పంతో ఉన్నప్పుడు మా పార్టీ వారే కాకుండా మిగిలిన వారు కూడా అందరూ వచ్చి పోలవరాన్ని కట్టడం ద్వారా ఆ ప్రాంతం యొక్క అభివృద్ధికి మీరు కృషి చేయాలని చెప్పినప్పుడు ఆయన పెద్ద హృదయంతో దానిని మన్నించి ఆ కార్యక్రమానికి రూపకల్పన చేసినటువంటి రాజశేఖర్ రెడ్డి గారిని ఈ సందర్భంగా నా ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను . నేను చాలా అదృష్టవంతుడను అనుకుంటున్నాను అధ్యక్షా. ఎందుచేతనంటే పోలవరం ప్రాజెక్టు శంకుస్థాపన చేసినప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలో రాజశేఖర్ రెడ్డి గారు వచ్చి ఆ కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు వారితో పాటుగా మేము కూడా ఆ సభలో భాగస్వాములై పాలు పంచుకోవడం నా జన్మ ధన్యమైందని చెప్పి నేను భావించాను అధ్యక్షా . మరి మీకు తెలుసు అధ్యక్షా, ఈనాడు ఈ పోలవరం ప్రాజెక్టు వల్ల అటు తూర్పు గోదావరి కానీ ఇటు పశ్చిమ గోదావరి కానీ, కృష్ణా కానీ, విశాఖపట్నం కానీ ఈ నాలుగు జిల్లాలు ముంపుకు గురైన గ్రామాలు సుమారుగా 276గ్రామాలు ఉన్నాయి . మరి దానిలో తూర్పు గోదావరి నుంచి 42 గ్రామాలైతే మరి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి 29 గ్రామాలు ముఖ్యంగా ఖమ్మం జిల్లా నుంచి 205 గ్రామాలు ఈ యొక్క ముంపుకు గురి అవుతున్నాయి అధ్యక్షా . ఈనాడు ఏదైనా ఒక ప్రాజెక్టు చేపట్టినప్పుడు దానిలో కష్ట నష్టాలు, లాభ నష్టాలు కూడా ఉంటాయి అది ఈ సందర్భంగా చెబుతున్నారు . అధ్యక్షా, ఈ ముంపు బారిన పడినటువంటి ఈ గ్రామానికి ఏ విధమైన పునరావాసం ఇవ్వాలని ఆలోచన చేశారు .

మ. 1.20

కష్టనష్టాలుంటాయి. లాభనష్టాలు కూడా వుంటాయని చెప్పి ఈ సందర్భంగా చెప్పకతప్పదు. అధక్షా, మరి ఈ ముంపు బారిన పడినటువంటి ఈ గ్రామాలకి ఏ విధమైనటువంటి పునరావాసం ఇవ్వాలనేటటువంటి ఆలోచన చేశారు. ఇదివరలో వున్నటువంటి ప్రభుత్వాలు ఏదైనా ఒక ప్రాజెక్టు కట్టాలంటే మరి దానికి పునరావాసంగాని, మరి రిహాబిలిటేషన్ గాని ఏ విధంగా చేయాలనేటటువంటి దానిలో సరైనటువంటి ఆలోచన వారు చేయలేదని చెప్పి మరి చాలా మంది భావిస్తున్నారు. కానీ ఈ ప్రభుత్వం ఇటువంటి బృహత్తరమైనటువంటి ప్రాజెక్టును కట్టినపుడు మరి ముందే దానికొక చక్కని పునరావాస ప్యాకేజీని ఇవ్వాలని చెప్పి రూ.2,051.00 కోట్లు దానికి కేటాయించడం ద్వారా అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ కూడా చేసినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. (చప్పట్లు) మరి ఇప్పటికే వంద కోట్ల రూపాయలు దాని కోసం ఖర్చు పెట్టింది. తూర్పు గోదావరి జిల్లా కు సంబంధించి ఈ పునరావాస కార్యక్రమానికి సుమారుగా మరి 5,340 ఎకరాలను కూడా గుర్తించడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను. ఏ రైతు అయితే పుడమి తల్లిని నమ్ముకుని జీవితాన్ని సాగిస్తాడో మాతృ మూర్తికి ఏ విధమైనటువంటి గౌరవం ఇస్తాడో పుడమి తల్లికి కూడా అదే విధమైనటువంటి గౌరవం ఇచ్చేటటువంటి సంస్కారం, సంస్కృతి మనకు వుందని చెప్పి మనవి చేసుకుంటున్నాను. మరి దీనిని దృష్టిలో వుంచుకుని వారికి చక్కని ప్యాకేజి ఇవ్వడం ద్వారా వారి భవిష్యత్తు బంగారు బాటగా వుండాలని చెప్పి వారి యొక్క ఆవాసాలు కూడా అదే విధంగా ఆదర్శంగా వుండాలన్న ఆలోచనతో మంచి ప్రదేశాల్లో వారికి కూడా గృహావసతి కల్పించాలని కూడా మరి ఈనాడు చేయడం జరిగింది. మరి దీని వల్ల ఏడు లక్షల ఇరవై వేల ఏకరాలకు సాగునీరు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈనాడు చూడండి 970 మెగావాట్ల విద్యుత్ హైడల్ పవర్‌ను కూడా దీని ద్వారా మనకు లభ్యమవుతుంది. మరి ఈ విధంగా ఇంత విద్యుత్తును మనం ఉత్పత్తి

చేయడం ద్వారా ఇటు తెలంగాణా గాని, రాయలసీమలో వున్నటువంటి అదేక ప్రాంతాలను కూడా సస్యశ్యామలం చేయడానికి ఈ విద్యుత్ ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి చక్కనైనటువంటి ప్రాజెక్టు, బృహత్తరమైనటువంటి ప్రాజెక్టు మరి అనేక విధాలుగా ఉపయోగ పడే టటువంటి ఈ ప్రాజెక్టు, దాని కోసం త్యాగం చేసినటువంటి రైతాంగానికి మరి మంచి ప్యాకేజి ఇవ్వడం ద్వారా వారి యొక్క భవిష్యత్తు బంగారు బాటగా వుండడానికి తీసుకున్నటువంటి చర్యలు ఎంతైనా ప్రశంసనీయమని చెప్పి ఈ సందర్భంగా చెబుతూ మరి అదే విధంగా ఈ ఏడు లక్షల ఇరవై వేల ఎకరాలే కాకుండా మనకు గుంటూరు గాని, ప్రకాశం గాని, అటు శ్రీకాకుళం గాని, విజయనగరం గాని, ఇక్కడ కూడా పదహారు లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేటటువంటి సౌలభ్యం కూడా ఈ ప్రాజెక్టు ద్వారా వుందని నేను మనవి చేస్తూ, ఈ పునరావాస కార్యక్రమానికి సరైన సమయంలో రైతాంగాన్ని ఆదుకునే విధంగా వారికి మరింత శ్రేయస్సు కోసం మీరు చేయాలనే భావనతో మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిష్టర్ ఛైర్మన్: మిష్టర్ యం .వి.యస్ .శర్మ ,

శ్రీ యం .వి.యస్.శర్మ : అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి, ఈ అర్.అర్.ప్యాకేజీకి సంబంధించిన రిపోర్టు అసమగ్రంగా వుందని నేను భావిస్తున్నాను. మొదటిది సుమారు లక్ష పైబడి ఎకరాల భూమి మునుగుతుంది. ఇందులో భూమికి భూమి క్రింద కేటాయించింది మూడు జిల్లాలకు కలిపితే 40,959 ఎకరాలు అన్నట్లు ఈ రిపోర్టులో వుంది. ఇంక మిగిలింది ఎక్కువగా అడవి భూమి అయింది. అడవికి సంబంధించి ఇప్పుడు 2008వ సంవత్సరం జనవరి నెలలో అటవి హక్కుల చట్టం వచ్చింది. గిరిజనులకు సాంప్రదాయంగా అడవి మీద ఉండే హక్కును చట్టబద్ధం చేశారు. ఆ హక్కు ఇప్పుడు ఈ మునిగిపోయే ప్రాంతంలో వున్నటువంటి గిరిజనులకు అందరికి వుంది. అది రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్టు. ఈ రోజు క్రొత్త ప్రాజెక్టును అనౌన్సు చేశారు కాబట్టి అక్కడ నిర్వాసితులయ్యే గిరిజనులకు అక్కడ వున్న వారికి అడవి మీద హక్కు లేదని అనలేము. రెండు విధాలైనటువంటి హక్కులు వుంటాయి. సామూహిక హక్కు, వ్యక్తిగతంగా వారు సాగు చేసుకునేటటువంటి భూమి మీద వుండే హక్కు ఒకటి. ఈ రెండింటికి సంబంధించి ఎంత భూమి గిరిజనులకు ఆ ప్రాంతంలో కోల్పోతున్నటువంటి ప్రాంతంలో, వాళ్లు అడవిని కోల్పోతున్న దానిలో గిరిజనులకు ఇప్పుడు క్లైమ్ చేసే హక్కు ఎంత వుంది. ఎన్ని ఎకరాలు, సామూహికంగా ఎంత వున్నది. వ్యక్తిగతంగా ఎంత వుంది అనేటటువంటిది ఒక అంశం వుండాలి. రెండవది 5th షెడ్యూలు కు సంబంధించిన ప్రాంతం కొంత వుంది. ఆ 5th షెడ్యూలు ఏరియాలో వున్నటువంటి గిరిజనులను అక్కడి నుండి తీసి వేరే చోట వారికి పునరావాసం కల్పించినపుడు వేరే చోట కూడా ఆ 5th షెడ్యూలు ఏరియాలోనే కల్పించాలి. లేదంటే 5th షెడ్యూలు ఏరియా దాటి బయటికి వారికి పునరావాసం కల్పిస్తే, వాళ్లకు సహజ సిద్ధంగా రాజ్యాంగం కల్పించినటువంటి కొన్ని హక్కులు పోతాయి. ఆ రకంగా వాళ్ల హక్కులను తృణీకరించే అధికారం మనకు లేదు. కాబట్టి 5th షెడ్యూలు ఏరియా కవర్ అయ్యే ప్రాంతం ఎంత. అందులో ఎన్ని కుటుంబాల గిరిజనులు వున్నారు. వాళ్లకు ఇప్పుడు ఎక్కడ పునరావాసం కల్పిస్తున్నారు. వాళ్లందరికి భూమి ఎక్కడి నుండి సేకరిస్తున్నారు. ఈ అంశాలనేటటువంటివి ఇందులో లేవు. ప్రివెంటివ్ ట్రైబల్ గ్రూప్‌కు సంబంధించి ప్రత్యేకమైన సంరక్షణఅనేటటువంటిది కూడా గిరిజన రక్షణలో బాగంగా వుంది. ఎన్ని ప్రివెంటివ్ ట్రైబల్ గ్రూప్స్ కుటుంబాలు, ఎన్ని కమ్యూనిటీలు దీనిలో ఎఫెక్టు

అవుతున్నాయనేటటువంటిది ఒక అంశం . అది దీనిలో ప్రస్తావన లేదు. గిరిజనులు, గిరిజనేతరులు మొత్తం అందరిని యూనిఫారంగా ఒకే క్యాటగిరి క్రింద అంకెల రూపంలో ఇచ్చారు. నేను చిన్నప్పుడు చదువుకున్న కథలో ఇద్దరు అన్నదమ్ములు ఆస్థిని పంచుకోచూసారు. వారి దగ్గర ఒక ఆవు వుంది అధ్యక్షా. అన్న కొంచెం గడుసు వాడు. తమ్ము డు కొంచెం గిరిజనుల లాగా అమాయకుడు. అన్నేమో ఆవు వెనుక భాగం తీసుకున్నాడు. తమ్ముడికి ముందు భాగం ఇచ్చాడు. గడ్డి మోపడం తమ్ముడిపని, పాలు, పేడ తీసుకోవడం అన్న పని అయ్యింది. ఇది తమ్ముడు అమాయకంగా ఉన్నంతకాలం అన్నకు చెల్లిపోయింది. తమ్ముడికి కొంచెం తెలివితేటలు మప్పిన వాళ్లు వున్నారు. మాలాంటి వాళ్లం ఊరుకోం కదా. మేము మప్పుతాం. గ్యారెంటిగా. మప్పినప్పుడు ఆ తమ్ముడు ఏమిచేశాడంటే ఆవు మూతి మీద కొట్టాడు. ఆవు, పాలు తీసుకుంటున్నటువంటి కాలు జాడించి వాడిని తన్నింది. కాబట్టి అటువంటి సిట్యువేషన్ను ప్రభుత్వం తెచ్చుకోకూడదని నేను కోరుకుంటున్నాను. ప్రాజెక్టుల వల్ల ఎక్కువ పునరావాసానికి గురి అయ్యే వాళ్లు, గిరిజనులు. విశాఖపట్నం బాక్సైట్ అయిన, ఇక్కడ పోలవరమైన, వాళ్ల స్థలాలు, అడవులు, వాళ్ల సొంత జీవితాన్ని కోల్పోయేది గిరిజనులు. దాని వల్ల రాష్ట్రం మొత్తానికి అగ్రిగేట్లో లాభం రావచ్చు. కాని ఆ గిరిజనుడు చదువు లే ని గిరిజనుడు, మన బాష కూడా సరిగా రాని ఆ గిరిజనుడిని అక్కడి నుండి తీసుకుని వెళ్లి వేరే ఎక్కడో ఇంకో చోట బ్రతకమంటే ఆ గిరిజనుడు వాడు క్రొత్త సంస్కృతిలో, క్రొత్త వాతావరణంలో బ్రతకడం సాధ్యమా. వాళ్లకు తగినటువంటి న్యాయం, ఈ ఆర్.ఆర్. ప్యాకేజి కల్పిస్తుందా, అనేది చాలా అనుమానాలకు దారి తీస్తుంది. కేవలం వాళ్లకు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమనే అంశమే కాదు, కొన్ని జాతుల సంస్కృతి, వారి ఉనికికి సంబంధించిన సమస్య. అదే విధంగా పర్యావరణం అనుమతి లేకుండా ఈ ప్రాజెక్టు కొనసాగించవద్దని సుప్రీమ్ కోర్టు ఆదేశించినా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. అది ఎటువంటి పర్యావసానాలకు దారి తీస్తుంది. దీనిలో వున్న లీగల్ కాంప్లికేషన్స్ అన్నింటిని ఆ అంశాలన్నింటిని కూడా పరిగణనలోనికి తీసుకోవాలని పోలవరం మీద మంచి ఉద్దేశం తోటి అనేక పక్షాల వారు ఇచ్చినటువంటి సలహాలను ప్రభుత్వం ఇంతవరకు పరిగణనలోనికి తీసుకోలేదు. ముఖ్యంగా ముంపును మినిమైజ్ చేసే అల్టర్నేటివ్ ప్లాన్స్, ఇరిగేషన్ ఎక్స్పర్ట్స్ సజస్ట్ చేసినవి కూడా ప్రక్కన పెట్టారు. ప్రక్కన పెట్టిన దానికి కారణాలు చర్చనీయాంశంనకు వచ్చినపుడు అవి రెండు రాజకీయ శక్తుల మధ్య వివాదంగా మారిపోయి, అందులో వున్న కీలకమైన అంశాలు గాలికి పోయినాయి. ఇప్పుడైనా కనీసం ఇంత అనుభవం తర్వాత ఇప్పటికి పర్యావరణ శాఖ నుంచి అనుమతి లేని నేపథ్యంలో, అటవి చట్టం క్రొత్తగా వచ్చిన నేపథ్యంలో గిరిజనులకు క్రొత్త హక్కులను కల్పిస్తున్న నేపథ్యంలో ఈ ఆర్.ఆర్. ప్యాకేజిని మొత్తంగా పూర్తి వివరాలతోటి క్షుణ్ణంగా పరిశీలించి దానిని ప్రజలకు, ముఖ్యంగా గిరిజనులకు న్యాయం జరిగేలాగ అమలు చేయాలని చెప్పి నేను కోరుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మోహన్ రెడ్డి, ఓన్లీ టూ మినిట్స్.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, మాట్లాడనే లేదు. అప్పుడే రెండు నిమిషాలని అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్: మీరు ఉపన్యాసాలు చెప్పకుండా కట్టె, కొట్టె, తెచ్చె విధంగా సింపుల్గా చెబుతారు.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, మరి ముఖ్య మంత్రి గారు 74 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడమనేది గొప్ప విషయం . డబ్బులు ఎక్కడి నుండి తెస్తున్నారో, మరి ఎట్లా మొండి ధైర్యం ఎక్కడి నుండి వచ్చిందో నిజంగా వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 74 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పడమనేది సామాన్యమైన విషయం కాదు. మరి ఈ ప్రాజెక్టులు కనుక పూర్తి అయితే దేవుడు ఎక్కడ లేడు. రాజశేఖరరెడ్డి గారి దగ్గరనే దేవుడు వున్నాడని చెప్పి భావిస్తారు. (చప్పట్లు) రెండు విషయాలు ఇక్కడ నేను ప్రస్తావిస్తున్నాను. మా ఊరు నిజామాబాద్ జిల్లా అన్నారం గ్రామం . శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో మునిగిపోయింది. ఊర్లు పోయి వారికి ఎంతో బాధ వుంటుంది. నేను అప్పుడు డిగ్రీ చదవుకుంటున్నాను. ఊరు పోతుందంటే ఊరిలో ఆ కొలతలు కొలుస్తుంటే ఏడుపు కూడా మొదలయ్యేది. ఎందుకంటే మా ఊరు పోతుందంటా అని చెప్పి చాలా బాధ వుంటుంది. కాబట్టి ఈ ప్రాజెక్టులు కట్టడం చాలా సులభమైనప్పటికి, పునరావాసం కల్పించడమనేటటువంటిది చాలా కీలకమైన అంశం . ఈ పునరావాసంలో చిక్కు ఏంటంటే అడ్వకేట్‌లు మొట్టమొదటనే పైసలు తీసుకుని కొంచెం, కొంచెం పైసలు కోర్టు నుండి ఇప్పిస్తారు, మొట్టమొదట డబ్బు ప్రభుత్వం ఇచ్చేది అయిపోయిన తరువాత. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నిర్వాసితులకు ఇప్పటికి డబ్బు పంపిణి విడతలు, విడతలుగా జరుగుతుంది. ఇంకా ఇప్పటికి కూడా మాకు డబ్బులు వస్తున్నాయి. చాలా మందికి ఇంకా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డబ్బులు రాక, స్పెషల్ కలెక్టరు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. ఇదే రాజశేఖరరెడ్డి గారు 20, 25 సంవత్సరాల క్రితం ముఖ్య మంత్రిగా వుండింటే మా పరిస్థితి వేరే విధంగా వుండేది. ఇది పొగడడం కాదు. వాస్తవంగా కూడ. ఈ విల్ అనేది కూడా చాలా గొప్ప విషయం . ఇవాళ పోలవరం కానివ్వండి. మరెక్కడైనా కానివ్వండి. ప్రాజెక్టులు కట్టే దగ్గర, పొన్నాల లక్ష్మయ్య గారు మీరు వినాలి. మీకు పుణ్యం వస్తుంది. పేరు సార్‌కైనా పుణ్యం మీకు వస్తుంది. కాబట్టి పునరావాసం డబ్బులు ఇచ్చేది వంతులు, వంతులుగా కాకుండా, జాప్యం కాకుండా, పెద్దలు చెప్పినట్లు రెండు వేలు పెడితిరి బడ్జెటు, ఖర్చు చేసినది వంద రూపాయలు. మీరిచ్చే పునరావాస ప్యాకేజి డబ్బు సకాలంలో ఇస్తే, మీరెంత డబ్బు ఇచ్చినా పునరావాసం క్రింద ఇండ్లు కోల్పోయే వాళ్లకు మనం అనుకున్నంత చేయ్యలేము, అది సాధ్యమయ్యేపని కాదు. ఎంతో కొంత మనం సహాయం చేస్తాం . ఇల్లు కట్టుకోవడానికి, బ్రతకాడానికి గాని, వాళ్ల ఒరిజినల్ ప్లేస్‌లో ఎక్కడైతే వున్నారో ఆ స్థితిని మనం కల్పించగలగాలి.

మ.1.30

అది సాధ్యమయ్యే పని కాదు. ఎంతో కొంత సహాయం చేస్తాం ఇల్లు కట్టుకోడానికి అనే సందర్భంలో, వాళ్ల వొరిజినల్ ప్లేస్ ఎక్కడైతే ఉన్నారో అక్కడ వారికి ఆ స్థితిని మనం కల్పించజాలం. దురదృష్టం ఏమిటంటే, ఎక్కడైతే ప్రాజెక్టులు మనం మొదలు పెడతామో అక్కడ వారికి లాభం జరగదు. నేను అనుభవం మీద చెబుతున్నాను. నిజామాబాదులో శ్రీరాంసాగరు కట్టేరు. అక్కడ 5% కూడా వారికి లాభం లేదు. దాని వల్ల ఇతర జిల్లాలలకు అంటే కరీంనగరు, వరంగల్ జిల్లాలకు లాభం ఉంది. నేను చెప్పేది, పునరావాసం విషయంలో చుక్కలు లెక్కబెట్టకుండా వారికి డబ్బు లిచ్చి, వారిని సంతోష పెడితే రాష్ట్ర ప్రభుత్వానికి చాలా మంచి జరుగుతుంది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం కలకాలం ఉండటానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ, పునరావాసం విషయంలో జాప్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. భట్టి విక్రమార్క : అధ్యక్షా, ఎండిపోయిన బీడు భూముల్ని, ఎడారిగా మారుతున్న వెనుకబడిన ప్రాంతాల్ని, ఆకలి చావులతో ఆత్మహత్యలు, గంజి సెంటర్లతో వలసలతో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడటం కోసం ఈ రాష్ట్రంలో పారుతున్న జీవనదులన్నింటి మీద ప్రాజెక్టులు కట్టి హరితాంధ్రప్రదేశ్‌గా మారిస్తే తప్ప వేరే మార్గం లేదని ఒక మహా యజ్ఞాన్ని తీసుకుని, జలయజ్ఞం పేరుతో ఈ రాష్ట్రంలో కడుతున్న ప్రాజెక్టులలో భాగంగానే ఈరోజు మనం చర్చ చేస్తున్నాము. ఈ మహా యజ్ఞంలో లక్షలాది ప్రజానీకానికి ఫలాలు అందుతాయి. ఈ ప్రాజెక్టులు కట్టేటప్పుడు ఎక్కడైనా ఏదైనా ప్రాజెక్టులు కడితే, నీటిని నిలవ చేస్తే, ఆ ప్రాంతంలో కొందరు ఖాళీ చేయాల్సిన పరిస్థితులు ఉత్పన్నం అవుతాయి. ఎక్కడ ఏ ప్రాజెక్టు కట్టినా ఆ ప్రాంతంలో ఆ ప్రాజెక్టు కింద ఉన్న ప్రాంతాలకు నీళ్లు అందే పరిస్థితి, దాని వల్ల ఉపయోగం కలిగే పరిస్థితి ఉంటుంది. అయితే ఈ ఫలాలు అందించడం కోసం కొంతమంది తప్పనిసరి పరిస్థితులలో త్యాగాలు చేయాల్సిన అవసరం కూడా ఉంటుంది. అందులో భాగంగానే ఆయా ప్రాజెక్టులు కట్టిన చోట ముంపునకు గురైన గ్రామాలు గాని, ఆ గ్రామాలలోని ప్రజానీకం గాని ఖాళీ చేసి, వేరే చోటుకు వెళ్లిపోయేటప్పుడు ఒక మంచి కార్యక్రమం కోసం వెడుతున్నామనే గాని, బాధతో వెళ్లకూడదనే మంచి సంకల్పంతో, ఉద్దేశ్యంతో ఈనాటి వరకూ దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా గొప్పగా రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్ ప్యాకేజిని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి, ఆ ప్యాకేజిని కేంద్ర ప్రభుత్వానికి పంపించినపుడు అతి గొప్ప రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్ అని కేంద్ర ప్రభుత్వ జలసంఘం వాళ్లు, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించి, వీలైనంత వరకూ ఈ రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్ ప్యాకేజిని దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా ఇంప్లిమెంటు చేయాలని చేసిన సూచనను బట్టే, ఈ రాష్ట్రంలో రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్ ప్యాకేజి ఎంత గొప్పగా ఉందో అర్థం అవుతోంది. ఉదాహరణకు, పోలవరం తీసుకోండి. పెద్దలు మాట్లాడినపుడు కొంతమంది చెబుతున్నారు, గతంలో ఎడారిగా మారడానికి కారణమైన ప్రభుత్వం ఈ రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్‌లో అవినీతి జరుగుతోందని. ఇది చాలా దురదృష్టకరం. ఈ నాడు ఆ పరిస్థితి లేదు. గతంలో ఏలేరులో స్కాం జరిగిందని, ఆనాటి ప్రభుత్వంలో జరిగినట్లే ఈ రోజు కూడా కొనసాగుతుందనే ఉద్దేశ్యంతో ఆలోచనతో వారు మాట్లాడుతున్నారు.

( గౌ. సభ్యులు శ్రీ పి. యాదగిరి నుంచి అభ్యంతరాలు.)

ఈనాడు రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్ ప్యాకేజి ఇచ్చినపుడు, చాలా స్పష్టంగా ప్రభుత్వం ఆయా ప్రాంతాల జాయింట్ కలెక్టర్సును అడ్మినిస్ట్రేటర్సుగా నియమించి, వారికి ఇచ్చే రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్‌లో ఇల్లు పోయిన వారికి ఇల్లు కట్టించే కార్యక్రమం, భూమి కోల్పోయిన వ్యక్తులకు తగు సమానంగా ఇరిగేషన్ ఏరియాలో గాని, ప్రాజెక్టు కింద గాని, మరో ప్రాజెక్టు కింద గాని సమానంగా భూమిని ఇచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టింది. ఎక్కడా మధ్య దళారులకు ఆస్కారం లేకుండా ఈ పథకాన్ని తయారు చేసి, ఇంప్లిమెంటు చేయడం జరిగింది. అలాగే పోలవరం కట్టినపుడు మా వద్ద సిపిఐకి చెందిన నాగేశ్వర రావు గారు ఈ ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతంలో ప్రజానీకానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో ప్రజలను ఎడ్యుకేట్ చేసిన సందర్భంలో మరొక రాజకీయ పార్టీ పోలవరం వల్ల చాలా నష్టం జరుగుతుందని అన్నారు. పోలవరం కట్టాలి గాని, ముంపుకు గురి కాకూడదు అన్నారు. ఇంకొకటి, దీని ఎత్తును పెంచవద్దు, ఈ పోలవరం ప్రాజెక్టును అలాగే ఉంచాలని అన్నారు. మాకున్న సమాచారం ప్రకారం ఆ ప్రాజెక్టు కడితే, ఆ బ్యాక్ వాటర్సు వల్ల ఖమ్మం జిల్లాలో మరో 4 లక్షల ఎకరాలకు నీళ్లు

అందించే రాజీవ్ సాగర్ గాని, ఇందిరా సాగర్ ప్రాజెక్టుకు గాని సమృద్ధిగా నీరు అందే అవకాశం ఉంది. ఈ పోలవరం ప్రాజెక్టు ఖమ్మం జిల్లాకు **blessing in disguise** గా ఉపయోగపడుతోంది.

అక్కడి గిరిజన గ్రామాలను మొన్న నేను చూశాను. సరైన ఇళ్లు లేక, సరైన విద్య లేక, సరైన వైద్యం లేక విపరీతంగా రోగాలుకు గురి అవుతూ, సభ్య సమాజానికి చాలా దూరంగా బ్రతుకుతున్న దుస్థితి ఉంది. ఈ పోలవరం ప్రాజెక్టు వల్ల ముంపుకు గురి అవుతున్న ఈ ప్రాంతాన్ని, అందుకే నేను **blessing in disguise** గా భావిస్తున్నాను. అందుకే రాష్ట్ర ప్రభుత్వం – వారిని బయటకు తీసుకు వచ్చి, క్లస్టర్ విలేజెస్‌గా తయారు చేసి, సిస్టమేటిక్‌గా ప్రభుత్వపరంగా కాలనీగా ఎస్టాబ్లిష్ చేసి, ఎడ్యుకేషన్, హాస్పిటల్స్ వంటివి ఏర్పాటు చేసి, అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తోందని, అందువల్ల ఈ రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్ ప్యాకేజి బాగా జరుగుతోందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ రోజు పోలవరం ప్రాజెక్టు, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు, తెలుగు గంగ ఈ మూడు ప్రాజెక్టుల పునరావాస కార్యక్రమాల మీద చర్చ కోసం నోటీసు ఇవ్వబడింది. గౌరవ సభ్యులు 8 మంది మాట్లాడేరు. పొగాకు యాదగిరి గారు, బాపిరాజు గారు, పువ్వాడ నాగేశ్వర రావు గారు, సీతారాములు గారు, పద్మరాజు గారు, శర్మ గారు, మోహనరెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు మాట్లాడేరు.

పునరావాసం, ప్రాజెక్టులు, ముంపు వీటి మీద చర్చించే ముందు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, దానికి కారణాలు కూడా ఒకటి రెండు నిమిషాలు మాట్లాడితే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ఒకవైపు కరువు కాలంలో కూడా ఉదాహరణకు, 2002 -03 సంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 1100 పైచిలుకు మండలాలు ఉంటే, దానిలో వెయ్యి మండలాలు కరవు మండలాలుగా ప్రకటించే పరిస్థితి రాష్ట్రంలో ఉన్నప్పటికీ కృష్ణ, గోదావరి నదుల నుంచి 3000 టిఎంసి నీళ్లు సముద్రంలో కలిసిపోవడం బాధాకరమైన విషయమని గౌరవ ముఖ్యమంత్రి గారు గుర్తించారు కాబట్టే ఈ ప్రాజెక్టులకు జలయజ్ఞం అని రూపకల్పన చేశారని ఈ సందర్భంగా చెప్పవచ్చు.

మ. 1.40

అయితే, మెట్ట ప్రాంతాలకు, కరువు ప్రాంతాలకు, ఫ్లోరైడ్ పీడిత ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడానికి, వేగముగా పారిశ్రామికీకరణ జరుగుతున్న సందర్భంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నీరు సరఫరా చేయడానికి ఒక బృహత్తర పథకాన్ని, సంకల్పాన్ని రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన సంగతి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దానిలో భాగంగా ప్రాజెక్టులను కట్టడంతో ముంపు జరుగుతోందన్న విషయం లోతుగా, దీర్ఘంగా మానవతాదృక్పథంతో ఆలోచన చేసి ముఖ్యమంత్రి గారి సలహాలు సూచన మేరకు అనేక ఆ విధంగా పరిశీలించబడ్డాయి. ప్రాజెక్టుల పునాదులు కేవలం సిమెంట్ కాంక్రీట్‌తో కాదు, ప్రాజెక్టుల పునాదులు ఎవరైతే ముంపుకి గురై, ప్రాజెక్టుల నుండి నిర్వాశితులౌతున్నారో వాళ్ల పైన మానవతా దృక్పదమే ఈ ప్రాజెక్టుల పునాదులు కావాలని గౌరవ ముఖ్యమంత్రి గారు పాలసీగానే కాకుండా తదనుగుణంగా కార్యక్రమాలు రూపొందించాలని చాలా గట్టిగా ఆదేశాలు జారీ చేశారు. అందుకే ఈ పునరావాస కార్యక్రమంలో ప్రాజెక్టులు మొదలు

పెట్టక ముందే, ప్రాజెక్టులకు టెండర్లు పిలవక ముందే,ఈ పునరావాస కార్యక్రమాలపై సుదీర్ఘ మైన చర్చ చేయడం జరిగింది. At various levels discussion చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాల పున రావాస పథకాలను అధ్యయనం చేయడం జరిగింది. వాటిని కంపేర్ చేయడం జరిగింది. దేశంలోని ప్రముఖ ఎన్విరాన్‌మెంటలిస్ట్‌లుఈ విషయాల్లో పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రభు త్వాల దృష్టికి నిర్వాశితుల సమస్యలను తీసుకువెళ్లి న్యాయం చెయాలని ఎవరైతే పనిచేస్తున్నారో, వారిలో కొంత మందితో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది. సమీక్షించడం జరిగింది. వారి భావాలను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. అందులో ముఖ్యంగా మేధాపాట్కర్ వంటివారు మాతో గంటల కొద్ది పునరావాసంపై చర్చించారు. సలహాలు ఇచ్చారు. ఇవే కాకుండా వరల్డ్ వాటర్ ఫోరం సంస్థ పలు ధఫాల్లో వారి అభిప్రాయాలు మాతో తెలియజేయడం జరిగింది. వారిని ఫీల్డ్ విజిట్‌కి పంపించడం జరి గింది. ఈ ప్యాకేజీలో పథకంగా తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో చిన్న చిన్న విషయాలు కూడా చర్చించడానికి అవకాశం, ఇబ్బంది లేకుండా చేయడానికి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభి వృద్ధి సంస్థలో ఒక వర్క్‌షాప్ లాంటిది పెట్టి రోజుల తరబడి చర్చించడం జరిగింది. పేద వారి సమస్య లు పై స్థాయికి రాని విషయాలు, ఫీల్డ్ స్థాయి విషయాలు చర్చించి పథకాల్లో భాగంగా రూపకల్పన చేయడం జరిగింది. కార్యదర్శుల స్థాయిలో చర్చిస్తున్నాము. ఎప్పటికప్పుడు పునరావాస కార్యక్రమాలు ప్రారంభించే దిశలో వచ్చే సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి నెల ఈ విషయాలపై సమీక్షిస్తే అవసరమైన మేరకు చర్యలు తీసుకొనే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రతి ప్రాజెక్టులో కూడా ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌ని ఏర్పాటు చేయడం, ఈ విషయంలో వచ్చే ఇబ్బందులను తొలగించడానికి, ప్రముఖ నిర్ణయాలు తీసుకోడానికి రాష్ట్ర స్థాయిలో మానిటరింగ్ కమిటి ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. పోలవరం గురించి మాట్లాడడం జరిగింది. శ్రీశ్రీ గారు చెప్పింది గుర్తు చేస్తాను. తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లు ఎత్తిన కూలీలు ఎవరు, కానీ ఈ ప్రాజెక్టుల ముంపు వల్ల నిర్వాసితులైన వారిని గుర్తించి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు, నాగరిక ప్రపంచంలో ఒక పౌరుడిగా జీవించడానికి దశాబ్ద, శతాబ్దాల నుండి కొండల్లో కోనల్లో ఉండి, వరదలకు తట్టుకొని బిక్కు బిక్కుమని నివశించే వారికి శాశ్వత ప్రాతిపదికపై పునరావాసం, మెరుగైన జీవన విధానం అందించే విధంగా చర్యలు తీసుకొన్నారని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇది పునరావాస ప్యాకేజీలో భాగంగా తీసు కొన్న చర్యలు 2005 పునరావాస పథకం అన్ని కోణాల్లో ఆలోచించి ఆనాటి వరకు మొత్తం దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన, ప్రతిపాదించబడిన పునరావాస పథకం కంటే, ఇతర రాష్ట్రాల్లోని పునరా వాస పథకం కంటే మెరుగైన పునరావాస పథకం గా తీర్చి దిద్దాము. మేము గొప్పలు చెప్పుకోవడం కాదు. ఇంకా వచ్చే సమస్యలను పరిష్కరించడానికి ఈ సమీక్షా సమావేశాలు ఇతరుల సూచనలు మీరు చెప్పిన సమస్యలు, సూచనలు కూడా పొందుపర్చబడతాయి. స్టేట్ లెవల్ మానిటరింగ్ కమిటీలు ఉంచ బడతాయని తెలియజేస్తున్నాను. గతంలో ఎన్నడూ లేని విధంగా, గ్రామీణ ప్రాంతాల్లో 150 స్క్వేర్ మీటర్ల హౌస్ సైట్ ఉచితంగా ఇవ్వడంతోబాటు, ఈ కుటుంబాలకు రవాణా ఛార్జీ క్రింద ఐదువేల రూపాయలను ఇవ్వడం, పశువుల కొట్టాలకు ట్రాన్స్‌పోర్టు ఛార్జీలక్రింద మూడు వేల రూపాయలు ఇవ్వడం, చేతి వృత్తుల, ఆర్టీజాన్స్‌కి రూ.25 వేలు ఇవ్వడం, ప్రభుత్వం కొత్త పునరావాస కేంద్రాల్లో గృహ నిర్మాణానికి రూ.53 వేలు గ్రాంటుగా ఇచ్చే కార్యక్రమం చేసింది. ఎవరైతే గిరిజనులు ఉన్నారో, వారికి ల్యాండ్ ఫర్ ల్యాండ్ కార్యక్రమం క్రింద ఇప్పటికే దాదాపు ఈస్ట్ గోదావరి జిల్లాలో 5339 ఎకరాలు కావాల్సి ఉంటే 5257 ఎకరాలు గుర్తించడం జరిగింది. వెస్ట్ గోదావరి జిల్లాలో 3340 ఎకరాలు అవసర మైతే 1476 ఇప్పటికే గుర్తించడం జరిగింది. ఖమ్మంలో 32279 ఎకరాలు అవసరంగా గుర్తించడం జరి

గిరిది. 32280 ఎకరాలు వెంటనే తీసుకోడానికి తయారుగా ఉందని, మొత్తం 40800 ఎకరాలు ల్యాండ్ ఫర్ ల్యాండ్ గిరిజనులకు ఇవ్వడానికి, 39వేల ఎకరాలను గుర్తించడం జరిగింది. దీనిని ఆయ కట్టు ప్రాంతాలకు ఇవ్వవలసిన అవసరం దృష్ట్యా ప్రస్తుతం చేపడుతున్న ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఆయకట్టు గుర్తించడానికి కొంత సమయం పడుతోంది. పూర్తి డీటేల్స్ వచ్చే రెండు మూడు మాసాల్లో పూర్తి చేస్తామని తెలియదేస్తున్నాను. అలాగే ఈ వేస్ట్ ల్యాండ్ డెవలప్ మెంట్ కోసం పది వేలు, వెట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ కోసం ఐదు వెలు ఇవ్వడంతోబాటు ఈ ప్రాజెక్టు ఎఫెక్టెడ్ ఫ్యామిలీస్‌కి, భూమి లేని నిరుపేద కుటుంబాలకు 750 రోజుల మినిమం వేజ్ ఇవ్వడానికి ఇందులో పొందుపరచడం జరిగింది. ప్రస్తుతం ఎంప్లాయిమెంట్ ఆయా జిల్లాల్లో ప్రకటించే మినిమం వేజ్ ఆధారంగా ఉంటుంది. ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్‌లో ఉన్న 80 రూపాయలు తీసుకొంటే, దాదాపు అరవై వేల రూపాయలు ఇచ్చే అవకాశాన్ని ఈ పాలసీలో పొందుపరచడం జరిగింది. చిన్న సన్నకారు రైతులకు ఐదు వందల రోజుల మినిమం వేజ్‌లు ఇచ్చే పథకం ఉంది. స్మాల్ ఫార్మర్స్‌కి 375 రోజులు వ్యవసాయ కూలీలకు 625 రోజుల కనీస వేతనం ఇచ్చే కార్యక్రమం ఉంది. Subsistence allowance for displaced farmers కి 240 రోజులకు కనీస వేతనంగా ఇచ్చే విధంగానూ, ఇదే కాకుండా గిరిజన కుటుంబాలకు ఇప్పుడు ఇచ్చే వాటిలో 25 వేలు అదనంగా ఇవ్వడం ఈ పాలసీలో పొందుపరచడం జరిగింది. సగటున ఇంటి స్థలం కాకుండా ఇంటి స్ట్రక్చర్‌కి compensation paid to the land కాకుండా నిర్వాసితులకు సగటున లక్షా 50 వేలు subject to correction depending upon the categorisation of the people ఇది చేస్తున్నాము. శ్రీరాం సాగర్‌లో గానీ, తెలుగు గంగ, సోమశిల, శ్రీశైలం, కండలేరుల్లో దశాబ్దాలుగా ఈ పునరావాస కార్యక్రమాలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. నిర్వాశితులు ఇంకా కోర్టు చుట్టూ తిరుగుతున్నారని సభ్యులు ప్రస్తావించడం జరిగింది. గతంలో వారు ఇవ్వలేదు. ఎక్కడో ఇవ్వలేదని చెప్పే కంటే మేము ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పి గర్వంగా నిలబెట్టుకొంటున్నాము. ఆనాడు మాట్లాడితే ఏదో విమర్శిస్తున్నారు, మీరు ఏమి చేస్తు న్నారు అనే మాట రాకుండా ఉండడానికి... అది వారికి తెలుసు. అందుకే నేను తాజ్‌మహల్ నిర్మాణా నికి రాళ్లెత్తిన కూలీల గురించి ఎవరు మాట్లాడుతున్నారో నాకు తెలియదు. నేను అదే మాట చెప్పాను. దాని భావం అందులోనే ఉంది. మేము ఈ ప్రభుత్వం డా. రాజశేఖరరెడ్డి గారు పూర్తిగా కట్టుబడి ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : నేను చెప్పానా, శ్రీ శ్రీ చెప్పకపోతే, కడుపు కాలిన కండలున్న వారు ఇచ్చారు.

మ. 1.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, పొగాకు యాదగిరి గారు మాట్లాడుతూ చాలా కాలం పడుతున్నది , అడ్వకేట్సు ఏదో చేస్తున్నారని అన్నారు. బహుశా పునరావాసానికి, భూసేకరణకు మధ్య కొంత వ్యత్యాసాన్ని గ్రహించవలసిన అవసరం ఉంది. మనం మాట్లాడింది పునరావాస కార్యక్రమం గురించి. ఇప్పటి వరకూ రెండు మూడు దశాబ్దాలుగా భూసేకరణలో వచ్చిన అంశాలను గురించి ప్రస్తావిస్తున్నట్లుగా వారు సెలవిచ్చారు. పునరావాసానికి సంబంధం లేదు అనేది ఒకటి అయితే, రెండవది భూసేకరణకు సంబంధించి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, పకడ్బందీగా తీసుకుని , వాళ్లకు ఏమాత్రం బాధకలగకుండా, వాళ్ల ఒప్పందం మీదనే తీసుకునే విధంగా ఈ రాష్ట్రంలో భూసేకరణ జలయజ్ఞంలో భాగంగా చేపట్టబడింది. గతంలో కోర్టు చుట్టూ తిరిగారు , వారికి ఏదో

ఇచ్చారు, వారు 10 సంవత్సరాలు 20 సంవత్సరాలు తిరుగుతూ ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత లోకాయుక్త లాంటి వాటికి అప్పగించి, త్వరితగతిని పరిష్కరించేందుకు ,పాత సమస్యలను పరిష్కరించేందుకు పనిచేస్తే, ఈ రోజు కన్సెర్ట్ అవార్డు మాదిరిగా ప్రజల చేత ఒప్పించి, వారు ఒప్పుకుంటే తప్ప , అంటే కంపల్సరీ ల్యాండు అక్విజేషన్ ప్రభుత్వ చట్టం ఉన్నప్పటికీ కూడా ఈ రాష్ట్రంలో జలయజ్ఞంలో భాగంగా ఇప్పటికీ ఒక్క ఎకరం భూమి కూడా కంపల్సరీ ఎక్విజేషన్ కింద తీసుకోలేదనే మాట నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా.

ఇప్పటి వరకూ, అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2004 వరకూ అంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకూ వివిధ ప్రాజెక్టుల కింద ఈ రాష్ట్రంలో లక్షా 3 వేల 8 వందల 30 ఎకరాల భూమి సేకరించబడింది. అయితే, ఈ 4 సంవత్సరాలలో దాదాపు రెండు లక్షల 72 వేల 985 ఎకరాల భూమిని కన్సర్ట్ అవార్డుతో, భూములు కోల్పోతున్న వారి ఒప్పందంతో, అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల వారూ వారితో ఎన్నోసార్లు మాట్లాడి ఒప్పించిన నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున రెండు లక్షల 72 వేల 985 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. ఇందులో 3 అంచెల విధానాన్ని ప్రవేశపెట్టాం .

మొదటిది ల్యాండు ఎక్విజేషన్ అధికారి ఏదైతే రేటు డిసైడ్ చేస్తారో దాని మీద ఏమైనా అభ్యంతరాలుంటే , వాటి మీద జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఒక కమిటీ పెట్టాం. అక్కడ కూడా వారికి న్యాయం జరగలేదని అనిపిస్తే రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని పెట్టడం జరిగింది. అక్కడ వారి సమస్యలను పరిష్కరించే విధంగా , ఆ దిశలో ప్రయత్నం చేయడం జరుగుతోంది. కాని ఇప్పటి వరకూ సబ్జెక్టివ్ టు కరెక్షన్ రాష్ట్ర స్థాయికి వచ్చిన కేసులు 5 లేక 6 కంటే ఎక్కువ లేవు. అంటే రెండు లక్షల 72 వేల 985 ఎకరాల భూమిని సేకరించామంటే అంతమంది కుటుంబాలు అక్కడ ఉంటే, అందులో రాష్ట్ర స్థాయిలో పరిష్కారం అంటూ వచ్చినవి 5 లేక 6 కంటే ఎక్కువ లేవు. అంటే ఈ ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజల ఒప్పందంతో ఈ కార్యక్రమం చేస్తున్నదనే విషయం చాలా స్పష్టంగా మేం చెప్పగలుగుతున్నాం .

ఇప్పుడు మాత్రం అడ్వకేట్సు రూల్ లేదని చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను అధ్యక్షా. పువ్వాడ నాగేశ్వర రావు గారు చాలా విషయాలు మాట్లాడారు. అందులో ముంపు, ప్రాజెక్టు హైటు , ముంపు లేకుండా చేసే విధానం ఏదైనా వీలు అవుతుందా లేదా పరిశీలించమంటున్నారు.

అధ్యక్షా, ఈ ప్రాజెక్టు దాదాపు 60 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రాజెక్టు. దాని వివరాలు కూడా వారు చెప్పారు. అంతర్ రాష్ట్ర వివాదాలతో , అంతర్ రాష్ట్ర జలాలతో ఇమిడి వున్నది. 1980 కంటే ముందు మూడు రాష్ట్రాలతో ఒప్పందం కుదిరింది. అప్పుడు అధ్యయనం చేసిన తర్వాత ఈ ఒప్పందం జరిగింది. ఇప్పటికి చాలా ప్రాజెక్టులలో రాష్ట్రాలు ఒప్పుకోలేనటువంటి పరిస్థితి వుంది. ఇందులో మీరు చెప్పిన విధంగా అన్ని కోణాలలో ఈ ప్రాజెక్టుగురించి చర్చించడం జరిగింది, చూడటం జరిగింది, పరిశీలించడం జరిగింది. ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని కూడా వేశాం . మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరో కమిటీని వేయడం జరిగింది. ఈ విషయం కూడ చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ముంపు జరుగుతున్న మాట వాస్తవం . ప్రపంచంలో అత్యంత ఎక్కువ

ముంపుకు గురవుతున్న ప్రాజెక్టు ఇది అని మీకు కూడా తెలుసు. అక్కడ జరిగిన కార్యక్రమాలు ఏమిటి, ఇక్కడ జరుగుతున్నవి ఏమిటి అని , ఎలా ఉన్నాయో చెబుతున్నారు. మా వాళ్లు చాలా చాలా కాగితాలు ఇస్తున్నారు. వాటిని చూసేప్పటికే చాలా టైం అవుతుంది. ఏది ఏమైనా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందనే మాట నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను.

అలాగే బచావత్ అవార్డు ట్రిబ్యునల్, ఇంటర్ స్టేట్ అగ్రిమెంటు, రిడక్షన్ ఆఫ్ హైట్ మీద మేము ఏదైతే ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామో దానిని కూడా దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అలాగే ల్యాండ్ ఫర్ ల్యాండు గిరిజనులకు మొట్టమొదటి సారిగా ఇచ్చే కార్యక్రమం , ఆ పథకం మేం చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. గిరిజనులకు ల్యాండు ఇస్తున్నాం, కానీ ఇతర జిల్లాలలో వారికి ఇచ్చే రేటు కంటే ఇక్కడ చాలా తక్కువగా ఉందని నాగేశ్వర రావు గారు అంటున్నారు. అందువల్ల వారు వేరే జిల్లాల వారితో సమానంగా రేటు ఇవ్వాలని చెబుతున్నారు. ఎక్కడెక్కడైతే ప్రత్యేక పరిస్థితులున్న దృష్ట్యా తప్పని సరి పరిస్థితులుంటే అవకాశం ఉంటే ప్రభుత్వం మానవతా దృష్టితో అక్కడ తప్పనిసరిగా చేస్తుంది తప్ప, ప్రభుత్వం ఏదో కొలమానం పెట్టడం అని పరిస్థితి రావడం రాష్ట్ర ప్రభుత్వానికి అసలే లేదు. ప్రత్యేక పరిస్థితులలో ఎక్కడైనా , ఏదైనా వుంటే చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. కాని ఇంత పెద్ద కన్సర్న్ మనం తీసుకుంటున్నాం కాబట్టి ఎక్కడో ఒక చోట , ఎవరి కోరిక మేరకో, లేక ఎవరి ప్రోద్బలం మేరకో , లేదా ఇంకెవరి కోసమో ఏదైనా చేస్తే మిగతా వారంతా కూడా ఎఫెక్టు అవుతారన్న విషయాన్ని దయచేసి గుర్తుంచుకోవలసిందిగా కోరుతున్నాను. కానీ బాధాపూరిత కుటుంబాలు, ప్రత్యేక పరిస్థితులలో ఇవ్వాల్సి వచ్చినట్లైతే , తప్పని సరిగా ఇవ్వాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. అలాంటి పరిస్థితిలంటే మా దృష్టికి తీసుకు రావలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఆ పరిస్థితులను చూసి, అవసరం అయితే ఓవర్ రూల్ చేసి ఇచ్చే పరిస్థితులు ఉండకపోవనే మాట కూడా తమకు తెలియజేస్తున్నాను.

ఇక సీతారాములు గారు మిగతా విషయాల గురించి కూడా చెప్పారు. పెద్దగడ్డ, సూరంపాలెం, భూపతి పాలేలలో ఇది అమలు కావడం లేదని చెప్పారు. అమలు కావడం లేదనే కంటే, అమలు ఆలస్యంగా అవుతున్నదనే మాటంటే బాగుంటుందేమోనని నా ఉద్దేశ్యం . ఈ ప్రక్రియలో ఎంతో చేయాల్సి ఉంది. ఈ వ్యవస్థ మాతో వచ్చింది మాత్రమే కాదు . అంతకు ముందు నుంచీ ఉంది. ఈ వ్యవస్థలో లోపాలను ఎత్తి చూపుతూ, సమీక్షిస్తూ మూజువాణి పద్ధతిలో చేయవలసిన పరిస్థితిలో మేం అనుకున్న దానికంటే ఆలస్యం అవుతున్నదని మేం తెలియజేస్తున్నాం . అయినప్పటికీ కూడా ఈ రోజు అంత పెద్ద ఎత్తున భూసేకరణ, పునరావాస కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఒక్కటి మాత్రం చాలా స్పష్టంగా చెప్పగలుగుతున్నాను. ఏ ప్రాజెక్టులూ కూడా , ప్రాజెక్టులో నీరు నిల్వ ఉంచే పరిస్థితులు రాకముందే పునరావాసం పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు, ఆదేశించారు, ఆదిశలోనే కార్యక్రమాలు సాగుతున్నాయనే మాట మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

అదే విధంగా ఇక్కడ బంజరు భూములు, పోరంబోకులు, చెరువుగట్టులు , పేదలు అనుభవిస్తున్న భూములు గురించి చెప్పారు. గతంలోనే ముఖ్య మంత్రి గారు వీటిని గురించి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని చెప్పారు. అవసరం అయితే అనుభవిస్తున్న వారికే మళ్లీ అసైన్ చేసి , మళ్లీ రెన్యూమ్ చేసి , ఈ రోజు ఏ విధంగా ఈ రోజు అసైండ్ భూములకు నష్టపరిహారం ఇస్తున్నామో ఆ విధంగా , అనుభవంలో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా నష్టం కలుగకుండా అర్హులైన వారందరికీ కూడా నష్టపరిహారం ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

అదే విధంగా గతంలో ఎఫ్ఆర్ఎల్ వరకే ల్యాండు అక్విజేషను గాని, పునరావాసానికి గాని చర్యలు తీసుకోబడేవి. ఇప్పుడు ఎఫ్ఆర్ ఎల్ దాటి 100 మీటర్ల వరకూ కూడా ఈ పరిస్థితులున్నాయి. ఎందుకంటే, నీరు వచ్చి భూములు తడుస్తున్నాయని, బురద అవుతోందని, పాకుడు ఉంటోందని, పాములు వస్తున్నాయనీ, ఇంకేదో ఇంకేదో అని అంటున్నారు. అటువంటి పరిస్థితిలో కూడా, అటువంటి వారికి కూడా పునరావాసం కల్పించే పరిస్థితులు ఇందులో పొందుపరచబడ్డాయి.

అలాగే సర్వేయర్సు గురించి , నల్గొండ గురించి, షార్టేజ్ గురించి మాట్లాడారు. గతంలో ప్రభుత్వం ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకుంది. జిల్లాలో ఉన్న సర్వేయర్సు అందరికీ కూడా కలెక్టరు గారు ప్రతి నెలా కనీసం 10 రోజులైనా పని చేసే విధంగా ఒక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా చాలా జిల్లాలలో ఈ కార్యక్రమం జరుగుతోంది. రెండవది ఔట్ సోర్సింగ్, బయట నుంచి కూడా తీసుకునే పరిస్థితులు ఇందులో పొందుపరచబడ్డాయి. ఇదికాకుండా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ , దీనితో ప్రత్యేకంగా నిరుద్యోగ యువకులకు , ఉత్సాహం ఉన్న వారికి శిక్షణ ఇచ్చి , శిక్షణా కార్యక్రమంలో వారికి స్టైఫండు కూడా ఇచ్చి , వారిని తీసుకునే విధంగా ఈ మధ్యనే చేయడం జరుగుతోంది. ఇదికాకుండా, నేషనల్ సర్వే ఆఫ్ ఇండియా వారు దీనికి సహకరిస్తున్నారు. వాళ్ల ఎక్విప్‌మెంటుతో, వాళ్ల ఎక్సపర్ట్సతో, వాళ్ల సర్వేయర్సు వచ్చి చాలా మటుకు ఈ కార్యక్రమాలలో సహకరిస్తున్నారు. వచ్చే రోజులలో నాక్ అంటే నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఇప్పటికే 10 కేంద్రాలలో శిక్షణ ఇస్తున్నది.

మ. 2.00

ఈ శిక్షణతోటి రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడడమే కాకుండా, సర్వే విషయంలో కూడా పెద్దఎత్తున చర్యలు తీసుకోబడుతున్నాయని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ ప్రిమిటీవ్ ట్రైబల్ గ్రూప్స్, ఇండివిడ్యువల్స్ అండ్ టుగెదర్ అనేమాట శర్మగారు ప్రస్తావించారు. ఈ అంశాలన్నీ కూడా ఈ సోషియో ఎకనామిక్ సర్వేలో పొందుపరచబడ్డాయి. ఈ సోషియో ఎకనామిక్ సర్వే ఇప్పటికే 276 గ్రామాలకుగాను, దాదాపు 266 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడమేకాకుండా, సోషియే ఎకనామిక్ సర్వే కూడా పూర్తి అయ్యింది. కేవలం 10 గ్రామాలు ఖమ్మం జిల్లాలో మిగిలిపోయి ఉన్నాయి, అవికూడా మరో 15 రోజుల్లో పూర్తవుతాయి.

ఈ అంశాలన్నీ కూడా, ఎవరి స్టేటస్ ఏమిటి, ఎవరికి ఎన్ని బెనిఫిట్స్ వస్తున్నాయి. ఈ బెనిఫిట్స్ అన్నీ పారదర్శకంగా ఉండడానికి, తెలియజేయడానకి ప్రభుత్వం కంప్యూటర్‌లో

పొందుపరుస్తుంది. ఈ ఎలక్ట్రానిక్ దింట్లో ఎవరైనా చూసుకోవడానికి వీలుగా ఉంది. ఎవరు కూడా మధ్యదళారీలు లేకుండా, ఎవరికి అన్యాయం జరగకుండా తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాలు ఉంటున్నాయి.

అదేవిధంగా, ఎన్విరాన్‌మెంటల్ క్లీరెన్స్ ఈమాటలు కొన్ని మాట్లాడినారు. ఇప్పటివరకు ఎక్కడ కూడా చట్టాన్ని అతిక్రమించలేదని నేను మనవిచేస్తున్నాను. ఫారెస్ట్ ఏరియాలో పనులు చేయవద్దనే అంశాన్ని, ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకుంది. దానికి అనుగుణంగానే, ఫారెస్ట్ ఏరియాలో పనులు జరగడం లేదు, మిగతా ప్రాంతాలలో పనులు జరుగుతున్నాయి. ఇది ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. ప్రాజెక్టులు త్వరితగతినచేపట్టడానికి చేసే దిశలోపట, మహానుభావులు ఈ రాష్ట్రంలోనే చాలా మంది వున్నారు. న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు, పనుల కావద్దని చెపుతున్నారు, అభ్యంతరాలు తెలియజేస్తున్నారు, పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ అని పెడుతున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటిది లేదు. అదేమికర్మోగాని ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇంత పెద్దఎత్తున జలయజ్ఞం కార్యక్రమాలు చేస్తావుంటే, ఓర్వలేని వాళ్ళు, రాజకీయ లబ్ది ఆశించేవాళ్ళు, లేకుంటే ఏరకంగా ఎవరికీ క్రెడిట్ రాకుండా ఉండాలని చూసే కుచ్చిత బుద్ధితో మాత్రమే చేస్తున్నారు తప్ప, మరొకటి లేదనే మాట నేనంటున్నాను.

(సభ్యులు పి.యాదగిరిగారిచే అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: యాదగిరిగారు, నేను గుమ్మడికాయ దొంగలు ఉన్నారేమే అని అంటున్నాను గాని, ఉన్నారని మీరంటే, నేనేమి చేయాలి. ఉన్నారేమే అన్నాను, వేరే ఉద్దేశం ఏమిలేదు.

శ్రీ పొగాకు యాదగిరి: కావాలని విమర్శించడం తప్పా ఇంకొకటి కాదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: నా నోటినుండి విమర్శ అసలే రాలేదు. అందుకే గౌరవసభ్యులందరూ కూడా ఇచ్చిన సలహాలు, సూచనలు ఇప్పుడే కాదు, ఈ గంట లోపట, ఈ సభలో మాత్రమే మాట్లాడిన సూచనలే కాదు. సూచనలు ఎప్పుడు ఎక్కడనుంచి వచ్చినా, ఈ ప్రభుత్వం మెరుగైన పునరావాసం కల్పించడానికి మాత్రమే కంకణబద్దులమై ఉన్నామని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఇంకా ఏమైనా ఆలోచనలు వస్తే ఆ తరువాత కూడా సెలవియ్యమని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, గిరిజనులు పోలవరం ప్రాజెక్ట్‌లో, వాళ్ళ కోల్పోయిన భూమి ఏదైతే వుందో, అది ప్లెయిన్‌లో ఇచ్చినట్లయితే వారికి ప్రయోజనం ఉండదు. కాబట్టి, వాళ్లతాలుకు గిరిజన ప్రాంతాలలోనే alternative land ఇవ్వమని వారు కోరుతున్నారు. వాళ్లు కూడా కోర్టులకు వెళ్లే పరిస్థితి వస్తున్నది. కాబట్టి, ఆ విధంగా వారి కోరికను అనుసరించి, వారికి land to land గిరిజన ప్రాంతాలలో ఇవ్వడానికి మీరు ఏమైనా హామి ఇస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో వుంది, గిరిజనులకు గిరిజన ప్రాంతంలోనే ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటాం.

(సభ్యులు పి.యాదగిరిగారిచే అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, జనరల్ డిస్కషన్ చేశాము, స్పెసిఫిక్‌గా ఒక రిక్వెస్ట్ చేశాం. సభలో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఆయన గుండె గట్టిదే, అనుమానమేమిలేదు. కాని హృదయం కొద్దిగా మెత్తనని చెపుతున్నాను. రైతాంగ సమస్య వచ్చినపుడు ఆయన పదేపదే ఆలోచిస్తారనే అంశం అందరూ చెపుతున్నారు. నాకు కూడా అటువంటి దుష్టాంతాలు కనిపించాయి. ఇందులో ఎందుకో సమయం సందర్భం కలిసి రాలేదు. ఇవాళ్ల ప్రభుత్వ అధినేత ఇక్కడే ఉన్నారు, విత్తమంత్రిగారు ఉన్నారు, ఛోదకులు పొన్నాల లక్ష్మయ్యగారు ఇక్కడే ఉన్నారు, నిండు సభవుంది కదా.

నేను గతములో ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేశాను. ఈ పోలవరం ముంపుకి ఎద్దైతే గిరిజన ప్రాంతంలో వున్న భూమి గురవుతా వుందో, భూమికి భూమి ఇచ్చిన చోట తీసుకుంటాం. అదేమి క్లెయిమ్ చేసే సమస్యే లేదు. కాని భూమికి భూమి ఇవ్వనిచోట లేకపోతే ఆ పరిధికి రానటువంటి వారికి, ఇతర ప్రాంతాలకెళ్లి సెటిల్ కావాలంటే, మీరు ఇచ్చేది very very nominal, కంపేరిజన్ వద్దిక.

వెనుకటికి ఎప్పుడో ఇచ్చారు, అసలు ఇవ్వకుండా కూడా తీసుకున్నారు, వదిలేయండి. మీరు కదా వచ్చింది. చెప్పేమాటా ముందే చెప్పారు. మీరు ఇతర ప్రాంతాలలో తెలంగాణా ప్రాంతంలో కూడా, ఎల్.ఎం.డి క్రింద లేక యస్.ఆర్.యస్.పి క్రింద ఏ నష్టపరిహారమైతే యకరానికి ఇస్తున్నారో అదే నష్టపరిహారాన్ని ఖమ్మం జిల్లాలో మునిగిపోయే భూములకు కూడా ఇవ్వమని, గతములో ముఖ్యమంత్రిగారిని కూడా అడిగాం. We will consider it అని చెప్పారు. నేను అప్పుడు ఇప్పుడు కూడా, మళ్లీ విజ్ఞప్తి చేస్తావున్నాను. ముఖ్యమంత్రిగారిని స్పందించి ఆ ప్రాంతంలో ఇచ్చినట్లు, ఈ ప్రాంతానికి కూడా ఇవ్వమని పదేపదే అడుగుతున్నాను. ఈ రోజు మంచిరోజే అనుకొంటున్నాను, It will be a good occasion, మీకు Good gesture గా కూడా ఉంటదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గతములోనే ఈ విషయం మీద స్పందించినారు. ఇప్పుడు ప్రస్తుత షెడ్యూల్డు ఏరియాలో డ్రై ల్యాండ్‌కి రు.1,17,000/-, ఇరిగేటెడ్ డ్రై ల్యాండ్‌కి రు.1,30,000/- వెట్ ల్యాండ్‌కి రు.1,45,000/- అక్కడ ఖమ్మం జిల్లాలో పొందుపరచడమైనది. అవసరమైన మేరకు ఉదారంగా ఉండాలని, లక్షాయాభైవేలైనా, రెండు లక్షల వరకైనా depending on the categorization ఉండాలని ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. ఏది ఏమైనా అవసరమైనచోట State Level Committee వరకు తీసుకొచ్చి ఇచ్చే ప్రక్రియ, ప్రభుత్వం పొందుపాటుచేసిందనే విషయాన్ని గుర్తించమని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, నాకు తెలుసు ఇందాక మీరన్నారు, లిటిగేషన్ నిర్ణయిస్తారని, దాని వెనుక ఎంతమంది కృషి ఉందండి. మీ కృషితోబాటు, మా కృషి ఉంది. మళ్లీ

State Level Committee అని అమాయకులు ఇక్కడిదాకా రాలేరండి. వాళ్లు రావాలంటే మేము తీసుకురావాలి, లేకపోతే, వేరేవాళ్లు తీసుకురావాలి.

డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డిః అట్లాకాదు నాగేశ్వరరావుగారు వారు చెపుతున్నది ఏమిటంటే, కలెక్టర్స్ లెవెల్లో లిబరల్‌గా ఉండమని చెప్పినాము. మొన్న వీడియో కాన్ఫరెన్స్ పెట్టి కలెక్టర్స్‌తో చెప్పిందేమిటంటె, అన్నింటికంటే ప్రధానంగా కలెక్టర్లు చూసుకోవలసింది ఏమిటంటే. ఇక్కడ ఒక్క యకరం పోతే, నైబరింగ్ విలేజ్‌లో మళ్లీ అదే ఎకరం కొనడానికి సులభంగా ఉండాలి. That should be the most important consideration in any land acquisition. భూమి ఇక్కడ పోగొట్టుకుంటూ, ఏదైతే భూమి పోతుందో అటువంటి భూమి, లేక అంతకంటే మంచి భూమి, ప్రక్కకు పోయి కొనుక్కునేటట్లు ఏర్పాటుచేసుకోవాలి.

నాకు డిఫరెంట్ దృష్టాంతాలు వచ్చినాయి. లక్ష రూపాయలు ఇస్తున్నారు, లక్షాపదివేలే ఇస్తున్నారని మీరు చెప్పిన దృష్టాందాలను దృష్టిలో పెట్టుకొని చూస్తే, ఇప్పుడు ల్యాండ్ కాస్ట్ బాగా పెరిగింది. ఎప్పుడో పాత రిజిస్ట్రేషన్ కాస్ట్ అవీ ఇవి చూసుకొని, దాని ప్రకారమే మేము ఇంత కంటే ఎక్కువ ఇవ్వలేము అని రిజిస్ట్రేషన్ కాస్ట్ ప్రకారం రూ.80 వేలు ఇవ్వగలిగినా, ఇంకో 50 శాతం ఇవ్వడానికి అవకాశం ఉన్నా, లక్షా ఇరవై వేల కంటే ఎక్కువ ఇవ్వలేమని కలెక్టర్లు అనుకుంటుంటే-ఆ విధంగా ఉండవద్దండి, కొంచెం రూల్స్‌లో లిబరల్‌గానే ఇవ్వాల్సి వస్తుంది. మీ లెవల్లో ఒక వేళ రూల్స్ పర్మిట్ చేయకపోతే, మీరు స్టేట్ లెవెల్ కమిటీ వేయండి అంటున్నాం. స్టేట్ లెవెల్ కమిటీకి రాయడానికి రైతులకేమీ అవసరం లేదు. ఇక్కడ స్టేట్ లెవెల్ కమిటీలో వాళ్లు చేసిన రికమండేషన్స్ ప్రకారంగా సి.సి.ఎల్.ఏ దగ్గర డిసైడైపోతుంది.

కాబట్టి, రైతులకు మేలు చేసే ఉద్దేశంతోనే ఇటువంటి ప్రక్రియ చేసుకోమని చెప్పాముగాని, ఈ ల్యాండ్ ఎక్విజిషన్ కేస్‌లలో మనం ఊరికే ఆర్బిట్రరీగా ఎంతంటే అంత చేయడానికి అవకాశం ఉండదు కదా. ఇది రైతులు అప్పీల్ చేసుకోవలసిన అవసరం లేదు. కలెక్టర్లే సి.సి.ఎల్.ఏకి రాసి మా లెవెల్లో మేము చేయలేక ఉన్నాము కాబట్టి, సి.సి.ఎల్.ఏ ద్వారా చేయించమని, సి.సి.ఎల్.ఏ లిమిటేషన్స్‌తో చేయవచ్చని ఆవిధంగా చెప్పాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అందుకనే నేను విజ్ఞప్తి చేశాను, అకేషన్ మంచిది ఆ పేదవాళ్లందరినీ ఇప్పుడు కలెక్టర్ గారి దగ్గరకు, కలెక్టర్ గారు మళ్లీ సి.సి.ఎల్.ఏకి రాయడం. ఏదైతే మీరు ఇచ్చే డైరెక్షన్ వుందో, పోనీ మెట్టకి లక్షా యాభై వేలు ఇచ్చినా, మాగాణికి రెండు లక్షలు ఇచ్చినా, అది భారీగా మీరు కన్సిడర్ చేయమని చెప్పడంవల్లనే, మంచి మెస్సేజ్ పోతుంది. ఆంధ్ర దేశంలో బాగా ఉంటుంది, ఖమ్మం జిల్లాకి బాగా ఉంటుంది. పోలవరం ప్రాజెక్ మరింత తొందరగా పూర్తికావడానికి అవకాశాలు ఉంటాయనే అభిప్రాయంతోనే చెపుతున్నాను. ఏదైనా ఛీఫ్ మినిష్టర్‌గారికి ధన్యవాదాలు.

మ. 2.10

శ్రీ సి.హెచ్. సీతారాములు:- అసైండ్ భూములకు ధర తగ్గించే పరిస్థితి ఉంది . కలెక్టర్ వాళ్లు అసైండ్ భూముల విషయంలో ధరలను గురించి చెబుతున్నాను .

MR. CHAIRMAN: It is too late. It is already 2.10 pm. To-morrow is holiday and from day after to-morrow vacation for the House.

Now the House is adjourned to meet again at 10.00 A.M on 24th March 2008.

(The House then adjourned at 2.12 P.M to meet again at 10.00 A.M on Monday, the 24th March, 2008.)